జాతీయ తెలుగు దినపత్రిక
PRGI No. APTEL/26/A0119,

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | ఆదివారం 18 జనవరి 2026 | సంపుటి : 01 | సంచిక : 17 | పేజీలు : 12 | వెల : 4/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## రేపు దావోస్‌కు సీఎం చంద్రబాబు

- 4 రోజుల పర్యటనలో భాగంగా 36 కార్యక్రమాల్లో పాల్గొననున్న సీఎం
- ప్రపంచ ఆర్థిక సదస్సులో దిగ్గజ పారిశ్రామికవేత్తలతో భేటీలు

**అమరావతి**

వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రులు, అధికారుల బందం ఆదివారం దావోస్ బయల్దేరి వెళ్లనుంది. 4 రోజుల పాటు దావోస్‌లో ముఖ్యమంత్రి పర్యటించనున్నారు. 19వ తేదీ నుంచి 22వ తేదీ వరకూ దావోస్‌లో ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ పారిశ్రామికవేత్తలతో ముఖ్యమంత్రి ముఖాముఖి భేటీలు, కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఆదివారం రాత్రి 8.35 గంటలకు విజయవాడ విమానాశ్రయం నుంచి బయల్దేరి ఢిల్లీ వెళ్లనున్న సీఎం..అక్కడి నుంచి జ్యూరిచ్‌కు వెళ్తారు. ఢిల్లీలో - మిగతా3లో

## ఏపీ క్లీన్‌గ్రీన్ ఎనర్జీ పాలసీ దేశంలోనే

# అత్యుత్తమం




- గ్రీన్ హైడ్రోజన్, అమోనియా ఉత్పత్తికి కాకినాడే కేంద్రం
- విద్యుత్ కొనుగోలు ధరను రూ.1.19 మేర తగ్గించేలా కృషి
- కాకినాడలో ఏఎమ్ గ్రీన్ అమోనియా ప్రాజెక్టు శంకుస్థాపనలో సీఎం చంద్రబాబు

**కాకినాడ**

గ్రీన్ హైడ్రోజన్‌గ్రీన్ అమోనియా ఉత్పత్తికి దేశంలోనే ఆంధ్రప్రదేశ్ కీలకమైన రాష్ట్రంగా అవతరిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా ప్రాజెక్టును కాకినాడలో ఏర్పాటు చేయటం సంతోషకరమని అన్నారు. ఈ ప్రాజెక్టుతో కాకినాడవైపు ప్రపంచం మొత్తం చూస్తుందని వ్యాఖ్యానించారు. 202930 నాటికి ఏఎమ్ గ్రీన్ ప్రాజెక్టు ప్రపంచంలోనే అత్యుత్తమంగా మారాలని ఆకాంక్షించారు. శనివారం కాకినాడలో గ్రీన్ కో అనుబంధ సంస్థ ఏమ్ గ్రీన్ - మిగతా3లో



## బీహార్‌లో గెలిచాం.. బెంగాల్‌కు సమయం ఆసన్నమైంది

- ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో మమత ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- బెంగాల్ ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్న నరేంద్ర మోదీ
- కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులను మమతా బెనర్జీ ప్రభుత్వం కొల్లగొడుతోంది



## పురుషులకు ఉచిత సిటీ బస్సు ప్రయాణం...

- ఎన్నికల హామీలను ప్రకటించిన అన్నాడీఎంకే
- ఐదు ఎన్నికల హామీలను ప్రకటించిన పళనిస్వామి
- కుటుంబంలో మహిళా యజమానికి నెలకు రూ. 2 వేలు
- పేదలకు ఇళ్లు కేటాయిస్తామని హామీ



## పెద్దల సభలో ఆ బిల్లు 33 ఏళ్లుగా పెండింగ్..

- ఓ బిల్లు 1992 నుంచి అంటే దాదాపు 33 ఏళ్లుగా పెండింగులో ఉంది.
- ఎగువసభ బులెటిన్ ప్రకారం.. జనాభా నియంత్రణ, చిన్న కుటుంబాలను ప్రోత్సహించేందుకు సంబంధించిన బిల్లు ఇది
- ఎన్నికల్లో పోటీచేసే వారికి ఇద్దరు పిల్లల నిబంధనను పొందుపరిచారు
- ఇద్దరు కన్నా ఎక్కువ పిల్లలు ఉంటే ఎంపీని లేదా ఎమ్మెల్యేని అనర్హులుగా ప్రకటించాలని ఆ బిల్లులో ప్రతిపాదించారు

## పారిశ్రామికవేత్తలకు అండగా

# కూటమి ప్రభుత్వం

- గత ప్రభుత్వం రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడిదారుల్ని బెదిరించింది
- ప్రభుత్వాలు మారినా పాలనా విధానాలు స్థిరంగా ఉండాలి
- కాకినాడలో ఏఎం గ్రీన్ వారి గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టు శంకుస్థాపనలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



**కాకినాడ**

గత ప్రభుత్వం పెట్టుబడిదారులను బెదిరించి రాష్ట్రం నుంచి తరిమేస్తే కూటమి ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు అండగా ఉంటుందని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. శనివారం కాకినాడలోని వాకలపూడిలో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ తో కలసి ఏఎం గ్రీన్ సంస్థ వారి గ్రీన్ అమ్మోనియాగ్రీన్ హైడ్రోజన్ కాంప్లెక్స్ కు శంకుస్థాపన చేశారు. గ్రీన్ అమ్మోనియా ప్లాంట్ నిర్మాణాన్ని ప్రారంభించారు. అనంతరం ప్లాంట్ నమూనాని పరిశీలించి. యంత్ర పరికరాల పైలాన్ ను ఆవిష్కరించారు. తర్వాత ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు, పార్టీలు మారినా పరిపాలనా పరమైన విధానాలు మాత్రం స్థిరంగా ఉండాలి. గత పాలకులు రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడిదారులను బెదిరించి, కోర్టుకు ఈడ్చి నానా ఇబ్బందులు - మిగతా3లో




## యుద్ధం ముగియలేదు... ఇప్పుడే ప్రారంభమైంది

- ఈ గెలుపు ద్వారా తమను నిర్వీర్యం చేశామని బీజేపీ నేతలు భావిస్తున్నారన్న ఠాకరే
- బీజేపీ కుట్రలను త్వరలో బయటపెడతామని వ్యాఖ్య
- ముంబైలో శివసేన నుంచి మేయర్‌ను నియమించాలనేది తమ కల అన్న ఠాకరే
- ముంబై ఓటమి తర్వాత రాజ్ఠాక్రే స్పందన..

## వైసీపీకి అమరావతి పాపమే శాపమైంది

- మూడు రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ఐదేళ్ల కాలయాపన
- ఒక్క రాజధానినైనా నిర్మించకుండా రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టారు
- ఇది తుగ్లక్ పాలనకు సమానం
- ప్రపంచ నగరాలన్నీ నదీ తీరాల్లోనే..



**అమరావతి**

రాజధాని అమరావతి అభివృద్ధిపై మంత్రి కొలుసు పార్థసారథి కీలక వ్యాఖ్యలు చేశారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు పిలుపునకు 29వేల మంది రైతులు ముందుకు వచ్చి 33వేల ఎకరాల భూమిని రాజధాని కోసం స్వచ్ఛందంగా ఇచ్చారని, ఇది ప్రపంచంలోనే అరుదైన సంఘటన అని మంత్రి అన్నారు. 2014లో అసెంబ్లీలో అమరావతికి మద్దతిచ్చిన జగన్ రెడ్డి.. 2019 ఎన్నికల ముందు అక్కడే ఇల్లు కట్టుకున్నానని ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక దానిని నాశనం చేయడం ఘోరమైన నమ్మకద్రోహమని ఆరోపించారు. మూడు - మిగతా3లో


# రేపు దావోస్‌కు సీఎం చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

19 తేదీన రాత్రి 01.45 గంటలకు బయల్దేరి ఉదయం జ్యూరిచ్ విమానాశ్రయానికి చేరుకుంటారు. జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబుతో స్విట్జర్లాండ్ భారతీయ రాయబారి మదుల్ కుమార్ మర్యాదపూర్వకంగా భేటీ అవుతారు. అనంతరం ఎరోస్ ఇన్నోవేషన్ వ్యవస్థాపక ఛైర్మన్ కిషోర్ లుల్లా, సహ అధ్యక్షులు రిధిమా లుల్లా, స్వనీత్ సింగ్‌లు కూడా ముఖ్యమంత్రితో సమావేశం అవుతారు. అనంతరం భారత ఎంబసీ ఆధ్వర్యంలో జ్యూరిచ్‌లోని హిల్టన్ హోటల్‌లో ఏర్పాటు చేసిన తెలుగు డయాస్పోరా కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్నారు. మొత్తం 20 దేశాల నుంచి వచ్చే ఎన్ఆర్‌టీలతో నిర్వహించే తెలుగు డయాస్పోరా కార్యక్రమంలో పాల్గొని తెలుగు ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు. అనంతరం సీఎం చంద్రబాబు జ్యూరిచ్ నుంచి రోడ్డు మార్గాన దావోస్ వెళ్తారు. దావోస్‌లో తొలిరోజు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆర్థిక, పర్యాటక విభాగాల మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రితో వివిధ దేశాల మధ్య జరిగే సమావేశంలో ముఖ్యమంత్రి పాల్గొంటారు. అనంతరం టాటాసన్స్ చైర్మన్ ఎన్. చంద్రశేఖరన్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి ముఖ్యమంత్రితో భేటీ కానున్నారు. సీఐఐ డైరెక్టర్ జనరల్ చంద్రజిత్ బెనర్జీ కూడా దావోస్ వేదికగా సీఎంతో సమావేశం అవుతారు. విదేశీ మీడియా సంస్థ పొలిటికోకు ముఖ్యమంత్రి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇవ్వనున్నారు. దావోస్ రెండో రోజు పర్యటనలో భాగంగా హోటల్ మోరోసాని ప్రోమెనేడ్‌లో ఇండియా ఎట్ సెంటర్ జియోగ్రఫీ గ్రోత్ ఏపీ అడ్వాంటేజ్ పేరిట సీఐఐ నిర్వహిస్తున్న బ్రేక్ ఫాస్ట్ సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొననున్నారు. అనంతరం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇండియా లాంజ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరవుతారు. అనంతరం దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎం చైర్మన్ సీఈఓ అరవింద్ కృష్ణతో ముఖ్యమంత్రి భేటీ అవుతారు. మూడో రోజు వరల్డ్ ఎకనామిక్ ఫోరం కాంగ్రెస్ సెంటర్‌లో జరిగే పారిశ్రామిక పురోగతి అంశంపై నిర్వహించే సెషన్‌లో ముఖ్యమంత్రి పాల్గొంటారు. హోరైసిస్ చైర్మన్ ఫ్రాంక్ రిచర్ తో భేటీ కానున్నారు. తమారా హాస్పిటాలిటీ సంస్థ ఫౌండర్ సృష్టి శిబులాల్, ఆ సంస్థ సీఓఓ కుష్బు అవస్థి, కాలిబో ఏఐ అకాడెమీ సీఈఓ రాజ్ వట్టికుట్టి, స్కాట్ శాండ్స్లెఫర్ లు సమావేశం ముఖ్యమంత్రితో చర్చలు జరుపుతారు. అనంతరం ఏపీ సీఎన్ఎఫ్ నిర్వహించే హీలింగ్ ప్లానెట్ త్రో రీజెనరేటివ్ ఫుడ్ సిస్టమ్స్ పేరిట జరిగే చర్చా కార్యక్రమానికి ముఖ్యమంత్రి హాజరుకానున్నారు. ఆ తర్వాత ట్రిలియన్ డాలర్ పైవోట్ రీరైటింగ్ మార్కెట్ సిగ్నల్స్ ఫర్ నేచర్ పాజిటివ్ గ్రోత్ అనే అంశంపై చర్చా కార్యక్రమంలోనూ సీఎం పాల్గొంటారు. బ్లూమ్ బెర్గ్ సంస్థ నిర్వహించనున్న ట్రిలియన్స్ ఆఫ్ డాలర్స్ ఏఐ మూమెంట్ ట్రాన్సాఫార్మింగ్ గ్లోబల్ ఎకానమీ సెషన్ లో ముఖ్య వక్తగా ప్రసంగించనున్నారు. ఏపీ లాంజ్ లో నిర్వహించే బిల్డింగ్ ఇండియా ఇన్ఫ్రా స్ట్రక్చర్ కార్యక్రమంలో కేంద్ర మంత్రులతో కలిసి సీఎం హాజరు అవుతారు. సీఎన్బీసీ ఇంటర్నేషనల్ సహా వివిధ అంతర్జాతీయ మీడియా సంస్థలకు ఇంటర్వ్యూలు ఇస్తారు. పర్యటన తొలి రోజున జ్యూరిచ్‌లో తెలుగు డయాస్పొరా మీటింగ్‌లో పాల్గొంటారు. జనవరి 22 తేదీన దావోస్ నుంచి జ్యూరిచ్ కు చేరుకుని స్విడ్జర్లాండ్ కాలమానం ప్రకారం 2.35 గంటలకు స్వదేశానికి బయల్దేరి రానున్నారు. 23వ తేదీ ఉదయం 8.25 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు హైదరాబాద్ చేరుకోనున్నారు.

# ఏపీలో నీళ్ల రాజకీయం...

**విజయవాడ :** తెలుగు రాష్ట్రాల్లో ప్రతిపక్షాలు నీళ్ల రాజకీయాన్ని నమ్ముకున్నాయి. అయితే రెండు రాష్ట్రాల్లో చంద్రబాబును సాకుగా చూపి ఉద్యమాలకు శ్రీకారం చుడుతున్నాయి. చంద్రబాబుతో రాజీ పడి తెలంగాణ ప్రయోజనాలను గాలికి వదిలేసారని రేవంత్ పై మండిపడుతున్నారు గులాబీ పార్టీ నేతలు. తెలంగాణ సీఎం రేవంత్ తో రహస్య ఒప్పందం చేసుకొని ఏపీ ప్రయోజనాలను చంద్రబాబు దెబ్బతీస్తున్నారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఆరోపిస్తున్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడించి ఆపించానని తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ చెప్పుకొచ్చారు. అప్పటి నుంచి రచ్చ ప్రారంభం అయ్యింది. అయితే అది ముందుగానే నిలిచిపోయిందని.. రేవంత్ చెప్పిన దాంట్లో ఎంత మాత్రం నిజం లేదని గులాబీ పార్టీ నేతలు చెబుతున్నారు. తద్వారా జగన్మోహన్ రెడ్డి హయాంలో తామే ఆ పనులు ఆపించామని వారు చెప్పుకొస్తున్నారు. అయితే ఏపీలో వైసీపీ నేతలు మాత్రం తెలంగాణతో రాజీపడి రాయలసీమకు చంద్రబాబు ద్రోహం చేస్తున్నారని ఉద్యమ బాట పట్టేందుకు సిద్ధపడుతున్నారు. వైయస్సార్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని నిర్మించాలని జగన్ ఆలోచన చేశారు. తన పార్టీకి ఆయువుపట్టుగా భావించే రాయలసీమకు ప్రయోజనం కల్పించాలన్నది జగన్ టార్గెట్. కృష్ణా నదిపై ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి రాయలసీమతో పాటు నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు సాగునీరు అందించాలన్నది లక్ష్యం. అయితే సరిహద్దు జలాలకు సంబంధించిన నీటి వినియోగం కాబట్టి కచ్చితంగా అనుమతులు తీసుకోవాలి. అలా అనుమతులు తీసుకున్న తర్వాత ఈ భారీ ప్రాజెక్టు పనులు ప్రారంభించాలి. కానీ జగన్మోహన్ రెడ్డి ఆ పని చేయలేదు. తద్వారా ప్రాజెక్టు పై ఆయనకు ఉన్న చిత్తశుద్ధి అర్థం అవుతోంది. అయితే అప్పటికే తెలంగాణలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. కొన్ని రకాల అభ్యంతరాలు తెలంగాణ నుంచి వచ్చాయి. ఈ నేపథ్యంలో కేంద్రం అనుమతులు ఇవ్వకపోవడంతో ఈ ప్రాజెక్టు నిలిచిపోయింది 2020లో. కేవలం ఈ ప్రాంత సెంటిమెంట్తో కూడుకున్న పని కావడంతో జగన్మోహన్ రెడ్డి ఆ ప్రాజెక్టును తెరపైకి తెచ్చారు. అనుమతులు లేకుండా ప్రాజెక్టు కట్టడం సులువు కాదు. ఆ విషయం తెలిసి కూడా జగన్మోహన్ రెడ్డి ఆ ప్రయత్నం చేశారు అంటే దాని వెనుక ఉన్న పరమార్థం ఇట్టే



తెలిసిపోతోంది.మొన్నటికి మొన్న బనకచర్ల ప్రాజెక్ట కోసం ఆలోచన చేశారు చంద్రబాబు. రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసేందుకు ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని భావించారు. కేవలం సముద్రంలో కలిసిపోతున్న నదీ జలాలను తరలించడం ద్వారా రాయలసీమలో సాగునీటి కొరత లేకుండా చేయవచ్చని భావించారు. అయితే దీనికి తెలంగాణ సమాజం నుంచి అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. అదే సమయంలో ఏపీలోని మిగతా రాజకీయ పక్షాల సహకారం కూటమి ప్రభుత్వానికి కరువైంది. కనీసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నోరు తెరవలేదు. కానీ బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణలోని కాంగ్రెస్తో పాటు గులాబీ పార్టీ నేతలు సైతం విమర్శలు చేశారు. కానీ ఏపీకి మద్దతుగా ఈ ప్రాజెక్టు కావాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కనీసం కోరలేదు. అప్పట్లో కూడా రాయలసీమ ఎత్తిపోతల పథకం విషయంలో కనీస ప్రస్తావన లేదు. ఎప్పుడైతే తెలంగాణ సీఎం రేవంత్ చంద్రబాబు తో మాట్లాడి ఎత్తిపోతల పథకాన్ని ఆపించానని చెప్పడంతో.. దీనిని ఒక రాజకీయ అంశంగా మార్చేసింది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ.మాజీమంత్రి కీలక ప్రకటన.. రాయలసీమ జల ప్రయోజనాల కోసం ఇప్పుడు వైసీపీ ఉద్యమ బాట పట్టాలని నిర్ణయించింది. అవసరం అనుకుంటే పాదయాత్ర చేస్తామని మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి ప్రకటన చేశారు అంటే.. ఈ అంశాన్ని రాజకీయంగా వాడుకోవాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది. తాము ప్రారంభించిన ప్రాజెక్టు నిలిచిపోవడం నిజం. వాటి అనుమతుల విషయంలో నిబంధనలు పాటించకపోవడం వాస్తవం. కానీ ఈ ప్రాజెక్టు చంద్రబాబు వల్లే నిలిచిపోయిందని చెబుతూ ఇప్పుడు వైసిపి నీళ్ల రాజకీయాలకు శ్రీకారం చుడుతుండడం మాత్రం గమనార్హం. అయితే మరోసారి ప్రజలకు ఈ విషయంలో వాస్తవాలు తెలిస్తే మాత్రం ఆ పార్టీకి ఇబ్బందికరమే.

# సచివాలయ ఉద్యోగులకు ఫేషియల్ అటెండన్స్

**విజయవాడ:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామ , వార్డు సచివాలయ వ్యవస్థను మరింత జవాబుదారీగా మార్చేందుకు సరికొత్త సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. ఇకపై సచివాలయ సిబ్బంది అందరికీ ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ విధానాన్ని తప్పనిసరి చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఉద్యోగుల సమయపాలనపై వస్తున్న ఫిర్యాదులను తీవ్రంగా పరిగణించిన సర్కార్, టెక్నాలజీ సాయంతో పనితీరును మెరుగుపరచాలని భావిస్తోంది. ఈ మేరకు సంబంధిత శాఖాధికారులు ఇప్పటికే ప్రాథమిక ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త నిబంధనల ప్రకారం, సచివాలయ ఉద్యోగులు ఉదయం నిర్ణీత సమయానికే విధులకు హాజరు కావాల్సి ఉంటుంది. ఒకవేళ ఎవరైనా ఆలస్యంగా వస్తే, ఆ సమాచారం నేరుగా సెంట్రల్ సర్వర్‌కు చేరుతుంది. నిర్దేశించిన సమయం కంటే ఎక్కువ సార్లు ఆలస్యంగా వస్తే, ఆ రోజు వేతనంలో కోత విధించేలా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేస్తున్నారు. బయోమెట్రిక్ విధానంలో ఉన్న లోపాలను అరికట్టేందుకు, ఒకరి బదులు మరొకరు హాజరు వేసే అవకాశం లేకుండా ఈ ఫేషియల్ అటెండెన్స్‌ను ప్రవేశపెడుతున్నారుసచివాలయ వ్యవస్థ ఉద్దేశమే ప్రజల చెంతకు పాలనను చేర్చడం. అయితే, క్షేత్రస్థాయిలో కొందరు ఉద్యోగులు విధులకు సక్రమంగా హాజరు కాకపోవడంతో సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం గుర్తించింది. ఈ ఫేషియల్




అటెండెన్స్ వల్ల ఉద్యోగులు కచ్చితంగా కార్యాలయాల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. తద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు నిర్ణీత సమయంలో అందుతాయని, వ్యవస్థ మరింత పటిష్టమవుతుందని ప్రభుత్వం ధీమా వ్యక్తం చేస్తోంది.ప్రభుత్వ నిర్ణయంపై సచివాలయ ఉద్యోగ సంఘాల నుంచి మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. క్షేత్రస్థాయి పర్యటనలకు వెళ్లే సమయంలో ఈ హాజరు విధానం ఇబ్బందికరంగా మారుతుందని కొందరు ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సాంకేతిక సర్దుబాట్లు చేయాలని కోరుతున్నారు. అయితే, ప్రభుత్వం మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేది లేదని, పారదర్శకమైన పాలన కోసం ఇలాంటి కఠిన నిర్ణయాలు తప్పవని స్పష్టం చేస్తోంది. రాబోయే కొద్ది రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా అన్ని సచివాలయాల్లో ఈ విధానం పూర్తిస్థాయిలో అమలులోకి రానుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి వద్దకే చేరవేసే లక్ష్యంతో 2019లో గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ఏర్పాటైంది. ప్రతి 2,000 మంది జనాభాకు ఒక సచివాలయాన్ని ఏర్పాటు చేసి, అక్కడ వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన సుమారు 10 నుండి 11 మంది ఉద్యోగులను నియమించారు. కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల నుండి సంక్షేమ పథకాల లబ్ధి వరకు దాదాపు 500కు పైగా సేవలను స్థానికంగానే అందించడం ఈ వ్యవస్థ ప్రత్యేకత. సచివాలయ సిబ్బందికి తోడుగా గ్రామాల్లో ఉండే వాలంటీర్లు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తారు. పరిపాలనను వికేంద్రీకరించి, అవినీతికి తావులేకుండా పారదర్శకమైన సేవలు అందించడమే ఈ వ్యవస్థ ప్రధాన ఉద్దేశం. ప్రభుత్వం మారిన తర్వాత వాలంటీర్లను కొనసాగించలేదు. ఎక్కువ సేవలు వాట్సాప్ ద్వారానే అందిస్తున్నారు. దీంతో ఉద్యోగులకు పనిలేకుండా పోయిందన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## ఏపీ క్లీన్‌గ్రీన్ ఎనర్జీ పాలసీ దేశంలోనే అత్యుత్తమం




-మొదటిపేజీ తరువాయి

ఏర్పాటు చేస్తోన్న గ్రీన్ అమోనియా ప్లాంటుకు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన ప్లాంట్ నమూనాను పరిశీలించారు. 495 ఎకరాల్లో, 2 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటు చేస్తోన్న ఈ ప్లాంట్ పూర్తైతే ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల అమోనియా ఉత్పత్తి కానుందని సంస్థ ప్రతినిధులు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 30 లక్షల మందికిపైగా ఆంధ్రప్రదేశ్‌లోని తమ స్వస్థలాలకు వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చారు. హైదరాబాద్ నుంచి 3 లక్షల వాహనాల్లో పండగ కోసం ఏపీకి వచ్చారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా జగ్గన్నతోట ప్రభల తీర్థం ఉత్సవాలు అత్యద్భుతంగా నిర్వహించారు. ఇదే సమయంలో ఏఎం గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమోనియా ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రమోటర్లకు అభినందనలు. గత ఏడాది గ్రీన్ అమోనియా ప్రాజెక్టు ఏర్పాటుకు అనుమతి ఇచ్చాం. సరిగ్గా ఏడాదిలో కార్యరూపం దాల్చింది. 2027 జూన్ కల్లా గ్రీన్ అమోనియా ఉత్పత్తి ప్రారంభం అవుతుంది. చరిత్ర తిరగ రాయటం తెలుగువాళ్ల వల్లే సాధ్యం అవుతుంది. కాకినాడ నుంచి జర్మనీకి గ్రీన్ అమోనియా సరఫరా అవుతుంది. గతంలో గ్రే అమోనియా తయారీని నాగార్జునా ఫెర్టిలైజర్స్ చేపట్టింది. ఇప్పుడు అదే ప్రాంతంలో గ్రీన్ అమోనియా తయారు చేసి పర్యావరణహిత ఉత్పత్తులు తయారవుతాయి. పర్యావరణ సమతుల్యత సాధించటమే ప్రస్తుతం ఉన్న లక్ష్యం. అందుకు అనుగుణంగా ప్రణాళికలు జరుగుతున్నాయి' అని సీఎం అన్నారు. 'కాకినాడలోనే 2 గిగావాట్ల సామర్థ్యం ఉన్న ఎలక్ట్రోలైజర్స్ తయారీకి ఏఎమ్ గ్రీన్ నిర్ణయించటం అభినందనీయం. ఏపీ క్లీన్, గ్రీన్ ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ పాలసీ2024 దేశంలోనే అత్యుత్తమంగా ఉంది. పారిశ్రామిక రంగానికి అనుకూలమైన విధానాల ద్వారా పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకురావటమే మా ప్రభుత్వ లక్ష్యం. ఒక్క నిమిషం కూడా ఆలస్యం చేయకుండా పరిశ్రమలకు అనుమతులు ఇస్తున్నాం. గ్రీన్ అమోనియా ద్వారా ప్రకతి సేద్యానికి కూడా ఎంతో ఉపయోగం ఉంటుంది. తద్వారా పర్యావరణానికి మేలు, ప్రజల ఆరోగ్యానికి రక్షణ. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా అభివద్ధి జరిగి సంపద రావాలి. తద్వారా సంక్షేమం జరగాలి' అని సీఎం అన్నారు. 'దేశానికి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం మన రాష్ట్రానికే వచ్చాయి...దీనికి కారణం ఆంధ్రప్రదేశ్‌పై ఉన్న నమ్మకం. రాష్ట్రంలో విద్యుత్ కొనుగోలు భారాన్ని రూ.1.19 మేర తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే యూనిట్‌కు 29 పైసల మేర కొనుగోలు భారాన్ని తగ్గించాం. ట్రాన్స్ మిషన్ నష్టాలు కూడా తగ్గిస్తాం. విశాఖకు 1 గిగావాట్ సామర్థ్యంతో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేసేందుకు గూగుల్ సంస్థ ముందుకు వచ్చింది. గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి, క్వాంటం వంటి రంగాలపై దష్టి సారించి భవిష్యత్‌కు నాంది పలికాం. ఈ ఏడాదిలోనే అమరావతిలో క్వాంటం కంప్యూటింగ్ సేవలు ప్రారంభం అవుతాయి. రాష్ట్రంలో స్పేస్ టెక్నాలజీ లాంటి సాంకేతికతపై కూడా పెద్ద ఎత్తున పురోగతి సాధిస్తాం. భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ నాలెడ్జ్ ఎకానమీకి కేంద్రంగా మారుతుంది. గ్లోబల్ సంస్థలు ఏపీ నుంచి కార్యకలాపాలు నిర్వహించాలని పిలుపునిస్తున్నాను. రాష్ట్రంలోకి వచ్చే పెట్టుబడులకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుంది' అని పెట్టుబడిదారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు భరోసా ఇచ్చారు.

## పారిశ్రామికవేత్తలకు అండగా కూటమి ప్రభుత్వం

-మొదటిపేజీ తరువాయి

పెట్టారు. కూటమి ప్రభుత్వం మాత్రం ప్రతి అడుగులో పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపుతుంది. వారికి అండగా నిలుస్తుంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నేతత్వంలోని మా ప్రభుత్వం నుంచి పెట్టుబడిదారులకు ఎలాంటి వేధింపులు ఉండవు. బలమైన సంకల్పం ఉంటే ఏదైనా సాధించగలం అని గ్రీన్ కో వ్యవస్థాపకులు చలమలశెట్టి అనిల్ నిరూపించారు. అనేక కష్టనష్టాలను తట్టుకుని ఈ రోజున ఏఎం గ్రీన్ కంపెనీ స్థాపించారు. కాకినాడలో 495 ఎకరాల విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు ఏర్పాటు కానుంది. ఏడాదికి 1.5 మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నారు. రూ. 15, 600 కోట్లు పెట్టుబడితో ప్రారంభం అవుతున్న ఈ సంస్థలో 8 బిలియన్ డాలర్ల విలువైన ఉత్పాదక ఇంధన పెట్టుబడులు రానున్నాయి. 2027 ఏడాది చివరికి తొలి దశ కమిషనింగ్ లక్ష్యంగా, పునరుత్పాదక ఇంధన ఆధారిత శుద్ధ ఇంధన కేంద్రంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకోబోతోంది. నిర్మాణ దశలో సుమారు 8,000 మందికి, ఆపరేషన్ దశలో సుమారు 1,500 మందికి ప్రత్యక్ష ఉపాధి, పరోక్షంగా కొన్ని వేల మందికి దీర్ఘకాల ఉపాధి అవకాశాలు సష్టించే ఈ ప్రాజెక్టు విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వ్యవస్థాపకులు అయిన చలమలశెట్టి అనిల్ మహేష్ అభినందనలు తెలియజేస్తున్నాను. గ్రీన్ అమోనియా ప్రాజెక్టు ద్వారా రాష్ట్రానికి ఎన్నో దీర్ఘకాలిక లాభాలు కలగనున్నాయి. ఇది రాష్ట్రాన్ని విద్యుత్ రంగ సంక్షోభం నుంచి బయటపడేస్తుంది. పెట్టుబడిదారుల్లో విశ్వాసం నింపుతుంది. గత ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు రద్దు చేసి, పునః సమీక్ష పేరిట విద్యుత్ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టేసింది. కియా లాంటి సంస్థ ప్రతినిధులపై కూడా బహిరంగ బెదిరింపులకు దిగారు. కూటమి ప్రభుత్వం పూర్తి స్థాయిలో పెట్టుబడిదారులకు సహకరిస్తూ.. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేస్తుంద"న్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులు, శాసన సభ్యులు, కాకినాడ జిల్లా ఉన్నతాధికారులు, ఏఎం గ్రీన్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## వైసీపీకి అమరావతి పాపమే శాపమైంది

-మొదటిపేజీ తరువాయి

రాజధానుల పేరుతో జగన్ రెడ్డి ఐదేళ్లు కాలయాపన చేసి, ఒక్క రాజధానినైనా నిర్మించకుండా రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టారని.. ఇది తుగ్లక్ పాలనకు సమానమని మంత్రి విమర్శించారు. అమరావతిని ఎడారిగా, శ్మశానంతో పోల్చి, కమ్మరావతి – బ్రహ్మరావతి వంటి నీచమైన మాటలతో ప్రాంతీయ, కుల విద్వేషాలు రెచ్చగొట్టడంతో వైసీపీ రాజకీయాల స్థాయిని బయటపెట్టిందని పేర్కొన్నారు. న్యాయం కోసం శాంతియుతంగా ఉద్యమించిన రైతులు, మహిళలపై పోలీసులతో దౌర్జన్యం చేయించి ఉద్యమాన్ని అణచివేయాలని జగన్ ప్రభుత్వం ప్రయత్నించిందని మంత్రి ఆరోపణలు చేశారు. 2024 ఎన్నికల్లో ప్రజల కోపానికి గురైన వైసీపీకి అమరావతి పాపమే శాపమైందని.. కేవలం 11 సీట్లకే పరిమితమైందన్నారు. నదీ ఒడ్డున రాజధాని ఎందుకు అని ప్రశ్నించే జగన్‌కు.. లండన్, వాషింగ్టన్, కైరో వంటి ప్రపంచ నగరాలన్నీ నదీ తీరాల్లోనే అభివృద్ధి చెందిన విషయం తెలియకపోవడం ఆశ్చర్యకరమని మంత్రి వ్యాఖ్యానించారు.

### అంతర్జాతీయ ప్రమాణాలతో...

ఒకప్పుడు.. సైబరాబాద్‌ను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దిన చంద్రబాబు.. ఇప్పుడు అమరావతిని క్వాంటం వ్యాలీగా మార్చి రాష్ట్ర భవిష్యత్తుకు దారి చూపిస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వరల్డ్ బ్యాంక్, ఏడీబీ, నాబార్డ్ నుంచి వేల కోట్ల నిధులు సమీకరించి అమరావతిలో పనులను వేగంగా ప్రారంభించిందని మంత్రి తెలిపారు. అమరావతిలో భూముల విలువ పెరగడం ద్వారా వచ్చే ఆదాయంతో రాయలసీమ, ఉత్తరాంధ్ర సహా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్న స్పష్టమైన ఆర్థిక దృష్టితో ప్రభుత్వం ముందుకెళ్తోందని వివరించారు. 30 శాతం గ్రీన్ కవర్, 10 శాతం వాటర్ బాడీస్‌తో.. పర్యావరణానికి హానిలేకుండా అంతర్జాతీయ ప్రమాణాలతో రాజధాని నిర్మాణం జరుగుతోందని మంత్రి చెప్పారు. పీపీపీ విధానంలో పెట్టుబడులు పెడితే అరెస్ట్ చేస్తామని బెదిరించడం ద్వారా జగన్ పెట్టుబడిదారులను భయపెట్టి, గతంలో సోలార్ ఒప్పందాల రద్దుతో రాష్ట్రానికి వేల కోట్ల నష్టం తెచ్చారని పార్థసారథి ఆరోపించారు.

# అంకేం సురేష్,పజ్జూరు వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆర్థిక చేయూత..!!




**జి.కొండూరు:(జనవరి 17,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మండల కేంద్రమైన జి.కొండూరు లో తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బేతపూడి చిన్న నర్స య్యకు వరుసకు తమ్ముడు అయిన కనకెళ్ళి శివ (33) సంవత్సరాలు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈతరణంలో శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజవర్గం రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేషు మరియు తెలుగుదేశం పార్టీ మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరరావు(బుల్లి) తదితరులు మృతిని భౌతిక గాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగానే మృతుడు కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం అంకేం సురేష్ 5వేల రూపాయలు అలాగే పజ్జూరు వెంకటేశ్వరరావు మరొక 5వేల రూపాయలు మృతుని కుటుంబానికి 10వేల రూపాయల ఆర్థిక చేయూత అందించారు. ఈ సందర్భంగానే తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్,మృతిని కుటుంబానికి రెండు కట్టల బియ్యం అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు బేతపూడి చిన్న నరసయ్య,బెజవాడ గణపతి,బడుగు రమేష్ పజ్జూరు జగన్,పజ్జూరు శ్రీనివాసరావు( మీసేవ), తదితరులు పాల్గొన్నారు.

# వేములకొండ నవీన్ ఆధ్వర్యంలో మృతుడు కుటుంబానికి 5వేలు ఆర్థిక చేయూత



**జి.కొండూరు:(జనవరి 17,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మండల కేంద్రమైన జి.కొండూరులో ప్రముఖ జర్నలిస్టు బేతపూడి చిన్న నరసయ్యకు వరసకు తమ్ముడైన కన కెల్లి శివ (33) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ,శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. ఈ తరణంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు వేములకొండ నవీన్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సిపి యువ నాయకులు పజ్జూరు నాగమల్లేశ్వరరావు, ఉంద్రగొండ నాగరాజు,వేములకొండ విష్ణు,కిషోర్ తదితరులు మృతుడి భౌతిక గాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగానే మృతుడి కుటుంబానికి 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగానే వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు వేములకొండ సాంబయ్య మృతుడి కుటుంబానికి ఒక బియ్యం కట్టను అందజేశారు.

# మృతుడి కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక చేయుత అందించిన వేములకొండ వెంకటేశ్వరరావు




**జి.కొండూరు:(జనవరి 17,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు మండల పరిధిలోని పినపాక గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ జి.కొండూరు మండల పార్టీ అధ్యక్షులు వేములకొండ వెంకటేశ్వరరావు శనివారం,తెలుగుదేశం పార్టీ నాయకులు బేతపూడి చిన్న నరసయ్య తమ్ముడు వరసైన కనకెల్లి శివ (33) అనారోగ్యంతో మృతి చెందడంతో,మృతుడి కుటుంబానికి 5 వేల రూపాయలు ఆర్థిక చేయూత అందించి,ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# సంక్రాంతి సంబరాల్లోఆటపట్టిస్తున్న అర్ధనారీమణులు!..



**వి.ఆర్.పురం,జనవరి17(ప్రజాజ్యోతి) :** సంక్రాంతి సంబరాల్లో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,ని ఆటపట్టిస్తున్న అర్ధనారీమణులు పాపం ఏంచేయాలో అర్థంకాక అటు,ఇటు,పరుగులు తీస్తున్నారు. అయినా వదలకుండా సంక్రాంతి కానుక ఇవ్వాలని కోరగా,సంక్రాంతి పండుగవేళ వారికి కొంత డబ్బులు బహుమతిగా ఇచ్చి అర్ధనారీమణుల ఆశీస్సులు పొందిన అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,ఈసందర్భంగా అర్ధనారీమణులు ప్రతీ ఏటా వస్తాం,మా ఆశీస్సులు మీకిస్తాం.ఇలాగే ఇంకో 15 ఏళ్లపాటు రాష్ట్రాన్ని పాలించాలని,కూటమి ప్రభుత్వానికి ఆశీస్సులు అందించారు కోరారు.

# సీపీఐ శతాబ్ది ముగింపు సభను విజయవంతం చేయండి

## సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందుకూరి స్వర్ణ పిలుపు



**ఎటపాక,జనవరి 17,ప్రజాజ్యోతి:** ఖమ్మం నగరంలో నేడు ఆదివారం (జనవరి 18) అత్యంత ఘనంగా నిర్వహించనున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) 100 సంవత్సరాల అఖిల భారత స్థాయి శతాబ్ది ముగింపు సభకు పార్టీ శ్రేణులు, సానుభూతిపరులు లక్షల సంఖ్యలో తరలిరావాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కందుకూరి స్వర్ణ పిలుపునిచ్చారు. శనివారం ప్రజాజ్యోతి ప్రతినిధితో మాట్లాడిన ఆమె,ఈ చారిత్రాత్మక సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి కమ్యూనిస్టు కార్యకర్తపై ఉందన్నారు.ఖమ్మం గడ్డపై లక్షలాది మందితో చారిత్రాత్మక సభ ఖమ్మం పట్టణంలోని ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్‌లో ఈరోజు ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు భారీ బహిరంగ సభ ప్రారంభం కానుందని తెలిపారు.చింతూరు డివిజన్ పరిధిలోని చింతూరు,వి.ఆర్.పురం, కూనవరం,ఎటపాక మండలాల నుంచి కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు.వంద వసంతాల పోరాట పటిమ భారత కమ్యూనిస్టు పార్టీ 2025 డిసెంబర్ 26 నాటికి వందేళ్లు పూర్తి చేసుకుని, 101వ వసంతంలోకి అడుగుపెట్టిందని స్వర్ణ గుర్తు చేశారు.ఈ సుదీర్ఘ ప్రయాణంలో వ్యవసాయ రంగ పరిరక్షణ, రైతాంగ హక్కులు, కార్మికుల శ్రేయస్సు కోసం సీపీఐ అలుపెరగని పోరాటాలు సాగించిందని ఆమె పేర్కొన్నారు.అమరుల త్యాగాల స్మరణ నాటి సాయుధ పోరాటాలే నేటి అనేక ప్రజా ఉద్యమాలకు పునాదిగా నిలిచాయని తెలిపారు.ఉద్యమాల్లో ప్రాణాలర్పించిన అమరుల త్యాగాలను శతాబ్ది ఉత్సవాల సందర్భంగా స్మరించుకుంటూ,వారి స్ఫూర్తితో భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.భూ పోరాటాల్లో పేదల పక్షాన సీపీఐ సొంత ఇల్లు, భూమి లేని నిరుపేదల కోసం సీపీఐ అనేక భూపోరాటాలు నిర్వహించి, పేదలకు అండగా నిలిచిందని ఆమె వివరించారు.ఈ శతాబ్ది ముగింపు సభ పార్టీ చరిత్రలో ఒకమైలురాయిగా నిలవనుందని, అందరూఐక్యంగాకదలిరావాలనికందుకూరిస్వర్ణఆకాంక్షించారు

# అగ్నిప్రమాదంలో తాటాకుల ఇల్లు దగ్ధం

## కట్టుబట్టలతో మిగిలిన గిరిజన నిరుపేద కుటుంబం

## తక్షణ ప్రభుత్వ సహాయం అందించాలని బాధితుల వేడుకోలు





**ఎటపాక,జనవరి 17,ప్రజాజ్యోతి:** ఎటపాక మండలం నల్లకుంట పంచాయతీ పరిధిలోని రాఘవాపురం గ్రామంలో శనివారం హృదయవిదారక ఘటన చోటుచేసుకుంది. ప్రమాద వశాత్తు సంభవించిన అగ్నిప్రమాదంలో ఓ నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన తాటాకుల ఇల్లు పూర్తిగా కాలి బూడిదై, ఆ కుటుంబం రోడ్డున పడింది.గ్రామానికి చెందిన కొర్రి అనూష కుటుంబానికి చెందిన తాటాకుల గూడు ఒక్కసారిగా మంటల్లో చిక్కుకుంది.స్థానికుల కథనం ప్రకారం.. కొర్రి అనూ ష తన భర్తతో కలిసి రోజువారీ కూలి పనుల నిమిత్తం బయ టకు వెళ్లగా, వారి ఇద్దరు చిన్నపిల్లలు పక్కింట్లో ఆడుకుంటు న్నారు. అదే సమయంలో ఇంట్లో అకస్మాత్తుగా మంటలు చెలరేగి, క్షణాల్లోనే ఇంటి నలుమూలలకూ వ్యాపించాయి. మంటలను గమనించిన గ్రామస్తులు వెంటనే స్పందించి నీళ్లు పోసి ఆర్పేందుకు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ,తాటాకుల ఇల్లు కావడంతో మంటలు అదుపు తప్పాయి.నిమిషాల వ్యవధి లోనే ఇల్లు పూర్తిగా కాలిపోయింది.ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న గృహోపకరణాలు, వంట సామాగ్రి, నిల్వ ఉంచుకున్న ధాన్యం, కొంత నగదు, ముఖ్యమైన పత్రాలు అన్నీ అగ్నికి ఆహుతయ్యాయి.నిరుపేద కుటుంబం కావడంతో తమకు ఉన్న దంతా పోయి, కేవలం కట్టుబట్టల తో మాత్రమే మిగిలారు. తలదాచుకు నేందుకు నీడ లేక, తినేందుకు తిండి లేక ఆ కుటుంబం దయనీయ పరిస్థితిలో ఉందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. కష పడి కూడబెట్టుకున్న సర్వస్వం కళ్లముందే కాలిపోవడంతో బా ధితురాలు అనూష కన్నీరుమున్నీ రవు తూ,"రెక్కాడితే గానీ డొ క్కాడని మా పరిస్థితిలో అగ్నిదేవుడు మమ్మల్ని అనాథలను చేశా డు" అని వాపోయారు.ప్రభుత్వం మరియు సంబంధిత అధికా రులు వెంటనే స్పందించి,తక్షణ ఆర్థిక సాయం అందించి,ఇల్లు నిర్మించుకునేందుకుసహకరించాలని బాధిత కుటుంబం విజ్ఞప్తి చేస్తోంది.

# పాలమడుగులో క్రీడా సంబరం:

ఘనంగా ప్రారంభమైన వాలీబాల్,ఆర్చరీ పోటీలు

దివంగత పర్షిక వైశాలి జ్ఞాపకార్థం క్రీడా పోటీలు ఏర్పాటు

చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

గ్రామీణ ప్రతిభకు వేదికగా క్రీడా పోటీలు: మువ్వా శ్రీనివాస్

యువత క్రీడల్లో రాణించాలి: టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య

చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలి: ఏటీఏ మండల అధ్యక్షుడు కాక రాజు





**ఎటపాక,జనవరి 17,ప్రజాజ్యోతి:** ఎటపాక మండలం పాలమడుగు గ్రామ పరిధిలో క్రీడా కోలాహలం నెలకొంది.దివంగత పర్షిక వైశాలి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన వాలీబాల్ మరియు ఆర్చరీ (విలువిద్య) క్రీడా పోటీలు శనివారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమయ్యాయి.మిడియం సురేష్ అధ్యక్షతన జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, రాష్ట్ర నాయకులు మువ్వా శ్రీనివాస్, ఏటీఏ మండల అధ్యక్షులు కాక రాజు, మరియు పీఈటీ అపక రమేష్ హాజరయ్యారు.కార్యక్రమం ఆరంభంలో వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించగా, అపక రమేష్ క్రీడా జెండాను ఎగురవేశారు. అనంతరం అతిథులందరూ కలిసి రిబ్బన్ కట్ చేసి పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ.. నేటి యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని కోరారు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా క్రమశిక్షణకు మార్గాలని పేర్కొన్నారు.ఏటీఏ మండల అధ్యక్షులు కాక రాజు మాట్లాడుతూ.. చదువుతో పాటు క్రీడల్లో రాణించడం వల్ల మానసిక ఉల్లాసం లభిస్తుందని, గ్రామీణ ప్రాంత క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీఈటీ లక్ష్మణ్, సవలం ముత్తయ్య, సోంది రమేష్, వెంకటేష్‌తో పాటు గ్రామ పెద్దలు, క్రీడాకారులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైశాలి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ పోటీలు క్రీడాకారుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి.

# ఉనికి కోసమే ప్రతిపక్షం ఆరాటం







- నిండుకుండలైన జలాశయాలపై దండయాత్ర రాజకీయాలు

- వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలపై, నేతలపై తీవ్ర విమర్శలు చేసిన మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**అనంతసాగరం జనవరి 17, ప్రజా జ్యోతి :**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం సమర్థవంతమైన నీటి యాజమాన్య విధానాన్ని అమలు చేస్తుండటంతో అన్ని జలాశయాలు నిండుకుండలుగా కళకళలాడుతున్నాయని, దీనిని చూసి ఓర్వలేక ప్రతిపక్షం దండయాత్ర రాజకీయాలకు పాల్పడుతోందని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విమర్శించారు.శనివారం నెల్లూరు జిల్లా సోమశిల జలాశయాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా జలాశయంలోని నీటి నిల్వలు, ప్రవాహ స్థితిగతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ప్రతిపక్ష నేత వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.జలాశయాలను చూడాలంటే యాత్రికుల్లా వెళ్లాలి దండయాత్రలా కాదునిండుకుండలుగా ఉన్న జలాశయాల వద్దకు దండయాత్రలా వచ్చి ప్రతిపక్షం ఏం చేయాలనుకుంటుందో చెప్పాలని మంత్రి ప్రశ్నించారు. "మీ పాలనలో సోమశిల, కండలేరు జలాశయాలను అసలు పట్టించుకున్నారా? రోప్ లు, గేట్ల మెయింటెనెన్స్ కోసం ఒక్క రూపాయి అయినా ఖర్చు చేశారా?" అంటూ వైఎస్ జగన్‌కు, జిల్లా వైసీపీ నేతలకు సూటిగా సవాల్ విసిరారు. వైసీపీ హయాంలో నిర్లక్ష్యానికి నిదర్శనం -- సోమశిల2021లో సోమశిల జలాశయానికి భారీ వరద ప్రవాహం వచ్చి జలాశయం దెబ్బతిన్నప్పటికీ, అప్పటి వైసీపీ ప్రభుత్వం మరమ్మతులకు నిధులు విడుదల చేయలేదని మంత్రి మండిపడ్డారు.సోమశిల మరమ్మతులకు 112 కోట్ల రూపాయలు మంజూరు చేసి, కేవలం 32 కోట్ల రూపాయల పనులు మాత్రమే చేసి వదిలేశారని విమర్శించారు.

**అన్నమయ్య డ్యాం ఘటనపై ఘాటు విమర్శలు :** జగన్ సొంత జిల్లా కడపలోని అన్నమయ్య జలాశయం గేట్లు కొట్టుకుపోయినప్పుడు కూడా వైసీపీ ప్రభుత్వం మరమ్మతులకు రూపాయి ఖర్చు చేయలేదని మంత్రి గుర్తు చేశారు. వరదల్లో అనేక మంది ప్రాణాలు కోల్పోయినా, బాధితులను పరామర్శించేందుకు కూడా అప్పటి ముఖ్యమంత్రి వెళ్లలేదని విమర్శించారు. అయితే, వరదల్లో మరణించిన కుటుంబాలకు నారా భువనేశ్వరి ఆర్థిక సహాయం అందజేశారని తెలిపారు.

**నెల్లూరు జిల్లాలో 140 టీఎంసీల నీరు అందుబాటులో :**ప్రస్తుతం నెల్లూరు జిల్లాలోని జలాశయాల్లో సుమారు 140 టీఎంసీల నీరు అందుబాటులో ఉందని, సాగు మరియు తాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. చుక్క నీటి బొట్టు కూడా వృథా కాకుండా పటిష్టమైన నీటి నిర్వహణ చేపడుతున్నామని స్పష్టం చేశారు.

**వైసీపీ పాపాలను మోస్తున్న కూటమి ప్రభుత్వం :** వైసీపీ చేసిన అవినీతి, నిర్లక్ష్యపు పాపాలను కూటమి ప్రభుత్వం మోస్తూ రాష్ట్రాన్ని గాడిలో పెడుతోందని మంత్రి వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు వస్తున్నా, వైసీపీ నేతలు ఇంకా బురదజల్లే రాజకీయాలకే పరిమితమవుతున్నారని విమర్శించారు.ప్రభుత్వ జీవోలను తగలబెట్టిన ఘనత కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డిదేనని పేర్కొన్నారు.

**సుపరిపాలనే కూటమి ప్రభుత్వ లక్ష్యం :** రాష్ట్రానికి సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అభివృద్ధి, సంక్షేమం, వనరుల సమర్థ వినియోగంతో ప్రజలకు అండగా నిలుస్తామని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్పష్టం చేశారు.

# అసంపూర్తి పనులను వెంటనే పూర్తి చేయాలి

### మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

**కనిగిరి జనవరి 1 7(ప్రజా జ్యోతి) :** కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న అసంపూర్తి పనులను తక్షణమే గుర్తించి,వాటిని పూర్తి చేయడం ద్వారా ప్రజల ఇబ్బందులను తొలగించాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మున్సిపల్ అధికారులకు ఆదేశించారు. శనివారం 'సమస్యల పరిష్కారం' కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 5వ వార్డులో విస్తృతంగా పర్యటించారు.వార్డు పర్యటనలో భాగంగా స్థానిక ప్రజలు పలు సమస్యలను చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా వార్డులోని కొన్ని డ్రైనేజీ కాలువలు,కొత్తగా నిర్మించిన రోడ్లు సగంలోనే నిలిచిపోవడం వల్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ప్రజలు వాపోయారు. అసంపూర్తిగా వదిలేసిన నిర్మాణాల వల్ల అపరిశుభ్రత పెరగడమే కాకుండా, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజల ఫిర్యాదులపై స్పందించిన చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ క్షేత్రస్థాయిలో అసంపూర్తి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ?గతంలో ప్రారంభించి అసంపూర్తిగా వదిలేసిన రోడ్లు, కాలువలను సంబంధిత అధికారులు వెంటనే గుర్తించాలి. యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేసి ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలి. విధుల్లో నిర్లక్ష్యం వహించకుండా, బాధ్యతాయుతంగా పనిచేస్తేనే ప్రజల్లో గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు.ప్రజల ఫిర్యాదులను స్వీకరించి,వాటిని సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో కౌన్సిలర్ దేవరాజ్, స్థానిక నాయకులు దావీదు,షారమ్మ, జార్జి, కోటయ్య మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# అన్న క్యాంటీన్ పరిశీలించిన కలెక్టర్

**బాపట్ల జనవరి 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** మార్టూరు నగరంలో నిర్మాణం చివరి దశకు చేరుకున్న అన్న క్యాంటీన్ పనులను వేగవంతం చేసి, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ అధికారులను ఆదేశించారు.శనివారం మార్టూరు నగరం సంపత్ నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలు, మధ్యతరగతి, కార్మికులు, చిరు ఉద్యోగులకు నాణ్యమైన, పరిశుభ్రమైన, పౌష్టికాహారాన్ని అతి తక్కువ ధరకు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తోందన్నారు. సంపత్ నగర్‌లో సర్వే నంబర్ 600/సి లోని కమ్యూనిటీ స్థలంలో 5 సెంట్ల భూమిని అన్న క్యాంటీన్ కోసం కేటాయించి నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ప్రస్తుతం పనులు చివరి దశకు చేరుకున్నాయని, త్వరలో ముఖ్యమంత్రి వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారని చెప్పారు. క్యాంటీన్ ఏర్పాటు పట్ల స్థానికుల అభిప్రాయాలను తెలుసుకున్న కలెక్టర్, పరిసర ప్రాంతాలను కూడా పరిశీలించారు. అనంతరం మార్టూరు మండలం నాగరాజుపల్లెలో ఏర్పాటు చేయనున్న ప్రతిష్టాత్మక ఎంఎస్ఎంఈ పార్క్‌కు సంబంధించి నిర్దేశించిన భూములను కలెక్టర్ పరిశీలించారు. నాగరాజు పల్లెలోని సర్వే నంబర్లు 445, 453, 476లోని 85 ఎకరాల అసైన్మెంట్ భూమిని ఎంఎస్ఎంఈ పార్క్‌కు ప్రతిపాదించినట్లు తాహసిల్దార్ మ్యాప్ ద్వారా వివరించారు. అలాగే మొదటగా ప్రతిపాదించిన సర్వే నంబర్ 475లోని 53 ఎకరాల ప్రభుత్వ కొండ పోరంబోకు భూమిని కూడా పరిశీలించారు. రెండు ప్రతిపాదిత స్థలాల్లో ఏది అనుకూలమో క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక సిద్ధం చేయాలని చీరాల ఆర్డీఓ, మార్టూరు తాహసిల్దార్‌లను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్య క్రమంలో చీరాల రెవెన్యూ డివిజన్ అధికారి చంద్రశేఖర్ నాయుడు, మార్టూరు తాహసిల్దార్ ప్రశాంతి, మండల సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.




# అపరిచిత లింకులే సైబర్ నేరగాళ్ల ఉచ్చు

### అత్యాశతో క్లిక్ చేస్తే ఖాతాలు ఖాళీ కావడం ఖాయం

### జిల్లా ప్రజలకు ఎస్పీ ఉమామహేశ్వర్ హెచ్చరిక



**బాపట్ల జనవరి 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** అపరిచిత లింకులను క్లిక్ చేసి సైబర్ మోసాలకు గురికావద్దని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ జిల్లా ప్రజలను అప్రమత్తం చేశారు. సోషల్ మీడియా వేదికగా సాగుతున్న మోసాల నేపథ్యంలో శుక్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుంచి ప్రత్యేక ప్రకటన విడుదల చేశారు.గత కొద్ది రోజులుగా వాట్సాప్, టెలిగ్రామ్ గ్రూపుల్లో నాకు రూ.5 వేలు వచ్చాయి. మొదట నకిలీ అనుకున్నాను, మీరు కూడా ప్రయత్నించండి అంటూ లింకులు విస్తృతంగా ప్రచారం అవుతున్నాయని ఎస్పీ తెలిపారు. ఇలాంటి సందేశాలను నమ్మి లింకులు ఓపెన్ చేయడం ద్వారా వ్యక్తిగత సమాచారం, బ్యాంక్ వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఉచిత బహుమతులు, నగదు వస్తుందనే ఆశ చూపిస్తూ ఓటీపీలు, బ్యాంక్ ఖాతా వివరాలు దోచుకునే ప్రయత్నాలు పెరిగాయని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తెలియని లింకులు, కాల్స్, మెసేజ్‌లకు దూరంగా ఉండాలని సూచించారు.సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని, ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం ఇవ్వడం ద్వారా నష్టం తగ్గించే అవకాశం ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. విజ్ఞతతో వ్యవహరించి తమ వ్యక్తిగత సమాచారం, కష్టార్జిత ధనాన్ని కాపాడుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# విబి జి రామ్ జీ చట్టం వద్దు MGNREGA చట్టం నే అమలుపరచాలి



**కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి.విజయ జ్యోతి :** పోరుమముళ్ళ ప్రజాజ్యోతి న్యూస్ : శనివారం బద్వేల్ నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలోని తిరుపతిరెడ్డి కాలనీలో విబి జీ రామ్ జి చట్టం వద్దు వీ+బీ=జు+రూ చట్టం అమలు పరచాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి కోరారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఉంటే కేంద్రం 90% నిధులు రాష్ట్ర ప్రభుత్వం 10% మాత్రమే నిధులు ఇస్తున్నందువల్ల ఇప్పటివరకు ఇబ్బంది జరగకుండా ఉపాధి కూలీలకు పని దొరకడమే కాకుండా కూలీల సొమ్ము ఎవరి బ్యాంకు ఖాతాలో వాళ్లకు వచ్చేవి అన్నారు అది కాకుండా విబి జీ రామ్ జీ చట్టం అమలు అయితే కేంద్రం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులు సమకూర్చాలి అందువల్ల రాష్ట్రాలు ఈ రుణాన్ని చెల్లించలేక ఉపాధి హామీ పథకాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తారన్నారు అనంతరం ఉపాధి హామీ కూలీలతో సంతకాలు సేకరించి తీర్మానించారు ఈ కార్యక్రమంలో పోరుమామిళ్ల మండల పార్టీ అధ్యక్షుడు అన్వర్ , ముజాహిద్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# తనివి తీరని అందాలు నెలవు పాపికొండల విహార యాత్ర

### తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి రాజయ్య

**వి.ఆర్.పురం,జనవరి17(ప్రజాజ్యోతి) :** తనివి తీరనిఅందాలు పాపికొండ ల్లో ఉన్నాయని,





తెలంగాణ రాష్ట్రమాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య,స్పష్టంచేశారు. శనివారం పాపికొండల విహార యాత్రకు బంధుమిత్రుల సమేతంగా వచ్చారు.ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యను, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పోలవరం జిల్లా, వరరామచంద్రాపురం,మండల శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా తెలంగాణ రాష్ట్రమాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి తాటికొండ రాజ య్య,మాట్లాడుతూ, రెండు తెలుగు రాష్ట్రాలు ఒకరికి ఒకరు సహాయ సహకారాలు అందించుకుంటూ కలిసి మెలసి ఉండాలని అభిప్రాయపడ్డారు.గోదావరి పాపికొండల విహారయాత్ర ప్రకృతి అందాలు అద్భుతంగా ఉన్నాయని అబిప్రాయం వ్యక్తంచేశారు. ఎన్ని సార్లు సూచి నా!తనివితీరని అందాలు పాపికొండల సొంతం అని చెప్పారు.పాపికొండల విహారయాత్ర ప్రతీ నిమిషం ఎటూ చూసినా ప్రకృతి సోయగాలు కనువిందు చేశాయని కితాబిచ్చారు. పేరం టాలపల్లి,ఇది చూడాలని చెబితే తీరేదికాదని ప్రశాంత వాతావరణం,నిశ్శబ్దంగా దర్శనం, పర మేశ్వరుని కృప అద్భుతంగా ఉందని వివరించారు. ఎంత చెప్పినా టైం సరోపొదని పేర్కొ న్నారు.ఒక్కమాటలో చెప్పాలంటే భూతల స్వర్గం అని స్పష్టంచేశారు.శబరి,గోదావరి, పరవళ్లు,బోట్ ప్రయాణం,శబరి గోదావరి,సంఘం,పులకించి పోయామని చెప్పారు.మేనేజ్మెంట్ పనితీరు అద్భుతంగా ఉందని,అద్భుతమైన ఆంధ్రా రుచులు,భోజనం,అదిరిందని చెప్పారు.శ్రీరామగిరి దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు,మాట్లాడుతూ పాపికొండల విహారయాత్రలో వాలేం ట్రీస్ మర్యాదగా వ్యవహారిస్తారని,క్రమశిక్షణతో పాటు గైడ్స్ పనితీరుపై చాలా భాగుంటుందని చెప్పారు. సామాన్యులకు సైతం అద్భుతంగా రిసీవింగ్ ఉంటుందని సూచించారు. ప్రకృతి అంటే పాపికొండల పర్యటనేనని చెప్పారు.ఈ పర్యటనలో,సన్మాన కార్యక్రమంలో పాపికొండల వాలంట్రీస్ తదితరులు పాల్గొన్నారు

# నేడు18న నందమూరి తారకరామారావు వర్ధంతి జయప్రదం చేయండి..

### తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్..



**వి.ఆర్.పురం,జనవరి(ప్రజాజ్యోతి) :** నేడుఅనగా జనవరి 18న ఆదివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాప కులు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారక రామ రావు,వర్ధంతి పుర స్కరించుకుని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ, కార్యకర్తలు, ప్రజా ప్రతి నిధులు, అభిమానులు,రేఖపల్లి ఎన్టీఆర్ విగ్రహంవద్ద హాజరు కావాలని తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,కోరారు.ఆదివారం ఈ సందర్భంగా ఆయన మాట్లా డు తూ,సేవా కార్యక్రమాలు,సంతాప సభ ఉన్నందున ప్రతీ కార్యకర్త,నాయ కులు, అబి, మా నులు,హాజరు కావాలని పిలుపునిచ్చారు.రేఖపల్లి సెంటర్లో కార్యక్రమం ఉంటుందని, వివరించారు.జై తెలుగుదేశం జై జై తెలుగుదేశం.

# ఎపి ఎన్జీవో జిల్లా జాయింట్ సెక్రటరీ హృషికేష్ తో జయన్న మర్యాద పూర్వక భేటి



**గుంతకల్లు జనవరి 17 (ప్రజా జ్యోతి):** ఎపి ఎన్జీవో జిల్లా జాయింట్ సెక్రటరీ గా హృషికేష్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా డిఐజి (స్టాంప్స్ మరియు రిజిస్ట్రేషన్) ఆఫీస్ నందు సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న సందర్భంగా శనివారం ఆఫీస్ లో యువశక్తి కంప్యూటర్ శిక్షణ సంస్థ డైరెక్టర్ జయన్న మర్యాద పూర్వక భేటి అయి ఆత్మీయ సత్కారం చేసి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. భవిష్యత్తు లో కూడా మరెన్నో పదవులు అధిరోహించి ఉద్యోగుల సమస్య లపై నిరంతరం పాటు పడాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో గణేష్, మారుతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లం గ్రామంలో చల్లంగి తీర్థం



**కాట్రేనికోన జనవరి (ప్రజా జ్యోతి):17 :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండలం పల్లం గ్రామపంచాయతీలో చల్లంగి తీర్థం అత్యంత వైభవంగా జరగనుంది ఎక్కడ బ్రహ్మ దేవుడికి ఏకైక ఆలయంతో పాటు కాలభైరవ స్వామి కొలువై ఉండటం విశేషం సూర్యోదయ వేడుకల కోసం భక్తులు శనివారం సాయంత్రానికి భారీగా చేరుకుంటున్నారు. అమలాపురం డి.ఎస్.పి పర్యవేక్షణలో పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని చర్యలు తీసుకునరు

# మెకానిక్ కూతురికి సెంట్రల్ గౌర్మెంట్ ఉద్యోగం!

### నిరుపేద విద్యార్థికృషికి ప్రభుత్వ ఉద్యోగం!



**వి.ఆర్.పురం,జనవరి17(ప్రజాజ్యోతి) :** ఒక అతిసామాన్య మెటర్ మెకానిక్ కుటుంబంలో, మారుమూల ఏజెన్సీ మండలం వరరామచంద్రాపురంలో పుట్టి తండ్రితల్లి పడే కష్టాన్ని కల్లారాచూసి ఏదైనా చేయాలనే తపన నెరవేరిందని ముత్యాల లక్ష్మీ ప్రసన్న,చెప్పారు. శనివారం ప్రజాజ్యోతి మీడియా ప్రతినిధితో!మాట్లాడుతూ సెంట్రల్ గవర్నమెంట్ జాబ్ 2022:23 నోటిఫికేషన్ లో సి.ఐ.ఎస్.ఎఫ్, (జి.డి)జనరల్ కానిస్టేబుల్ డ్యూటీ జాబ్ సాధించానని వివరించారు.ఈనెల జనవరి24 న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విశాఖపట్నంలో జాబ్ ఆర్డర్ కాల్ లెటర్ తీసుకోనున్నట్లు వివరించారు.రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో బి.బి.సి,అగ్రికల్చర్(ఆగ్రో)డిగ్రీ పూర్తి చేశానని,ఎన్.సి.సి,లో నెంబర్ 1(సి)సర్టిఫికేట్ సాధించానని అదే స్ఫూర్తితో సెంట్రల్ గవర్నమెంట్ జనరల్ డ్యూటీ జాబ్ సాధించానని పేర్కొన్నారు.తల్లిదండ్రులు ఇచ్చిన సహకారం,స్నేహితులు సపోర్టు, పట్టుదలతో కృషిచేసి విజయం వరించేలా కృషిచేశానన్నారు.ఈ సందర్భంగా పుట్టి పెరిగిన ఊరికి, జన్మనిచ్చిన తల్లిదండ్రులకు రుణం తీర్చుకొనేందుకు కృషిచేస్తానని సూచించారు.

# అధికారుల నిర్లక్ష్యం గ్రామ సచివాలయం బోర్డులో మారని జిల్లా పేరు




**కనిగిరి జనవరి 17 (ప్రజా జ్యోతి) :** రాష్ట్ర ఎన్డీఏ ప్రభుత్వం ప్రకాశం జిల్లా నుండి మార్కాపురం జిల్లాను 2025 డిసెంబర్ 31 వ తేదీ నేటికీ 18 రోజులు గడుస్తున్నా మార్కాపురం జిల్లాకు ప్రభుత్వ అధికారులను కూడా కేటాయించింది. ప్రకాశం జిల్లాలో ఉన్న పెద చెర్లోపల్లి మండలాన్ని మార్కాపురం జిల్లాలో కలిపారు. కాని ఇప్పటికి కొన్ని ప్రభుత్వ కార్యాలయాల బోర్డుల మీద ఇంకా పాత ప్రకాశం జిల్లా పేరు ఉంది. కొంత మంది అధికారుల నిర్లక్ష్యం వలన జిల్లా పేరును మార్చలేదని ప్రజలు అంటున్నారు.పెద చెర్లోపల్లి మండలం పెద్దఇర్లపాడు గ్రామ సచివాలయం బోర్డు మీద అలాగే ఇంకా కొన్ని ప్రభుత్వ కార్యలయాల బోర్డుల మీద జిల్లా పేరును మార్చకపోవడం పై అధికారుల పనితీరుపై ప్రజలు ప్రశ్నిస్తున్నారు.

## ఎంపిడిఓ కేశవరెడ్డి కుటుంబ సభ్యుల భక్తి యాత్ర





**మడకశిర, (ప్రజా జ్యోతి) జనవరి 17:మడకశిర ఇంచార్జ్ :** గుడిబండ మండల కేంద్రానికి చెందిన ఎంపిడిఓ కేశవరెడ్డి కుటుంబ సభ్యులు అమరాపురం మండలంలోని ప్రసిద్ధ హేమావతి సిద్దేశ్వర స్వామి ఆలయం మరియు రత్నగిరి కొల్లాపురి అమ్మవార్లను శనివారం నాడు భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు.ఈ సందర్భంగా వారు ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. ఆలయ అర్చకులు సంప్రదా యబద్ధంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఎంపిడిఓ కుటుంబానికి సాదర స్వాగతం పలికారు.ఈ యాత్ర సందర్భంగా ఎంపిడిఓ కుటుంబ సభ్యులు ఆలయ పరిసరాలను పరిశీలించి, ఆలయ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. భక్తుల రద్దీ మధ్య ప్రశాంతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## సంక్రాంతి సంబరాల్లో మెగా క్రికెట్ టోర్నమెంట్




**గోపవరం జనవరి 17 (ప్రజా జ్యోతి న్యూస్) :** సంక్రాంతి సంబరాలు 2026 లో భాగంగా సూపర్ సిక్స్ మెగా క్రికెట్ టోర్నమెంట్లో విజేతలకు బహుమతులు అందజేసిన బద్వేల్ మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నర్సింహారెడ్డి.బద్వేల్ పట్టణంలో స్థానిక రెడ్డయ్య మఠం వీధి క్రికెట్ గ్రౌండ్ లో ఆర్గనైజర్స్ ఊరుబిండి జీవన్ రెడ్డి, లక్కినేని చిన్న బాబి, కోడికాళ్ళ శివ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా సూపర్ సిక్స్ మెగా క్రికెట్ టోర్నమెంట్ ను ఈనెల 12వ తేదీ నుండి ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్, ప్రతి సూపర్ సిక్స్ కు ప్రత్యేక బహుమతులు అంద చేశారు ఫైనల్ విజేతలు అయిన బద్వేల్ దీపక్ డ్రైవింగ్ స్కూల్ వారికి ప్రథమ బహుమతి 20116 రూ ఛాంపియన్షిప్ కప్, ద్వితీయ బహుమతి ఊరుబిండి జీవన్ రెడ్డి టీం కు 10116రూ ఛాంపియన్షిప్ కప్ అందుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి సంబరాలలో భాగంగా యువత ఇటువంటి ఆటలను నిర్వహించడం సంతోషకరమని అన్నారు. యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని అన్నారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్స్ జీవన్ రెడ్డి లక్కినేని చిన్న బాబి శివ, క్రీడ అభిమానులు పాల్గొన్నారు

## మందా సాల్మన్ హత్యను ఖండిస్తూ బాపట్లలో ర్యాలీ


### అంబేద్కర్ విగ్రహం వద్ద నినాదాలతో నిరసన




**బాపట్ల జనవరి 17 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** గురజాల నియోజకవర్గం పిన్నెల్ల గ్రామంలో వైసీపీ కార్యకర్త మందా సాల్మన్‌ను కూటమి కార్యకర్తలు అతి కిరాతకంగా హత్య చేసిన ఘటనను ఖండిస్తూ వైసీపీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు బాపట్ల జిల్లా కేంద్రంలో శుక్రవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు.బాపట్ల జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు వాసుమళ్ళ వాసు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని వైసీపీ పార్టీ కార్యాలయం నుంచి జమ్ములపాలెం ఫ్లైఓవర్ వద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు ఈ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా నాయకులు చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని, హత్యకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య, వైసీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర నాయకులు మందే విజయ్ కుమార్, క్రిస్టియన్ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి జాన్ బోడ, బాపట్ల పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, బాపట్ల నియోజకవర్గం ఎస్సీ విభాగం అధ్యక్షుడు బడుగు ప్రకాష్, బాపట్ల మండల అధ్యక్షుడు మరుప్రోలు కొండల్ రెడ్డి, ఎస్సీ సెల్ కార్యదర్శి కొప్పుల గోపి, ఎంపీపీ చిన్న పోతుల హరి,ఇనగలూరి మాల్యాద్రి, అడె కేథరిన్ రాజ్, బాపట్ల నియోజకవర్గం వైసీపీ సోషల్ మీడియా కన్వీనర్ అడే చందు తదితరులు పాల్గొన్నారు.నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో రాజకీయ హింస పెరుగుతోందని, దళితులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అడ్డుకోలేకపోతుందని విమర్శించారు. మందా సాల్మన్ హత్యకు బాధ్యులైన వారిని వెంటనే అరెస్ట్ చేసి కఠిన శిక్ష విధించాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ ర్యాలీలో పెద్ద సంఖ్యలో వైసీపీ జిల్లా నాయకులు, ఎస్సీ విభాగ నాయకులు, కార్యకర్తలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

# భక్త కనకదాసు స్థలంలో నకిలీ పాజిషన్ పట్టాలు

### కురువ పార్వతమ్మకు పొజిషన్ పట్టా ఇవ్వలేదు
### సర్వేనెంబర్ 258 నందు విధించిన 145 సెక్షన్ ఎత్తివేయారా
### గ్రామకంఠం ప్రభుత్వ భూములకు అధికారుల సంతకాలు ఫోర్జరీ చేసిన ఉప్పర ఈరన్న నకిలీ పట్టాలు సృష్టిస్తూ ప్రజల అమాయకత్వాన్ని సొమ్ము చేసుకుంటున్న కేటగాళ్లపై చర్యలు తీసుకోరా






**పెద్దకడబూరు జనవరి 17 ( ప్రజా జ్యోతి ) :** మండల కేంద్రమైన సర్వేనెంబర్ 258 నందు 14 సెంట్లు స్థలములో కురువ పార్వతమ్మకు పొజిషన్ పట్టా ఇవ్వలేదని మండల తాసిల్దారు గారు ఎండార్స్మెంట్ నోటీసు ద్వారా తెలిపారు ఆ యొక్క 14 సెంట్లు స్థలంలో ఇంకా ఎతీజూఎ 145 సెక్షన్ కొనసాగిస్తున్నారు అయితే ఎతీజూఎ 145సెక్షన్ యొక్క కాలపరిమితి 6 నెలలు మించి ఉండదు. అయితే కురువ పార్వతమ్మ ఫేక్ పట్టాలు ఇచ్చిన ఉప్పర ఈరన్న ఆ యొక్క స్థలంలో కురువ పార్వతమ్మని అలుసుగా చేసుకుని145 సెక్షన్ ఉందని వివాదానికి గురిచేస్తున్నారు దీనిలో ఉప్పర ఈరన్న అనే వ్యక్తి కురువ కులస్తులకు చెందిన వారు కూడా కాదు కురువ పార్వతమ్మ కు తాసిల్దార్ కార్యాలయానికి ఎలాంటి అర్జీ రాయాలి అదేవిధంగా కలెక్టర్ ఆఫీస్ కు ఏ విధమైన అర్జీ రాయాలి అని ప్రతి అర్జీ యొక్క నకిలీ స్టాంపు వేయడం ఫోర్జరీ సంతకం చేయడము జరుగుతుంది అయితే కురువ పార్వతమ్మ దగ్గర చాలా డబ్బులు వసూలు చేసుకున్నారని ఈ ఉప్పర ఈరన్న వ్యక్తి అమాయకులైనటువంటి కురువ పార్వతమ్మ దగ్గర డబ్బులు తీసుకుని నకిలీ పోసిషన్ పట్టాలో ఇచ్చారు అయితే నకిలీ పట్టాలు సృష్టిస్తున్న ఈ నకిలీకేటుగాలపై చర్యలు తీసుకోవాలని కొన్ని నెలల కిందట సుమారుగా 10 (గ్రా+=వా) లో అర్జీ ఇవ్వడం జరిగింది అయితే ఇప్పటివరకు కూడా అటు రెవెన్యూ అధికారులు కానీ ఇటు పోలీసు అధికారులు కానీ చర్యలు తీసుకోలేదు ఆ యొక్క 14 సెంట్లు స్థలంలో ఇంకా నకిలీకేటుగాళ్లు స్థలం వివాదానికి గురి చేస్తారని కురువ సంగం నాయకుడు కేజీ నరసింహులు కర్నూలు పార్లమెంట్ సభ్యులు బస్తిపాటి నాగరాజు దృష్టికి తీసుకొని వెళ్ళాడు అయితే ఆయన ఈ నకిలీ కేటుగాళ్లు సృష్టించిన పొజిషన్ పట్టా మరియు రెవెన్యూ అధికారులు నకిలీ పోసిషన్ పట్టా ఇచ్చిన ఎండార్స్మెంట్ సమర్పించారు అయితే ఈ విషయంపై ఎంపీ నాగరాజు కలెక్టర్ దృష్టికి తీసుకుని వెళ్తానని చెప్పారు అదేవిధంగా నకిలీ పట్టాలు సృష్టిస్తున్న ఈ కేటుగాలపై విజిలెన్స్ అధికారులకి తెలపాలనీ కేజీ నరసింహులు ఎంపీ నాగరాజు వివరించారు అయితే గతంలో రాష్ట్ర నాయకులు రమాకాంత్ రెడ్డి కంఠంలో ప్రాణం ఉండగా ఆ 14 సెంట్లు స్థలం కురువ కమ్యూనిటీ హాల్ నిర్మించే వరకు ఈ ఊపిరి ఆగదు అని చాలా సందర్భాలలో ప్రస్తావించారు అయితే కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలలు అయినా కూడా స్థలంలో ఇన్ని వివాదాలు జరుగుతున్నా కూడా ఎందుకని మౌనంగా ఉన్నారని అలాగే మండలంలో చాలావరకు నకిలీ పట్టాలు సృష్టించి పొజిషన్ పట్టాకు 10 వేల నుంచి లక్ష రూపాయల వరకు డబ్బులు వసూలు చేసుకున్నారని ఇలాంటి నకిలీ కేటుగాలపైన ఎందుకని చర్యలు తీసుకోవడం లేదని ఇప్పటికైనా రాష్ట్ర నాయకుడు చొరవ తీసుకుని ఫేక్ పట్టాలు సృష్టించుకున్న స్థలం వివాదం చేస్తున్న కురువ పార్వతమ్మ మరో ఇద్దరు వీరిపై కఠిన చర్యలు తీసుకోవాలనని కురువ కులస్తులు డిమాండ్ చేస్తున్నారు.

## అంగరంగ వైభవంగా ముగిసిన పుష్య మాసం పూజా కార్యక్రమం





**గోపవరం జనవరి 17 (ప్రజా జ్యోతి న్యూస్) :** గోపవరం మండలం వల్లేరవారి పల్లె గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం నందు పుష్య మాసం ప్రారంభంతో నాల్గవ చివరి శనివారం సందర్భంగా వైభవంగా అభిషేకం పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది, తదుపరి స్వామి ని అమ్మవారు ని ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. స్వామి అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు, తదు పరి ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ 24/01/2026వ తేది నుంచి మాఘ మాసం ప్రారంభం అవుతుంది,మాఘ మాసంలో స్వామి వారికి విశేష అభిషేకాలు పూజా కార్యక్రమంలు అలాగే పలు రకాల నదుల గంగా జలాలతో స్వామి వారికి ప్రత్యేక అభిషేకం కార్యక్రమం లు ఉంటాయి అని మాఘ మాసంలో స్వామివారి అభిషేకం,పూజా కార్యక్రమంలో పాల్గొన్న వారికి యమగండము,వాహన గండ, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు,సర్ప దోషాల,రాహు కేతు దొషాలు తొలగి పోతాయి అని అలాగే దాంపత్య సమస్యలు,సంతాన సమస్యలు తొలగిపోయి అనుకున్న పనులు సకాలం లో నెరవేరుతాయి కావున భక్తులందరూ మాఘ మాసంలో స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి అభిషేకం,పూజ కార్యక్రమం పాల్గొని స్వామి వారి సంపూర్ణ ఆశీర్వచనం స్వామి వారి గంధం రక్ష స్వీకరించవలసినదిగా పూజారి తెలియజేశారు,తదుపరి స్వామి వారిని దర్శించడం కోసం వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందించి, అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు, అన్నదాన కైంకర్యం నిర్వహించినవారు ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన శ్రీ"శే"నల్లపోతుల. మురళి కృష్ణ నాయుడు ధర్మపత్ని మంజుల వీరి కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు బొమ్మన విజయ నరసింహ గారు పలువురు ప్రముఖులు గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు..

## రెండు దశాబ్దాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం






**తాళ్లపూడి,జనవరి17,ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్ళపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ లో 2004-05సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు సుమారు21సంవత్సరాల తర్వాత ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రదేశాల్లో వివిధ హోదాల్లో స్థిరపడిన వారంతా ఈ సందర్భంగా కలుసుకొని అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని క్షేమ సమాచారం తెలుసుకున్నారు. దీంతో ఆ ప్రాంతమంతా సందడి వాతావరణం నెలకొంది. విద్యార్థులు వారికి విద్యా భోధన చేసిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు .అప్పటి ప్రధానోపాధ్యాయులు టి. సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థుల ఎదిగిన స్థాయిని బట్టి ఆనందం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ విద్యలో తమ అమూల్యమైన బోధనలను అందించిన గురువులకు ధన్యవాదాలు తెలిపారు. వ్యక్తిత్వ వికాసంలో గురువుల పాత్ర కీలకమన్నారు.పాఠశాల అభివృద్ధికి ఎటువంటి అవసరం వచ్చిన తమ వంతు సహాయ సహకారాలుఅందిస్తామన్నారు. స్నేహభావం, అనుబంధం , కృతజ్ఞతలతో నిండిన ఈకార్యక్రమం పూర్వ విద్యార్థులందరికీమరుపురాని అనుభూతినిమిగిల్చిందని నిర్వాహకులుతెలిపారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులుగూడా ప్రసాద్, ప్రకాష్, ఖాదర్ బాబు, ఎస్ఎల్ వి నారాయణ, శ్రీనివాస్, కాత్యాయనీ, స్వర్ణలత, సత్యకుమారి,విద్యార్థులు రాము, గణేష్, శేఖర్, ప్రకాష్, రమణ, రాజేష్, నాగభూషణం, పోసిమల్లిక, నాగదేవి, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు

# మహిళల రక్షణే లక్ష్యం

### కడప జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు
### మహిళా భద్రత స్పెషల్ డ్రైవ్.




**జనవరి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, కాలనీలు, పట్టణ ప్రాంతాల్లో పోలీస్ అధికారులు మహిళలు, బాలికలతో ముఖాముఖి నిర్వహించి వారి భద్రత, హక్కులు, రక్షణపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణకు సంబంధించిన భారత న్యాయ సంహిత లోని ముఖ్యమైన చట్టాలు, శిక్షలు, వాటి ప్రాముఖ్యతను వివరించారు. మహిళలపై వేధింపులు, గృహ హింస, బాలికలపై నేరాలు జరిగితే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక అవగాహణ, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయవద్దు. అపరిచిత కాల్స్ / మెసేజ్‌లకు స్పందించవద్దు. వ్యక్తిగత వివరాలు, ఓటీపీలు ఎవరితోనూ పంచుకోకూడదు.

తక్షణ సహాయం కోసం హెల్ప్‌లైన్ నంబర్లు
112 -- అత్యవసర పోలీస్ సహాయం
1091 -- మహిళలపై వేధింపులు
181 -- మహిళా సహాయం / గృహ హింస
1098 -- చైల్డ్ లైన్
1930 -- సైబర్ నేరాలు
సైబర్ మిత్ర -- సైబర్ అవగాహన మరియు సహాయం

మహిళల భద్రత పరిరక్షణలోప్రజల సహకారం అత్యంత అవసరం.అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి.

# దేవుని కడప శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై టిటిడి జేఈవో సమీక్ష

**జనవరి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి, కడప స్టాఫ్ రిపోర్టర్** కడప జిల్లా, దేవుని కడపలోని శ్రీ లక్ష్మీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో జనవరి 19 నుండి 27 వరకు జరుగనున్న వార్షిక బ్రహ్మోత్సవాలు నేపథ్యంలో ఏర్పాట్లపై టిటిడి జేఈవో వి.వీరబ్రహ్మం శనివారం అధికారులతో సమీక్ష నిర్వహించారు. జనవరి 18వ తేదీ సాయంత్రం 6 గం.లకు అంకురార్పణతో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో వేలాదిగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టాలని జేఈవో ఆదేశాలు ఇచ్చారు. 24వ తేదీ ఉదయం 10.30 గం.లకు స్వామి వారి కల్యాణం, 25వ తేదీ రథోత్సవంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా చూడాలని సూచించారు.

**బ్రహ్మోత్సవాల్లో వాహనసేవల వివరాలు :**

తేదీ 19.01.2026 ఉదయం -- ధ్వజారోహణం (మీన లగ్నం) రాత్రి - చంద్రప్రభ వాహనం

20.01.2026ఉదయం-సూర్యప్రభవాహనం

రాత్రి -- పెద్దశేష వాహనం

21.01.2026ఉదయం-చిన్నశేషవాహనంరాత్రి-సింహ వాహనం

22.01.2026ఉదయం-కల్పవృక్షవాహనంరాత్రి-హనుమంత వాహనం

23.01.2026ఉదయం-ముత్యపుపందిరివాహనం రాత్రి-గరుడ వాహనం

24.01.2026ఉదయం-కల్యాణోత్సవంరాత్రి-గజ వాహనం

25.01.2026ఉదయం-రథోత్సవం రాత్రి - ధూళి ఉత్సవం

26.01.2026ఉదయం-సర్వభూపాలవాహనం రాత్రి-అశ్వ వాహనం

27.01.2026 ఉదయం-వసంతోత్సవం, చక్రస్నానం రాత్రి -హంసవాహనం, ధ్వజావరోహణం

ఈసందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ప్రతిరోజు హరికథలు, భక్తి సంగీత ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ ఈలు వేంకటేశ్వర్లు, మనోహరం, వీజీవో గిరిధర్, టిటిడి డిప్యూటీ ఈవో ప్రశాంతి, ఆలయ అర్చకులు మయూరం కృష్ణ స్వామి, అర్చకులు, టీటీడీ అధికారుల, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.



# రైతుల కష్టాలు తెలిసిన రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు.

## సంక్రాంతి పండుగ వేళ స్వంత వ్యవసాయ పనిలో నిమగ్నం.

**పాలకొల్లు ప్రజా జ్యోతి రిపోర్టర్ కొట్టి రామం.జనవరి 17. :** రైతు కుటుంబం నుండి వచ్చిన రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు విద్యాధికునిగా నరసాపురం వై యన్ కాలేజీ లెక్చరర్ గా పనిచేసినా, పాలకొల్లు నియోజకవర్గానికి రెండుసార్లు ఎమ్మెల్యే గా మూడవ సారి మంత్రిగా చేస్తూ క్షణం తీరిక లేకుండా పని చేస్తున్నా రైతు బిడ్డగా తమ స్వంత గ్రామంలో తమ స్వంత వ్యవసాయాన్ని ఎప్పుడూ విడిచి పెట్టలేదు.కాస్త తీరిక దొరికినప్పుడు తమ వ్యవసాయం పనులను వ్యవసాయ శ్రామికులతో మమేకమై పర్యవేక్షిస్తుంటారు. మొన్నటి వరకు తమ ధర్మారావు ఫౌండేషన్ తరపున పాలకొల్లు లో నియోజకవర్గ స్థాయిలో భారీ ఎత్తున సంక్రాంతి సంబరాలు జరిపించిన మంత్రి నిమ్మల అనంతరం అందరూ అన్ని పనులు పక్కనపెట్టి ఆనందంగా పండగ చేసుకుంటుంటే విశ్రాంతి తీసుకోని అలసట ఎరుగని రామానాయుడు తమ వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. తమ స్వంత గ్రామమైన పాలకొల్లు మండలం అగర్తి పాలెం వెళ్లి వ్యవసాయ శ్రామికులతో కలిసి తన పొలం పనులు చక్కపెట్టుకున్నారు తనే స్వయంగా స్ప్రేయర్ భుజాన తగిలించుకొని పురుగు మందు పిచికారీ చేశారు తను వ్యవసాయాన్ని తానే పర్యవేక్షిస్తూ అధిక దిగుబడులు సాధించడంలో ముందంజలో ఉండే మంత్రి నిమ్మల రామా నా యుడుకు వ్యవసాయం సాగులో ఇబ్బందులు, పంట చేతికి వచ్చేవరకు రైతులు ఎదుర్కొనే సమస్యలు, శివారు భూముల నుండి దిగుబడి పంటను తరలించడానికి పడే ఇబ్బందులు అన్నీ బాగా తెలిసినందునే రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అయిన అనతి కాలంలోనే రైతుల సమస్యలపై దృష్టి సారించారు..నియోజకవర్గం స్థాయిలో రైతుల సమస్యలు తీరుస్తున్నారు. శివారు పంట భూములకు సాగు నీటికి ఇబ్బంది లేకుండా చూడటం, పంట బోదెలు తవ్వించటం పంట తరలించడానికి కాలువల వెంబడి గ్రావెల్ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చెయ్యటం వంటి చర్యలతో రైతులు ఎంతో ఆనందపడుతున్నారు. రైతు బిడ్డగా వ్యవసాయం చెయ్యటం, రైతులతో వ్యవసాయ శ్రామికులతో కలిసి పనిచేయడంలో తనకు ఎంతో సంతృప్తి ఉంటుందని చెప్పే మంత్రి నిమ్మల రామానాయుడు రాష్ట్ర మంత్రిగా తమ శాఖ అభివృద్ధికి, నియోజకవర్గంఅభివృద్ధికి,ప్రజలసమస్యలపరిష్కారానికి అదేవిడముగా పనిచేస్తున్నారు.





# నేరం జరిగిన వెంటనే సంఘటన స్థలంలోకి చేరుకునే విధంగా క్లూస్ టీం బృందాల ఏర్పాటు!

## నేర పరిశోధనలో కీలక ముందడుగు

## అన్ని పోలీస్ సబ్ డివిజన్లకు క్రైమ్ స్పాట్ వాహనాలు

## నేరాలను శాస్త్రీయంగా, వేగవంతంగా ఛేదించడమే లక్ష్యం - జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్.

## క్రైమ్ స్పాట్ క్లూస్ టీం వాహనాలను ప్రారంభించిన జిల్లా ఎస్పీ.

**జనవరి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో, గౌరవ డిజిపి ఆదేశాల మేరకు నేరాలను సమర్థవంతంగా అదుపు చేయడంలో భాగంగా వై.ఎస్.ఆర్ జిల్లాలోని ప్రతి పోలీస్ సబ్ డివిజన్‌కు జీపీఎస్ సదుపాయం, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ప్రత్యేక క్రైమ్ స్పాట్ వాహనాలను అందజేస్తున్నట్లు జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం క్రైమ్ స్పాట్ క్లూస్ టీం ప్రత్యేక వాహనాలను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ జెండా ఊపి వాహనాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ, ఇప్పటి వరకు జిల్లాలో ఏదైనా నేర సంఘటన జరిగితే ఆధారాల సేకరణ కోసం ప్రతి సబ్ డివిజన్‌కు ఒక ప్రత్యేక క్రైమ్ స్పాట్ వాహనాన్ని కేటాయించడం జరిగిందన్నారు. వేలిముద్రలు, భౌతిక ఆధారాలు, సాంకేతిక ఆధారాలను సేకరించేందుకు అవసరమైన ఆధునిక పరికరాలతో ఈ వాహనాలు పూరిగా సన్నద్ధంగా ఉంటాయని, నేర సంఘటన సమాచారం అందిన వెంటనే తక్షణమే సంఘటన స్థలానికి చేరుకుని ఆధారాలను భద్రంగా సేకరించేందుకు వీలు కలుగుతుందన్నారు. ఈ వాహనాలు 24 గంటలు సేవలందించే విధం గా డ్రైవర్లను కేటాయించడంతో పాటు, ప్రతి వాహనానికి ఒక ఇన్‌చార్జి అధికారితో పాటు ఇద్దరు సిబ్బందిని నియమించి, వారికి ప్రత్యేక శిక్షణ కూడా అందించామని ఎస్పీ తెలిపారు. జిల్లాలోని 6 పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో మారుమూల గ్రామాల్లో కూడా దొంగతనాలు, హత్యలు, ఇతర తీవ్రమైన నేర సంఘటనలు జరిగిన వెంటనే క్రైమ్ స్పాట్ వాహనంతో పాటు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని స్థానిక పోలీసులకు పూర్తి సహకారం అందిస్తారన్నారు. క్రైమ్ జరిగిన వెంటనే క్రైమ్ స్పాట్ వాహనాలు బృందాలు అక్కడికి చేరుకొని నేర సంఘటనలో ఫింగర్ ప్రింట్స్, సీసీ కెమెరాలలో రికార్డ్ అయిన వంటి వాటిని సాక్షాదారాలతో సేకరిస్తారని ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు, అడిషనల్ ఎస్.పి (ఏ.ఆర్) బి.రమణయ్య, మైదుకూరు డి.ఎస్.పి జి.రాజేంద్రప్రసాద్, డి.సి.ఆర్.బి ఇన్స్పెక్టర్ ఈశ్వర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ యు.సదాశివయ్య, ఆర్.ఐ లు సోమశేఖర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.




# మడకశిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం

**మడకశిర, జనవరి 17 (ప్రజా జ్యోతి): మడకశిర ఇంచార్జ్** మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో "ఇంటి నివేశన స్థల ధృవీకరణ పత్రాలు" (పొజిషన్ సర్టిఫికెట్లు) పంపిణీ మరియు స్మశాన వాటికల ఏర్పాటు కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు (ఆర్.ఐలు), మండల సర్వేయర్లు, ఎంపీడీవోలు, ఏపీవోలు పాల్గొన్నారు.ఈ సమీక్షా సమావేశానికి మడకశిర ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు, సత్యసాయి జిల్లా టీడీపీ అధ్యక్షులు ఎం. ఎస్. రాజు అధ్యక్షత వహించగా, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రజలకు హక్కుగా లభించాల్సిన నివేశన స్థలాలపై స్పష్టత కల్పించేందుకు, అలాగే గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన స్మశాన వాటికల ఏర్పాటుకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని ఈ సమావేశంలో నిర్ణయించబడింది.



# శ్రామికుల సంక్షేమం కొరకు నిరంతరం శ్రమిస్తాం .



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 17 :** శ్రామికుల సంక్షేమ కోసం నిరంతరం శ్రమిస్తామని మిత్రమా సేవా సమితి అధ్యక్షుడు గోవిందరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఆలమూరు గ్రామంలో మిత్రమా సేవా సమితి ఆధ్వర్యంలో వివిధ రంగాలకు చెందిన శ్రామికులు లేబర్ కార్డు మరియు ఈ శ్రమ కార్డు కొరకు దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలమూరు గోవిందరెడ్డి మాట్లాడుతూ ఈరోజు మా మాటలను గౌరవించి తమను నమ్ముకున్న తల్లిదండ్రుల కొరకు భార్య పిల్లలకు కొంతవరకైనా భవిష్య త్తు నిధిని ఇవ్వాలనే ఆకాంక్షతో ఒక మంచి దృఢమైన సంకల్పంతో తమ కుటుంబ బాధ్యతతో పాటు తోటి వారికి కాస్తయినా సేవ చేయాలని లక్ష్యసాధనలో భాగంగా ఆలమూరు గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు చిలక రమణయ్య, కోలా మహేష్, సయ్యద్ హుస్సేన్, కందుకూరి సుబ్బయ్య , గోరే భాష, మరియు వివిధ రంగాలకు చెందిన శ్రామికులు లేబర్ కార్డు, ఈ శ్రమ కార్డ్ కొరకు దరఖాస్తులు చేయించడం జరిగిందన్నారు. నేటి నుంచి ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని ప్రజలందరి వద్దకు వెళ్లి ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన ప్రతి శ్రామికుడికి ఈ శ్రమ కార్డు లేబర్ కార్డు తీసుకోవడం ద్వారా ప్రభుత్వం పరంగా ఎటువంటి సంక్షేమ పథకాలు లభిస్తాయి, అలాగే కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎటువంటి లబ్ధి చేకూరుతుంది అన్న విషయాలు పూర్తిగా ప్రతి పౌరుడికి అవగాహన కలిగేలా ప్రతి శ్రామికుడు ఈ కార్డులను నమోదు చేసుకునేలా మా వంతు సహాయ సహకారాలు నిరంతరం అందిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మిత్రమా సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# గోవింద నామ స్మరణతో మారుమోగిన వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 17 :** రుద్రవరం సమీపంలోని వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం లోశనివారం భక్తులతో కిటకిటలాడింది. పవిత్రమైన శనివారం కావడంతో ఉదయం నుంచే భక్తులు ఆలయానికి తండోపతండాలుగా తరలివచ్చారు. స్వామివారిని వివిధ రకాల సుగంధ పుష్పాలతో, పట్టు వస్త్రాలతో నేత్రపర్వంగా అలంకరించారు. ఈ విశేష అలంకరణ భక్తులను ఎంతగానో ఆకట్టుకుంది.

ఆలయ ప్రాంగణమంతా భక్తుల "గోవిందా.. గోవిందా.." నామస్మరణతో మారుమోగింది. రుద్రవరంతో పాటు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చిన భక్తులు క్యూ లైన్లలో నిలబడి స్వామివారిని దర్శించుకుని, తమ మొక్కులు తీర్చుకున్నారు. దర్శనానంతరం భక్తులకు తీర్థప్రసాదాల వితరణ జరిగింది. ఆలయ కమిటీ వారు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# బ్రహ్మంగారి మఠం బస్సు షెల్టర్ నోచుకునేది ఎన్నడూ





**బ్రహ్మంగారిమఠ- ప్రజాజ్యోతి :** బ్రహ్మంగారి మఠం లో బస్ షెల్టర్ లేక పోవడంతో స్వామి వారి దర్శనానికై వచ్చు యాత్రికులు భక్తులు మఠం ఐదు రోడ్ల కూడలిలో ఏ ఆసరా లేక ఎండకు,వానకు ఉండలేక అవస్థలు పడుతుంటే కనీసం మఠం యాజమాన్యం కూడా మాకు తెలియదు అన్నట్లు ఉండడంపై స్థానికుల్లో భక్తుల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వెలుబుచ్చుతున్నారు. ఎవరేమనుకుంటే మాకేం లే అన్న చందంగా నాయకుల తీరు ఉండడంపై స్థానికుల్లో విమర్శలు వస్తున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో స్థానిక స్వీట్ బేకరీ దగ్గర సంక్రాంతి పండుగ సందర్భంగా వేసుకున్న చలువ పందిరి యాత్రికులకు అటు భక్తులకు ఆసరా అయింది.దీంతో ప్రయాణికులు బస్సు కోసం ఆ చలువ పందిరి కిందనే సేద తీరడం గమనించిన స్వీట్ స్టాల్ యజమాని,భక్తుల,యాత్రికుల సౌకర్యార్థం ఆ చలువ పందిరిని తీసివేయకుండా అలాగే ఉంచటం పై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల



**జనవరి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** సంక్రాంతి సంబరాల సందర్భంగా కామనూరు గ్రామం వేణుగోపాల స్వామి ఆలయం వద్ద బండలాగుడు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి,మాజీ ఎంపీపీ నంద్యాల రాఘవరెడ్డి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర షేక్ వెల్ఫేర్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ ముక్తియార్,మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య, టీడీపీ రాజుపాలెం మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి,ప్రొద్దుటూరు పట్టణ మాజీ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి, నంద్యాల హరినాథ్ రెడ్డి,కౌన్సిలర్ మురళీధర్ రెడ్డి, కామనూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

# నరసన్న పల్లెలో అశేష జనవాహిని మధ్య శ్రీ జగన్మాత ఈశ్వరి మహాదేవి గ్రామోత్సవం



**బ్రహ్మంగారి మఠం– ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలోని నరసన్నపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ జగన్మాత ఈశ్వరి మహాదేవి గ్రామోత్సవం అశేష జనవాహి మధ్య శనివారం గ్రామోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి వద్ద కాయా కర్పూరం మ్రొక్కు చెల్లించుకున్నారు. అలాగే గ్రామంలో పిల్లలు,పెద్దలు రంగులు చల్లుకుంటూ డప్పు వాయిదాలతో మేళతాళాలతో బాణాసంచా పేల్చుకుంటూ గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమం పూర్వం నుండి తరతరాల నుంచి వచ్చే ఆచారము ప్రతి సంవత్సరం సంక్రాంతి సందర్భంగా అమ్మవారి గ్రామం ఉత్సవం నరసన్నపల్లి గ్రామంలో జరుగుచున్నది .ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్తులు అందరు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా మడకశిరలో ప్రత్యేక కార్యక్రమం

### జనవరి 18న ఎన్టీఆర్ విగ్రహం వద్ద నిర్వహణ

### మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి పాల్గొననున్నారు

**మడకశిర, జనవరి 17 (ప్రజా జ్యోతి): మడకశిర ఇంచార్జ్ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకుని మడకశిరలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం జనవరి 18, 2026 (నేడే) ఉదయం 11 గంటలకు మడకశిర పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద జరగనుంది.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఆయన ఆదేశాల మేరకు మడకశిర నియోజకవర్గ శాసనసభ్యులు ఎంఎస్ రాజు కూడా కార్యక్రమానికి మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా మడకశిర మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కల్లుమర్రి నాగరాజు మాట్లాడుతూ – "తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై, ఎన్టీఆర్ సేవలను స్మరించుకుంటూ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి" అని కోరారు.

# ఎర్రగుంట్లలో రోడ్డు భద్రతపై పోలీసుల ప్రత్యేక చర్యలు



**జనవరి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ఎర్రగుంట్ల పట్టణంలో సిఐ విశ్వనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు,ఐఒపి ఎర్రగుంట్ల యు పి ఎస్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో విజిబుల్ పోలిసింగ్ నిర్వహించి ప్రజలకు భద్రతా భావాన్ని కల్పించారు.అలాగే ముద్దనూరు రోడ్డుపై ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రతపై కౌన్సెలింగ్ నిర్వహించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి, అతివేగంగా వాహనాలు నడపరాదు, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, వాహనదారులకు పోలీసులు సూచించారు. ప్రజల ప్రాణ భద్రతే ప్రధాన లక్ష్యంగా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# తిరుమలకు పాదయాత్ర చేపట్టిన గోవింద భక్తబృందం, ప్రజలు

**జనవరి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** స్థానిక పెన్నానదీ తీరంలోని వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి తిరుమలకు గోవిందమాల భక్తబృందం ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను శనివారం తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి మాజీ సభ్యుడు చిప్పగిరి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాదయాత్రగా వెళ్లి దేవదేవుడు కలియుగ ప్రత్యక్ష దైవం అయిన వేంకటేశ్వరుని దర్శించు కోవడం అభినం దనీయ మన్నారు. క్షేమంగా వెళ్లిరావాలని ఆకాంక్షిం చారు. నిర్వాహకుడు బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ గత రెండేళ్లుగా గోవిందమాల దీక్షదారులతో పాదయాత్ర చేపట్టి రథసప్తమి నాడు స్వామివారిని దర్శించు కుంటున్నామన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించి ఇరుముడి కట్టుకుని తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. వీరు 24వ తేదీకి తిరుమలకు చేరుకుని రథసప్తమినాడు శ్రీనివాసుడిని దర్శించుకోను న్నారు. 17 మంది గోవింద మాల దీక్షదారులతో పాటు మొత్తం 45 మంది భక్తులు తి రుమల పాదయాత్రలో పాల్గొ న్నారు. క్షేమంగా వెళ్లి స్వామి వారిని దర్శించుకుని తిరిగి రా వాలని వారి కుటుంబీకులు, బంధు మిత్రులు ఆకాంక్షించారు.



# నూతన జేసీగా భాధ్యతలు స్వీకరించిన డా. నిధి మీనా

**జనవరి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** కడప జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా డా. నిధి మీనా శనివారం ఉదయం పదవీ భాధ్యతలు స్వీకరించారు. జిల్లా సచివాలయం లోని జేసీ ఛాంబర్ నందు ముందుగా పురోహితుల ఆశీర్వచనాలు స్వీకరించిన అనంతరం ఉదయం 10.45 గంటలకు డా. నిధి మీనా జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా మాట్లాడుతూ... 2019 బ్యాచ్ ఆంధ్రప్రదేశ్ క్యాడర్ కు చెందిన ఐఏఎస్ అధికారిణి అని, తన సొంత రాష్ట్రం రాజస్థాన్ అన్నారు. డిల్లీ యూనివర్శిటీలో ఎంబీబీఎస్ (వైద్య శాస్త్రం) పూర్తి చేయడం జరిగిందన్నారు. గతంలో తెనాలి సబ్ కలెక్టర్ గా, వయోజన విద్య డైరెక్టర్ గా, ఎన్టీఆర్ జిల్లా జేసీగా విధులు నిర్వహించానన్నారు. కొంతకాలం మాతృత్వపు సెలవులో వెళ్లి తిరిగి ప్రస్తుతం వైఎస్ఆర్ కడప జిల్లా జేసిగా బాధ్యతలు స్వీకరించడం జరిగిందన్నారు. శనివారం నుంచి ప్రభుత్వం తనకు అప్పుజెప్పిన విధులను, బాధ్యతలను వంద శాతం పూర్తి చేసేలా పనిచేస్తూ రెవెన్యూ సమస్యల నిలిపేందుకు తనవంతు కృషి చేస్తామన్నారు. అలాగే జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి ఆదేశానుసారం ప్రజాప్రతినిధులు, అధికారుల సహకారంతో అర్హులైన అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. క్షేత్రస్థాయి లో ఎలాంటి సమస్యలు వున్నా ప్రజా ప్రతినిధులు వెంటనే తమ దృష్టికి తీసుకువస్తే.. జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరించేం దుకు కృషి చేస్తామన్నారు.జిల్లాలో ప్రాధాన్యమైన ప్రతి అవసరాన్ని తీర్చేందుకు తనవంతు విధిగా కృషి చేస్తామన్నారు. రెవెన్యూ, రీ సర్వే పనులు,భూ సమస్యలు, పౌర సరఫరాలు, భూ సేకరణ మొదలైన ప్రధాన అంశాలతో పాటు.. అన్ని శాఖలను పటిష్టం చేస్తూ వాటి ఫలాలను లబ్ధిదారులకు అందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ఇప్పటి వరకు వివిధ ప్రాంతాల్లో తాను చేపట్టిన విధులన్నింటినీ సమర్థవంతంగా పూర్తి చేయగలిగానని.. తన మీద నమ్మకంతో తనను ఇక్కడ జేసిగా నియమించిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుకుంటూ.. వైఎస్ఆర్ కడప జిల్లాలో సమర్థవంతంగా పనిచేస్తానని, జిల్లా అభివృద్ధికి తన వంతు కృషి చేస్తామని ఆమె తెలిపారు. కాగా జేసీ నిధి మీనా, కడప జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ సతీమణి కావడం విశేషం. అంతకుముందు నూతన జాయింట్ కలెక్టర్ కు డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, కడప ఆర్డీఓ జాన్ ఇర్విన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి విజయ్ కుమార్ అన్ని సెక్షన్ల పర్యవేక్షకులు ఘన స్వాగతం పలికి ఛాంబర్ కు తీసుకెళ్లారు. పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన జేసికి డీఐపిఆర్వో పద్మజ తదితరులుపూలమొక్కలుఅందించి శుభాకాంక్షలను తెలియచేశారు.



# రజకుడు పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

### దోషులను కఠినంగా శిక్షించాలి

### అఖిల భారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం -రజక



**శిరివెళ్ళ ప్రజా జ్యోతి న్యూస్ జనవరి 17 :** సిరివెళ్ల మండలంలో అఖిలభారత రజక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం రజక శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూప్రకాశం జిల్లాలో రజకుడు పై జరిగిన దాడిని రజక జాతి మీద జరిగిన దాడిగా భావిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నాం. పామూరు మండలం బోట్లగూడూరు గ్రామంలో నిన్న సాయంత్రం చోటుచేసుకున్న అమానుష ఘటన రాష్ట్ర రజక జాతిని తీవ్రంగా కలచివేసింది. రోడ్డుపై నిలబడి ఉన్న వ్యక్తికి ఆటో తగిలిందన్న చిన్న కారణంతో, గుంటుపల్లి కి చెందిన ఆటో డ్రైవర్ చీమలదిన్నే మహర్షి నీ కొందరు బోట్లగూడూరు కు చెందిన వ్యక్తులు స్తంభానికి కట్టేసి, పశువును కొట్టినట్లుగా విచక్షణ రహితంగా కొట్టడం అత్యంత దారుణం.ఈ సంఘటన గుంపుల హింసకు పరాకాష్ఠగా, మానవ హక్కులను కాలరాసిన చర్యగా భావిస్తున్నాను. ప్రజాస్వామ్య దేశంలో న్యాయం చట్టం ద్వారానే జరగాలి తప్ప, వ్యక్తులు లేదా గుంపులు స్వయంగా శిక్షలు విధించడం ఏమిటి ఇలాంటి హక్కు ఎవరు ఇచ్చారు.దీనిపై సంభందిత అధికారులు దర్యాప్తు జరిపి ఇలాంటి కిరాతక చర్యలకు పాల్పడిన వారిపై తక్షణమే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుని, ఇటువంటి చర్యలు పునరావృతం కాకుండా తీవ్రంగా శిక్షించవలసిందిగా ప్రభుత్వాన్ని మరియు సంబంధిత అధికారులను మేము గట్టిగా కోరుతూ చట్టవ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా ప్రభుత్వం ఈ ఘటనను అత్యంత సీరియస్‌గా పరిగణించి న్యాయం చేయాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం రజక, మదిలేటి, నాగేష్, సుమంత్, సునీల్ తదితర రజక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# సోమవారం వల్లూరులో రెవెన్యూ క్లినిక్

### రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు - తహసీల్దార్ శ్రీవాణి



**జనవరి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** వల్లూరు మండల ప్రజల భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నట్లు తహసీల్దార్ శ్రీవాణి శనివారం తెలిపారు.ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. రెవెన్యూ క్లినిక్‌ను ఈ నెల 19వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు వల్లూరు మండల తహసీల్దార్ కార్యాలయం దగ్గర నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేస్తున్న ఈ రెవెన్యూ క్లినిక్‌కు ఆర్టీవో జాన్ ఇర్విన్ హాజరుకానున్నారని, ఆయనతో పాటు పలు మండలాల తహసీల్దారులు, రెవెన్యూ సిబ్బంది అందరూ అందుబాటులో ఉండి రైతుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి పరిష్కరిస్తారని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సంబంధిత సమస్యలు, పట్టాదారుపాస్‌బుక్, రికార్డుల సవరణ, భూ వివాదాలు తదితర అంశాలపై అర్జీలు స్వీకరించి, వీలైనన్ని సమస్యలకు అక్కడికక్కడే పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు న్యాయం చేకూర్చాలనే లక్ష్యంతోనే ఈ రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేస్తున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భూ సమస్యలకు సంబంధించిన పత్రాలతో సోమవారం తప్పకుండా హాజరుకావాలని కోరారు. రైతుల భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తూ అందులో భాగంగానే ఈ ప్రత్యేక రెవెన్యూ క్లినిక్ నిర్వహిస్తున్నామని తెలిపారు.

# వ్యవసాయ ఉత్పాదక వర్తక కేంద్రాల ఆకస్మిక తనిఖీ

### - రైతులకు సిఫారసు మేరకే ఎరువుల వినియోగం

### - జిల్లా వ్యవసాయ అధికారి కె త్రినాథ స్వామి





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు మండలంలోని వ్యవసాయ ఉత్పాదక వర్తక కేంద్రాలను జిల్లా ,వ్యవసాయశాఖా అధికారులు సంయుక్తంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న గ్రోమోర్ సెంటర్ ,శ్రీ సాయిరాం ట్రేడర్స్ షాపును సందర్శించి వారు వ్యాపార విధానాలను ,రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆన్లైన్ , గోదాములలో ఉన్న నిల్వలను పరిశీలన చేశారు. ఎరువులు కొనుగోలు చేసిన రైతులకు ఫోన్ చేసి రైతులు కొనుగోలు చేసిన ఎరువులు ,బస్తాలు సంఖ్య ,రైతు వేసిన పంట వివరాలు మొదలైనవి వాకబు చేశారు. ఈ సందర్భంగా కె త్రినాథ స్వామి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలు , అధికారుల ద్వారా సిఫారసు చేసిన ఎరువులను , సిఫారసు చేసిన పరిమాణంలోనే వినియోగించాలని సూచించారు. అధిక మొత్తంలో రసాయనాలను వాడకం వల్ల నెల ,నీరు ,వాతావరణం కలుషితం అవుతాయని ,దాని ప్రభావం మన ఆరోగ్యం మీద పడుతుందని తెలిపారు. రైతుల ప్రయోజనాల పరిరక్షణతో పాటు నాణ్యమైన ఎరువుల సరఫరా ,అక్రమ నిల్వలు ,అధిక ధరల నియంత్రణ లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి ఏం శ్రీనివాస బాబు ,మన గ్రోమోర్ సెంటర్ మేనేజర్ శ్రీ కృష్ణ ,సాయిరాం ట్రేడర్స్ ప్రొపరైటర్ చంద్రి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# గుడికళ్ గ్రామంలో గడ్డివాము దగ్ధం



**ఎమ్మిగనూరు జనవరి 17(ప్రజా జ్యోతి):** మండలం పరిధిలో ని గుడేకల్ గ్రామంలో ఎస్సీ కాలని లో వరి గడ్డివాము దగ్ధమై లక్ష రూపాయలు ఆస్థి నష్టం జరిగింది. రైతు వన్నెపోగు రాజు తనకు ఉన్న ఐదు పశువుల కోసం లక్ష రూపాయలు పెట్టి పశుగ్రాసం కొనుగోలు చేసి దొడ్డిలో ఉంచుకున్నారు.శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వరిగడ్డివాముకు నిప్పు పెట్టారు.మంటలు చెలరేగడంతో చుట్టుపక్కలో ఉన్న వారు గమనించి అగ్ని మాపక వారికి సమాచారం తెలిపారు.గ్రామస్తులతో పాటు, అగ్నిమాపక సిబ్బంది మంటలు ఆర్పడం జరిగింది. అంతలోనే పశుగ్రాసం మంటల్లో కాలి బూడిదయింది. రైతును ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేపట్టారు.

# శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవస్థానము పై అబండాలు వేయొద్దండి!.



**ఎమ్మిగనూరు జనవరి 17(ప్రజా జ్యోతి ) :** శ్రీ నీలకంటేశ్వర స్వామి దేవాలయంపై అవగాహన లేకుండా ధర్నా పైన భక్తులకు, పుర ప్రజలకు, మీడియా మిత్రులకు వివరణ గత 12 సంవత్సరాల నుండి తీరుబజార్లోని జాతర సమయంలో వెలిసే తాత్కాలిక దుకాణాలకు ఒక్క రూపాయి కూడా పెంచలేదు కేవలం గాజుల అంగడి వాళ్లు కోరగా స్వచ్ఛందంగా 3 సార్లు పెంచడం జరిగినది. మధ్య అంగళ్ళ వాళ్ళు ఇంతవరకు రూపాయి కూడా పెంచడానికి కూడా ఒప్పుకోలేదు.కరోనా మరియు వ్యాపారాలు లేవు అని సాకులు చెబుతున్నారు. పెంచుతామన్న వాళ్ళను కూడా పెంచుకోకుండా కొంతమంది అడ్డుపడుతూ పెంచలేదు.కానీ తేరు మేటిదారులైన ముత్తయిదు కొడుకులు, చిన్న భజంత్రీలు, పెద్ద భజంత్రీలు, వడ్రంగి, కమ్మరి, కుమ్మరి ,వడ్డేవర్లు తేరు డెకరేషన్ కు, దేవాలయం కు రంగు వేయ వారు,విద్యుత్ అలంకరణ చేయు వారికి, మైక్ సెట్ వారికి, బారికెట్స్ ఏర్పాటు వారికి, తలారి, మొదలగు ఆయకట్టుదారులకు 12 సంవత్సరాలలో 4 సార్లు పెంచడం జరిగినది. కానీ ఆ భారాన్ని కూడా భరిస్తూ వస్తున్నాము.

ఈ సంవత్సరము జాతర ఖర్చులు స్వంతంగా దాదాపు 10 లక్షల వరకు మేము ఖర్చులకు మేటిదారులకు ఇవ్వడం జరిగినది. ఇప్పటివరకు మా సొంత డబ్బులను ఒక రూపాయి కూడా పొందలేదు. గత సంవత్సరము జాతర బాకీ 1,25,000 లోటుగా ఉంది. ఈ విధంగా 12 సంవత్సరాలుగా చాలా బాకీ ఉంది కానీ దాన్ని ఎవరిని అడగలేదు. ఈ సంవత్సరము మేటిదారులకు పెంచినందుకు మళ్లీ ఎక్కువ లోటు ఉంటుందని అంచనా వేసి మధ్య అంగళ్ళు వాళ్లని 2 సార్లు పిలవడం జరిగినది. వ్యాపారము రద్దీగా ఉందని రావడంలేదని తెలిపినారు. జాతర జరిగిన వారం రోజులకు చందాకు ఒక్క సారి వెళ్లి 5,25,300/ రసీదు తో తీసుకుని బ్యాంకులో జమ చేయడం జరిగినది.ఇంకా స్వీట్ స్టాల్ వాళ్లు, గాజుల వాళ్ళు లెక్కలు తీసుకుని బ్యాంకులో వేసిన తర్వాత మా అమౌంటును తీసుకోవడం జరుగుతుంది. ఈ విధంగా స్వామివారి జాతరను అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో కులమత ప్రసక్తి లేకుండా జరిపే జాతరను అప్రతిష్టపాలు చేయాలని కొంతమంది అవగాహన లేకుండా అపనిందలు వేస్తూ ధర్నాలు చేస్తూ నోరు పారేసుకుంటు ,కుర్ని కులస్తులైన మాలో మాకే విభేదాలు సృష్టిస్తూ మా కుర్నీ కులస్తుల మనోభావాలను దెబ్బతీస్తున్నారు, అవసరమైతే కుర్నీ దైవచార సంఘాన్ని కూడా మేము నడపగలము.ఇకపై ఎలాంటినిందా ఆరోపణలపై స్పందించము.ఈ కార్యక్రమం లో రథోత్సవ సంఘము,కుర్ని బహూత్తమ దైవచార సంఘము,ఫౌండర్ ఫ్యామిలీమెంబర్స్, కుర్ని కుల బాంధవులు, మాచాని శివశంకర్, జగదీష్, శ్రీకాంత్ ,పవన్ కుమార్ ,మురళీధర్, హనుమేష్, హరి శేఖర్, శివకేశవ ,అనుప్రసాద్, హనుమేష్, ఎంవి వెంకటేశప్పరాజు, ఎంబి మహేష్, రాఘవేంద్ర,రవితేజ, డాక్టర్ మహేష్, మారుతి, చంద్రశేఖర్, శంకర్, సోమేశ్, వెంకటేష్ ,శ్యామ్, జగన్నాథ్, నాగరాజు, సత్యనారాయణ, ప్రసాద్,గడిగే డాక్టర్ బాబు, శ్రీకాంత్, ఉపేంద్ర, మోహన్,కామర్ది మిన్నప్ప, రాజశేఖర్, మోనె ముని రెడ్డి, రాము, కుమార్, ఖడ్గ వీరా, లోకప్ప, కె సత్య, నీలకంఠ, లక్ష్మయ్య, బండా సిద్ధప్ప, తదితరులు పాల్గొన్నారు.

# పొందూరు రైల్వే స్టేషన్ లో కొత్త రైళ్లకు హాల్టింగ్ కల్పించాలి

**– విశాఖపట్నం రైల్వే డివిజన్ మేనేజర్ లలిత భోగాలకు వినతి పత్రం అందజేసిన స్థానికులు**





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:** పొందూరు రైల్వే స్టేషన్లలో కొత్త రైళ్లకు హాల్టింగ్ కల్పించాలని కోరుకుంటూ స్థానికులు విశాఖపట్నం రైల్వే డివిజన్ మేనేజర్ లలిత్ భోగాలకు వినతిపత్రం అందజేశారు. తూర్పు తీర రైల్వే స్టేషన్ పరిధిలో పొందూరు రైల్వే స్టేషన్ ఒక ప్రధాన మైన రైల్వే స్టేషన్ అని తెలిపారు. గతంలో ఈ స్టేషన్ పెద్ద ఎగుమతి , దిగుమతి వస్తువులకు కారియర్ స్టేషన్ గా ఉంచేదని ,కానీ దురదృష్టవశాత్తు పొందూరు లో ఆయిల్ మిల్లులను మూసివేయడం వలన స్టేషన్ దాని ప్రధాన ఆదాయ వనరులను కోల్పోయిందన్నారు. పొందూరు పరిధిలో 40 – 50 గ్రామాలు ఉన్నప్పటికీ , పొందూరు నుండి స్టేషన్ నుండి అనేక ప్రాంతాలకు 700 కంటే ఎక్కువ మంది ప్రయాణం చేస్తూ ఉంటారని పేర్కొన్నారు. సరైన ఎక్స్ ప్రెస్ ,ముఖ్యమైన రైళ్లు తమ స్టేషన్ లో ఆగడం లేదని ,దీంతో శ్రీకాకుళం ,విజయనగరం ,విశాఖపట్నం వెళ్ళి ఎక్కాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. 4 పాసింజర్ రైళ్లు ,2 ఎక్ప్రెస్ రైళ్లు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని బెంగళూరు ,చెన్నై లేదా సికింద్రాబాద్ వెళ్లాలంటే ఎక్స్ ప్రెస్ రైళ్లు ఆగకపోవడం తో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఆయా ప్రదేశాలకు వెళ్లేందుకు సరైన ఎక్స్ ప్రెస్ రైళ్లు ప్రశాంతి ఎక్స్ ప్రెస్ ,హౌరా చెన్నై మెయిల్ ,ఈస్ట్ కోస్ట్ ఎక్స్ ప్రెస్ ,కోణార్క్ ఎక్స్ ప్రెస్ రైళ్లు పొందూరు స్టేషన్ లో హాలింగ్ అయ్యేలా చర్యలు చేపట్టాలని కోరారు. వీటితోపాటు రైళ్లు వెళ్లకుండా ఉత్తర క్యాబినెట్ గేట్ మూసివేసినప్పుడు దాని ముందు గంటల తరబడి నిలబడి వేచి ఉండాల్సిన పరిస్థితి వస్తుందని దీనివలన ఎన్నో ఇబ్బందులను ఎదుర్కోవలసి ఉంటుందని పేర్కొన్నారు. అండర్ పాస్ వే అవసరమని ,ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనం కోసం ఫ్లై ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలని కోరారు. అండర్ పాస్ వే లేకపోవడం తో ప్రమాదంలో గాయపడిన వారు ,గర్భిణీ స్త్రీలు , స్కూళ్ల కు వెళ్ళే పిల్లలు , ఉద్యోగులు ,వృద్ధులు నిర్బంధం కారణంగా ఇబ్బందులు పడుతున్నారని తమ సమస్యకు పరిష్కారం కల్పించాలని కోరారు. వీటితోపాటు స్టేషన్ లుట్ట పేట , యాగాటి పేట అనే రెండు గ్రామాలకు ఆనుకుని ఉందని ,ఆయా గ్రామాల ప్రజలు పనులు కోసం అనేక ప్రదేశాలకు వెళ్తుంటారని పేర్కొన్నారు.వెళ్ళే సమయంలో వీరు రైల్వే లైన్ దాటాల్సి వస్తుందని ,ఆ రెండు గ్రామాలకు పక్కా తార్ రోడ్డు మంజూరు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాళ్ళ కూరి మధు కుమార్ ,తమ్మినేని అప్పారావు ,ముగడ కృష్ణ , చిత్తూరు మురళీ , ముగడ మురళీ ,ధర్మారావు , కనక రాజు ,శ్రీనివాస రావు ,సుంకరి రమణ తదితరులు పాల్గొన్నారు.

# మొదటిసారి ముంబైలో బీజేపీ పీఠం



**ముంబై :** మూడు దశాబ్దాల తర్వాత ముంబై రాజకీయాల్లో పెను మార్పు వచ్చింది. దేశంలోని అత్యంత ధనిక మున్సిపల్ కార్పొరేషన్ అయిన బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఇప్పుడు బీజేపీ పాలనలో ఉంది. మహా యుతి కూటమి మెజారిటీ మార్కును దాటింది. ముంబైలో తొలిసారిగా మేయర్ పదవిని చేపట్టే స్థితికి బీజేపీ చేరుకుంది. మరోవైపు, ఉప ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే కూడా తన పనితీరుతో గౌరవాన్ని కాపాడుకున్నారు. మరోవైపు, ఠాక్రే సోదరులకు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది, అయితే అసదుద్దీన్ ఓవైసీ పార్టీ ఎఐఎంఐఎం అందరినీ ఆశ్చర్యపరుస్తూ దూసుకుపోయింది. 227 మంది సభ్యులున్న ఃఓఆ సభలో మెజారిటీ సాధించడానికి 114 సీట్లు అవసరం. శుక్రవారం నాడు మహా యుతి ఈ సంఖ్యను దాటగలిగింది. బీజేపీ 89 సీట్లు గెలుచుకోగా, ఏక్‌నాథ్ షిండే నేతృత్వంలోని శివసేన 29 సీట్లు గెలుచుకుంది. ఈ విధంగా, కూటమి స్వల్ప ఆధిక్యాన్ని కలిగి ఉంది, అయితే పెద్ద నిర్ణయాలు తీసుకోవడానికి బీజేపీ షిండే వర్గంపై ఆధారపడవలసి ఉంటుంది.

### బీజేపీకి ముంబై మేయర్ పదవి

బీజేపీ ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నర్వేకర్ మాట్లాడుతూ ముంబై మేయర్ బీజేపీకి చెందినవారేనని స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, పదవి కంటే ముంబై ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడం తనకు ముఖ్యమని అన్నారు. అయితే, షిండే వర్గం ముఖ్యమైన పదవులను, ముఖ్యంగా స్టాండింగ్ కమిటీని కోరుకునే అవకాశం ఉంది.ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన రాజ్ ఠాక్రే నేతృత్వంలోని ఓఔా కలిసి 71 సీట్లు గెలుచుకున్నాయి. ఉద్ధవ్ వర్గం 65 సీట్లు, ఓఔా 6 సీట్లు గెలుచుకున్నాయి. దాదర్, పరేల్, లాల్‌బాగ్, వర్లీ, శివ్డీ వంటి ముంబైలోని సాంప్రదాయ మరాఠీ ప్రాంతాల్లో ఠాక్రే కుటుంబం పట్టు నిలుపుకుంది. వర్లీలో షిండే వర్గం అభ్యర్థి ఓడిపోయారు. అయితే, థానే, నవీ ముంబై వంటి ప్రాంతాల్లో ఈ కూటమి ప్రభావం చూపించలేకపోయింది.ఎన్నికల ఫలితాల తర్వాత ఏక్‌నాథ్ షిండే బీజేపీకి బలమైన మిత్రుడిగా ఎదిగారు. ఆయన నేతృత్వంలోని శివసేన 29 సీట్లు గెలుచుకోగా, ఠాక్రే వర్గం కంటే తక్కువ సీట్లు వచ్చాయి, కానీ అధికారం తాళం చెవి మాత్రం వారి చేతుల్లోనే ఉన్నట్లు కనిపిస్తోంది. ఇది అజిత్ పవార్ రాజకీయ ప్రాముఖ్యతపై కూడా ప్రశ్నలు లేవనెత్తింది.ఈ ఎన్నికల్లో అసదుద్దీన్ ఓవైసీ పార్టీ ఓఎఓ అత్యంత ఆశ్చర్యకరమైన పనితీరు కనబరిచింది. పార్టీ తన సీట్లను 2 నుంచి 8కి పెంచుకుంది. మైనారిటీలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఓఎఓ, సమాజ్‌వాదీ పార్టీ, కాంగ్రెస్‌కు భారీ నష్టం కలిగించాయి. ఓవైసీ చేసిన వ్యాఖ్యల ప్రభావం మైనారిటీ ఓట్లపై పడిందని భావిస్తున్నారు.ఈసారి కాంగ్రెస్ మహా వికాస్ అఘాడి నుంచి విడిపోయి ఎన్నికల్లో పోటీ చేసింది. పార్టీ 24 సీట్లు గెలుచుకుంది, ఇది 2017తో పోలిస్తే తక్కువ. కూటమితో సంబంధం లేకుండా ఉండటం ద్వారా ఉత్తర భారతీయ, ముస్లిం ఓట్లను కాపాడుకున్నామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. అయితే, ఎఐఎంఐఎం ఆధిక్యం కాంగ్రెస్‌కు కూడా నష్టం కలిగించింది.

### 'ట్రిపుల్ ఇంజిన్ ప్రభుత్వం' ప్రభావం

విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, ఓటర్లు కేంద్రం, రాష్ట్రం, నగరంలో ఒకే పార్టీ ప్రభుత్వం ఉండాలన్న బీజేపీ నినాదానికి మద్దతు ఇచ్చారు. బీజేపీ హిందుత్వ, అభివృద్ధి ఎజెండా ఠాక్రే వర్గం చేస్తున్న మరాఠీ అస్మితా రాజకీయాలపై ప్రభావం చూపింది. బీజేపీకి వివిధ వర్గాల మద్దతు లభించింది.

### యుద్ధం ఇప్పుడే ప్రారంభం

మహారాష్ట్రలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయంతో తమను నిర్వీర్యం చేశామని భావిస్తున్న బీజేపీ నేతలకు అది ఎప్పటికీ సాధ్యం కాదని శివసేన (యూబీటీ) అధ్యక్షుడు ఉద్ధవ్ థాకరే స్పష్టం చేశారు. యుద్ధం ఇప్పుడే మొదలైందని, ఇది ముగింపు కాదని ఆయన ఉద్ఘాటించారు. బీజేపీ కుట్రలను త్వరలోనే బయటపెడతామని అన్నారు. ముంబైలో శివసేన (యూబీటీ) నుంచి మేయర్‌ను నియమించాలనేది తన కల అని, అదే నెరవేరాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నానని ఆకాంక్షించారు.స్థానిక ఎన్నికల్లో అవకతవకలు జరగడం వల్లే బీజేపీ గెలుపొందిందని ఉద్ధవ్ థాకరే ఆరోపించారు. కుట్రపూరితంగా, అక్రమంగా విజయం సాధించిందని దుయ్యబట్టారు. ముంబైని పూర్తిగా తాకట్టు పెట్టాలని ఆ పార్టీ ప్రయత్నిస్తోందని ఆయన ధ్వజమెత్తారు. ఎన్నికల్లో తమ పార్టీ 64 స్థానాలను కైవసం చేసుకుందని గుర్తు చేశారు. 227 స్థానాలున్న బీఎంసీలో బీజేపీ 89 స్థానాలు, శివసేన (షిండే) 27 స్థానాలు, ఉద్ధవ్ థాకరే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) 64 స్థానాల్లో విజయం సాధించాయి.

# బహుమతులు పంపిణీ.



ముత్తుకూరు, జనవరి 18 (ప్రజా జ్యోతి) ముత్తుకూరు మండలం కృష్ణపట్నం లో జరిగిన సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా విద్యార్థులకు ఆటల పోటీలు జరిగినాయి.ఈ సందర్భంగా నాలుగు రోజుల పాటు జెడ్పీ హైస్కూల్, ప్రాథమిక పాఠశాల, ప్రైవేటు పాఠశాలలు విద్యార్థులకు ఆటలు పోటీలు నిర్వహించారు. ముఖ్యంగా వాలీబాల్, మ్యూజికల్ చైర్ ,లెమెన్ స్పూన్, స్పీడ్ వాక్, రన్నింగ్ రేస్, సూది – దారం, ముగ్గులు పోటీలు నిర్వహించారు. గెలుపొందిన 24 మంది విద్యార్థులకు వెటరన్ జర్నలిస్ట్ డాక్టర్ నాగభూషణం కొప్పోలు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానం చేయించిన మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



**జనవరి 17 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** స్థానిక భవ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శరణ్య అనే చిన్నారికి రక్తహీనత కారణంగా అత్యవసరంగా ఏ పాజిటివ్ రక్తం అవసరం కావటంతో, ఈ విషయమై బాధిత కుటుంబ సభ్యులు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఫౌండర్ మోరే లక్ష్మణ్ ని సంప్రదించగా, ఆయన వెంటనే స్పందించి శనివారం, ఫౌండేషన్ సభ్యుడు యస్.ఆర్. కుమార్ రెడ్డి ద్వారా స్థానిక భవ్య ఆసుపత్రిలో ఏ పాజిటివ్ రక్తదానం చేయించారు. ఈ సందర్భంగా రక్తదాత యస్.ఆర్. కుమార్ రెడ్డికి ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చుని, ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని ఫౌండేషన్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ఈ రక్తదానం కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్ సుబాహాన్, యస్.ఆర్.వి. ఈశ్వర్ వర్ధన్ రెడ్డి, కృపా అగ్ని షారోన్ ట్రస్ట్ ప్రతినిధి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామిని సందర్శించిన జిల్లా జడ్జ్



**గుంతకల్లు జనవరి 17 (ప్రజా జ్యోతి):** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానాన్ని అనంతపూర్ జిల్లా ఎస్సీ ఎస్టీ కోర్టుకు చెందిన సాధుబాబు, హేమ ప్రకాష్, లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానాన్ని దర్శించుకున్నారు. గుంతకల్లు కి చెందిన జడ్జ్ మంజుల దేవస్థానం చుట్టూ ఉపాలయా లను దర్శించుకున్నారు. అనంతరం లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం నందు ప్రత్యేకంగా పూజలు నిర్వ హించి స్వామి అమ్మవారిని న్వారిని దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ ధర్మకర్త తలారి రామ్ చరణ్ తేజ వారికి ప్రత్యేకంగా ఇరువు రికి శాలువాతో సన్మానం చేశారు. జిల్లా జడ్జ్ సాధు బాబు మాట్లాడుతూ మన రాయలసీమలోని ఎక్కడ లేని విధంగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవస్థాన నిర్మాణం జరిగిందని అన్నారు. దేవాలయం నిర్మాణంలోనే అన్న ప్రసాద వితరణ చేయ డం చాలా గొప్ప విషయమని తెలిపారు.శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంకి రావడం మాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఆలయ ధర్మకర్త తలారి రామ్ చరణ్ తేజకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ఆలయ అర్చకులు దేవాలయ కమిటీ సభ్యులు అన్నదాన సేవకులు పాల్గొన్నారు.

# 'పెట్రోలు పోసి నిప్పు పెట్టాడు' పోలీసులు అరెస్టు చేశారు

**గుత్తి జనవరి 17 ప్రజా జ్యోతి న్యూస్ :–** గుత్తి మండలం బేతాపల్లిలో శుక్రవారం రాత్రి దారుణం చోటుచేసుకుంది. అన్నదమ్ములు శ్రీనివాసులు, రామాంజనేయులు మధ్య గొడవ జరిగింది. కోపంతో అన్న శ్రీనివాసులు తమ్ముడు రామాంజనేయులు ఇంటిపై పెట్రోలు పోసి నిప్పు పెట్టాడు. ఆ నిప్పు కాస్త ఇంటి ముందు కూర్చొని చదువుకుంటున్న రామాంజనేయులు కుమార్తె లక్ష్మి(9), కొడుకు(5) అంటుకుంది. తీవ్రంగా గాయపడిన ఇద్దరినీ 108 సిబ్బంది రవిశంకర్, రవి అంబులెన్స్ ఆసుపత్రికి తరలించారు.ఇంటికి నిప్పు పెట్టిన వ్యక్తి అరెసు ట బేతాపల్లిలో శ్రీనివాసులు–రామాంజనేయులు అనే సోదరుల మధ్య మద్యం మత్తులో ఘర్షణ జరిగిన విషయం తెలిసిందే. రామాంజనేయులు తొండను తీసుకుని అన్న శ్రీనివాసులుపై వేశాడు. చేతబడి చేయించాడనే నెపంతో శ్రీనివాసులు రామాంజనేయులు ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పు పెట్టాడు. రామాంజనేయులు కుమార్తె లక్ష్మికి తీవ్ర గాయాలు, కొడుకు శివ స్వల్ప గాయాలయ్యాయి. శ్రీనివాసులును పోలీసులు అరెస్టు చేసి, దర్యాప్తు చేపట్టారు.

# ఆయన శ్రీరాముడు...

**మహబూబ్ నగర్ :** రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిపై గత కొన్ని రోజులుగా జరుగుతున్న ప్రచారంపై జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో ఆయన అత్యంత భావోద్వేగంగా మాట్లాడుతూ, కోమటిరెడ్డిని 'శ్రీరాముడి'తో పోల్చారు. ఒక దేవుడి లాంటి వ్యక్తిపై ఇలాంటి నీచమైన ప్రచారాలు చేయడం చూస్తుంటే రక్తం మరుగుతోందని, ఈ బాధతో తాను గత మూడు రోజులుగా తిండి కూడా తినలేకపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా సాగుతున్న ఈ కుట్రల వెనుక ఎవరున్నారో త్వరలోనే తేలుతుందని ఆయన హెచ్చరించారు. మంత్రిపై వస్తున్న ఆరోపణలను సాంకేతికంగాను, వ్యక్తిగతంగాను అనిరుధ్ రెడ్డి తిప్పికొట్టారు. మంత్రికి గత కొంతకాలంగా ఉన్న గొంతు సమస్య వల్ల ఆయన మాటలో వచ్చే మార్పులను ఆసరాగా చేసుకుని, కొందరు పనిగట్టుకుని అపనిందలు వేస్తున్నారని ధ్వజమెత్తారు. మంత్రి కోమటిరెడ్?డ దాపరికం తెలియదు, కనీసం ఆయన మొబైల్‌కు లాక్ కూడా ఉండదు. అంతటి నిప్పు లాంటి మనిషిపై బురద చల్లడం దారుణం అని పేర్కొన్నారు. తాను కోమటిరెడ్డికి వీరాభిమానినని, ఆయన బావిలో దూకమన్నా దూకడానికి సిద్ధంగా ఉన్నానని, ఆయన కోసం ప్రాణాలైనా ఇస్తానంటూ తన విధేయతను చాటుకున్నారు. ప్రస్తుతం ఈ వ్యవహారంపై అధికారికంగా విచారణ జరుగుతోందని, త్వరలోనే అసలు నిజాలు బయటకు వస్తాయని అనిరుధ్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే ప్రతిపక్షాలు లేదా గిట్టని వారు ఇలాంటి చిల్లర వేషాలు వేస్తున్నారని, ఇలాంటి కుతంత్రాలకు కాంగ్రెస్ శ్రేణులు భయపడవని స్పష్టం చేశారు. మంత్రికి పార్టీ మొత్తం అండగా ఉంటుందని, విచారణలో ఆయన నిర్దోషిగా తేలుతారని ధీమా



వ్యక్తం చేశారు. ఒక మేరునగ ధీరుడిపై జరుగుతున్న ఈ దాడిని ప్రజలు కూడా గమనిస్తున్నారని, తప్పుడు ప్రచారం చేసే వారికి కాలమే సమాధానం చెబుతుందని అనిరుధ్ రెడ్డి హెచ్చరించారు.

**కోమటిరెడ్డిపై ఏం ప్రచారం జరుగుతోందంటే?**

మంత్రి , మరో మహిళా ఐఏఎస్ అధికారితో సన్నిహితంగా ఉంటున్నారని ఓ వార్తా చానల్ లో వార్తా కథనం ప్రసారం అయింది. ఆ మంత్రి కోమటిరెడ్డేనని ప్రచారం జరిగింది. దీంతో కోమటిరెడ్డి మీడి ముందుకు వచ్చి.. తన ఆరోగ్యంపై కావాలనే కొందరు కుట్రపూరితంగా దుష్ప్రచారం చేస్తున్నారని, ఒక బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తిపై ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడం సరికాదని ఆయన మండి పడ్డారు. ఈ విషయంలో నిజానిజాలు నిలకడ మీద తెలుస్తాయని, తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలని చూసే వారికి ప్రజలే బుద్ధి చెబుతారని ఆయన స్పష్టం చేశారు. తన కుమారుడు చనిపోయినప్పుడే తానుసగం చనిపోయానని.. ఇప్పుడు ఇలాంటి ప్రచారాలు చేసే బదులు విషమిచ్చి చంపేయాలన్నారు. ఆయన సీరియస్ కావడంతో ప్రభుత్వం ఈ అంశంలో విచారణకు సిట్ ను నియమించింది. ముగ్గురు జర్నలిస్టుల్ని అరెస్టుచేయడంతోపాటు పెద్ద ఎత్తున యూట్యూబ్ చానళ్లకు నోటీసులు ఇవ్వడంతో ఈ అంశం దుమారం రేపుతోంది. అందుకే కోమటిరెడ్డికి మద్దతుగా అనిరుధ్ రెడ్డి స్పందించారు.

# రోహిత్ వేముల చట్టం తీసుకురావాలి

**హైదరాబాద్ :** తెలంగాణకు చెందిన రీసెర్చ్ స్కాలర్ రోహిత్ వేముల వర్ధంతి వేళ కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ సంచలన ట్వీట్ చేశారు. ఆయన మృతి చెంది పదేళ్లు అవుతున్న విషయాన్ని గుర్తు చేస్తూ ఇలాంటి వాటి నివారణకు కచ్చితంగా రోహిత్ వేముల పేరుతో చట్టం రావాలని ఆకాంక్షించారు. ఇన్ని చట్టాలు, ఇంత అభివృద్ధి సాధిస్తున్నా నేటికీ వారి పట్ల విపక్ష ఇంకా పోలేదని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి చోట ఇదే పరిస్థితి కనిపిస్తోందని ఎక్స్ వేదికగా చెప్పుకొచ్చారు. రాహుల్ గాంధీ ఎక్స్‌లో ఏం పోస్టు చేశారంటే..." ఈ రోజు రోహిత్ వేముల మరణించి 10 సంవత్సరాలు పూర్తయింది. కానీ రోహిత్ సంధించిన "ఈ దేశంలో కలలు కనే హక్కు అందరికీ సమానమేనా?" అనే ప్రశ్న ఇప్పటికీ మన గుండెల్లో ప్రతిధ్వనిస్తోంది. అని అన్నారు. సమాజంలో ఎదురైన విపక్షే రోహిత్ లాంటి వ్యక్తుల పాలిట విషంగా మారుతుందన్నారు రాహుల్. మంచి చదువులు చదివి దేశాన్ని ఉద్ధరించాలనే ఆ వ్యక్తి ఆలోచనను చిదిమేసిందని మండిపడ్డారు. "రోహిత్ చదువుకోవాలనుకున్నాడు. విజ్ఞాన శాస్త్రం, సమాజం, మానవత్వాన్ని అర్థం చేసుకుని ఈ దేశాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్లాలని అనుకున్నాడు. కానీ దళితుడైనందున ఈ వ్యవస్థ ఆ వ్యక్తిని ముందుకు సాగనివ్వలేదు. వ్యవస్థాగత వివక్ష, సామాజిక బహిష్కరణ, రోజువారీ అవమానాలు, కులగర్వంతో కూడిన



భాష, అమానవీయ ప్రవర్తన ? ఈ విషమే ఒక ఆశాజనకమైన యువకుడి ఆత్మగౌరవాన్ని హరించి, అతన్ని ఒంటరిని చేసి, ఆత్మహత్యకు పురికొల్పింది."రోహిత్ చనిపోయిన పరిస్థితులు ఎలా ఉన్నాయో, ఇప్పుడు కూడా అదే పరిస్థితి కొనసాగుతుందని రాహుల్ అభివర్ణించారు. ఇప్పటికే కులమే అన్నింటిలో అతి పెద్ద ప్రవేశ పత్రమని అభిప్రాయపడ్డారు. " మరి ఈ రోజు? దళిత యువత పరిస్థితి ఏమైనా మారిందా? క్యాంపస్‌లో అదే చిన్నచూపు, హాస్టల్‌లో అదే ఒంటరితనం, తరగతి గదిలో అదే హేళన, ఆపై అదే హింస - కొన్నిసార్లు అదే మరణం. ఎందుకంటే ఈ దేశంలో కులమే ఇప్పటికీ అతిపెద్ద ప్రవేశ పత్రం." అని ఘాటుగా బదులిచ్చారు. కులం పేరుతో జరిగే అరాచకాలు ఆగాలని రాహుల్ గాంధీ ఆకాంక్షించారు. "అందుకే రోహిత్ వేముల చేసిన పని కేవలం ఒక నినాదం కాదు, అది ఒక అవసరం. తద్వారా విద్యా సంస్థలలో కుల వివక్ష ఒక నేరంగా మారాలి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి, ఏ విద్యార్థినైనా అతని కులం పేరుతో వేధించే, అణచివేసే బహిష్కరించే స్వేచ్ఛ అంతం కావాలి." అని ఎక్స్ వేదికగా పిలుపునిచ్చారు. ఈ పోరాటాలు కేవలం రాజకీయాల కోసం కాదని, ప్రతి అవకాశం కోసం జరగాలని రాహుల్ అభిప్రాయపడ్డారు. "ఈ పోరాటం కేవలం పార్లమెంటు కోసం కాదు. ఈ పోరాటం క్యాంపస్‌ది, యువతది, మనందరిది. దళిత యువత - మీ గొంతు వినిపించండి, సంఘటితం అవ్వండి, ఒకరికొకరు తోడుగా నిలబడండి. డిమాండ్ చేయండి: రోహిత్ వేముల చట్టాన్ని వెంటనే అమలు చేయండి. వివక్ష వ్యతిరేక చట్టం ఇప్పటికీ అవసరం. "అని నినదించారుకాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో కులవివక్షతో జరిగే దాడుల నివారణకు చట్టం తీసుకురాబోతున్నట్టు రాహుల్ ప్రకటించారు. తెలంగాణ, కర్ణాటకలో ఈ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. "కర్ణాటక. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈ చట్టాన్ని వీలైనంత త్వరగా అమలు చేసే ప్రక్రియలో ఉన్నాయి. మాకు న్యాయమైన, మానవత్వంతో కూడిన, సమానమైన భారతదేశం కావాలి - అక్కడ ఏ దళిత విద్యార్థి కూడా తన కలలకు తన ప్రాణాలను మూల్యంగా చెల్లించాల్సిన అవసరం ఉండకూడదు. రోహిత్, నీ పోరాటం మా బాధ్యత." అని తెలిపారు.

# అధికారం చేతిలో ఉందని అడ్డగోలుగా విభజనలు చేస్తున్నారు

**రిజర్వేషన్లలో కూడా అనేక అవకతవకలు చేశారు**

**మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్**

**హైదరాబాద్ :** అధికారం చేతిలో ఉందని అడ్డగోలుగా విభజనలు చేస్తున్నారు..రిజర్వేషన్లలో కూడా అనేక అవకతవకలు చేశారు మల్కాజిగిరి ఎంపి ఈటల రాజేందర్ విమర్శించారు. గత ప్రభుత్వం ఇదే పనిచేసింది ఈ ప్రభుత్వం కూడా అదే పని చేస్తుంది. శనివారం మీడియా తో మాట్లాడుతూ జనాభా మార్చడం, బౌండరీలు మార్చడంతో గెలవాలని ప్రయత్నం చేయడం వృథా ప్రయాస అని,సికింద్రాబాద్ పేరును ఎవరు తక్కువ చేయకూడదు అలా అని మల్లజిగిరిని కూడా తక్కువ చేయవద్దన్నారు. మల్కాజ్గిరి పార్లమెంటు దేశంలోనే అతిపెద్ద నియోజకవర్గం. ఇప్పుడు మల్కాజ్గిరి కార్పొరేషన్ లో ఉన్న కార్పొరేటర్లందరూ మల్కాజ్గిరి జిల్లాకు చెందినవారే. దీనిని సికింద్రాబాద్లో కలపాలి అనడం సరికాదు. సికింద్రాబాద్ చరిత్ర, గ్లామర్, గొప్పదనానికి నేను



వ్యతిరేకం కాదు. కానీ మల్కాజిగిరి పేరు మార్చమనడం సరికాదు. మార్చాలి అనే వారు అనాడు అధికారంలో ఉన్నారు.. అప్పుడు ఎందుకు సికింద్రాబాద్ పేరు జిల్లాకు పెట్టమని అడగలేదు ? ఆనాడు ఎందుకు చేయలేదు అని అడుగుతున్న. ఈ ద్వంద ప్రమాణాలు సరికాదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే రెండేళ్లయిన మున్సిపాలిటీలలో గ్రామపంచాయతీలలో పాత బకాయిలను చెల్లించలేకపోయింది. మా దగ్గర ఒక్క రూపాయి లేదు బ్యాంకు దగ్గరకు అప్పు కు వెళ్దామంటే దొంగల లెక్క చూస్తున్నారని స్వయంగా ముఖ్యమంత్రిగా నే చెప్పారు. నన్ను కోసిన రూపాయి లేదు అంటున్నారు. కేవలం కేంద్ర ప్రభుత్వ నిధుల కోసమే ఎన్నికలను నిర్వహిస్తున్నారు. కాంగ్రెస్కు ఓటు వేసినా ఇవ్వడానికి డబ్బులు లేవు. ఇప్పుడు పట్టణాల్లో వాతావరణం బీజేపీకి అనుకూలంగా ఉంది. బిఆర్ఎస్ అక్కడ లేదు, ఇక్కడా లేదు.. వారిది కత్తి కాదు నెత్తి కాదు. వారికి ఓటు వేసినా ఒరిగేది లేదు. మున్సిపాలిటీలు బాగుపడాలంటే భారతీయ జనతా పార్టీ గెలవాలని భావన ప్రజల్లో ఉంది. ఎవరెన్ని మాటలు చెప్పిన రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధిస్తుందని నమ్మకం ఉంది.

## ఉప ముఖ్యమంత్రి ధర్మపురి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి అడ్లూరి

**ధర్మపురి :** రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధర్మపురి పర్యటన నేపథ్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానాన్ని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శనివారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 20వ తేదీన తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు,ధర్మపురి మండలానికి రానున్నారని తెలిపారు. ఆయన పర్యటనలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ధర్మపురి ప్రాంతంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న అంశాన్ని ముఖ్యమంత్రి



రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా రూ.200 కోట్లతో యంగ్ ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం, గోదావరి నది కలుషితం కాకుండా 17 కోట్లు రూపాయలతో సివరేజ్ ప్లాంట్ ఏర్పాటు శంకుస్థాపన చేయడం జరుగుతుందని తెలిపారు. టీఎఫ్ఐడీ ద్వారా రూ.15 కోట్ల ద్వారా ధర్మపురి పట్టణంలో అనేక పనులు చేశామని, ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ వైర్లు మార్పు, కొత్త స్తంభాల ఏర్పాట్లకు రూ.4 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. అదేవిధంగా ధర్మపురి పట్టణంలోని అన్ని కుల సంఘ భవనాల నిర్మాణానికి రూ.2 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని తెలిపారు.

## పలు చోట్ల చైన్ స్నాచర్ల హల్ చల్

**హైదరాబాద్ :** హైదరాబాదు నగరంలో ఒక్కసారిగా స్నాచార్లు రెచ్చిపోయారు మల్కాజ్గిరి కమిషనరేట్ పరిధిలోని హయత్ నగర్, నాగోల్ మరియు చైతన్యపురి పోలీస్ స్టేషన్ల పరిధిలో వరుస స్నాచింగ్లకు పాల్పడ్డారు దుండగులు, హయత్ నగర్ అంజనాద్రి నగర్ లో గుడికి వెళ్లి వస్తున్న విజయ అనే మహిళ మెడలో నుండి 3.5 తులాల పుస్తెలతాడు లెక్కెళ్లారు, నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మనెమ్మ అనే మహిళా మెడలో నుంచి 2.5 తులాల బంగారు పుస్తెలతాడు చైతన్యపురి పోలీస్ స్టేషన్ పరిధిలో మరో మహిళా మెడలో నుంచి బంగారు చైన్ లాకెళ్లి పరారయ్యారు దుండగులు, బైక్ పై వచ్చిన దుండగులుద్దరూ స్నాచింగ్స్ కు పాల్పడుతూ పరారయ్యారు. ఘటనకు సంబంధించిన వీడియోలు సీసీ కెమెరాలు రికార్డు అవ్వగా వాటి ఆధారంగా పోలీసులు నిందితులను పట్టుకోవడానికి బృందాలుగా విడిపోయి గాలిస్తున్నారు...

## గ్రూప్-03లో ఉద్యోగం సాధించిన గంగాపురి యువకుడు శ్యాం కుమార్ రెడ్డి

**-సీనియర్ అకౌంటెంట్‌గా నియామక ఉత్తర్వుల స్వీకరణ**

**-పెద్దపల్లి డిటిఓలో పోస్టింగ్**

**-అభినందించిన పలువురు**

**మంథని :** మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి గ్రామానికి చెందిన అట్టి శ్యాం కుమార్ రెడ్డి ఇటీవల నిర్వహించిన గ్రూప్-03 పరీక్షల్లో 800ల ర్యాంకు సాధించి ఈ డబ్ల్యూ ఎస్ కోటాలో సీనియర్ అకౌంటెంట్‌గాప్రభుత్వ ఉద్యోగాన్ని పొందాడు. మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన శ్యాం కుమార్ రెడ్డి కష్టపడి చదివి ఈ స్థాయికి చేరుకోవడం పలువురికి ఆదర్శంగా నిలిచాడు. గ్రామీణ ప్రాంతంలో పరిమిత వనరుల మధ్య విద్యాభ్యాసం కొనసాగించిన ఆయన, అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటూనే లక్ష్యాన్ని వదలకుండా నిరంతరం శ్రమించారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివిన ఫలితంగానే ఈ గ్రూప్?03 పరీక్షలో విజయం సాధించానని శ్యాం కుమార్ రెడ్డి తెలిపారు. తల్లిదండ్రుల దీవెనలు, కుటుంబ సభ్యుల సహకారం, గ్రామ ప్రజల ఆశీస్సులే తన విజయానికి ప్రధాన కారణం శ్యాం కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ముఖ్యంగా చదువుపై తనకు ఉన్న నమ్మకం, పట్టుదలే తనను ముందుకు నడిపించాయని శ్యాం కుమార్ తెలిపారు. గ్రూప్-03 పరీక్షల్లో 800ల ర్యాంకు సాధించి సాధించిన అనంతరం పెద్దపల్లి ట్రెజరీ కార్యాలయంలో సీనియర్ అకౌంటెంట్‌గా నియామక ఉత్తర్వులు అందుకుని సోమవారం బాధ్యతలు స్వీకరించనున్నట్లు కుమార్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగం రావడం తన జీవితంలో మర్చిపోలేని ఘట్టమని, ఈ అవకాశం లభించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని చెప్పారు. తన ప్రయాణంలో ఎదురైన కష్టాలు, చేసిన త్యాగాలు అన్నీ ఈ ఒక్క విజయంతో సార్థకమయ్యాయని ఆయన అన్నారు. యువత లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి శ్రమిస్తే తప్పకుండా విజయం సాధించగలరని శ్యాం కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గంగాపురి గ్రామ ప్రజలు, మిత్రులు, శ్రేయోభిలాషులు శ్యాం కుమార్ రెడ్డిని అభినందిస్తూ, ఆయన మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంత యువతకు ఆయన విజయం స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

## హాట్ బెలూన్ ప్రదర్శనలో అపశృతి

**హైదరాబాద్ :** హాట్ బెలూన్ ప్రదర్శనలో ప్రమాదం తప్పింది. బెలూన్లో సాంకేతిక సమస్య ఎదురయ్యింది. దాంతో బెలూన్ ను హైదరాబాద్ - ఇబ్రహీంబాగ్ చెరువు దగ్గర అత్యవసర ల్యాండింగ్ చేసారు. సాంకేతిక లోపంతో గాలి తగ్గడంతో బురదలో దిగినోయింది బెలూన్. అందులో ఉన్న ముగ్గురు ప్రయాణికులు సురక్షితంగా బయటపడటంతో ప్రమాదం తప్పింది.

## ఆర్ధరాత్రి కారు బీభత్సం.. యువకుడికి తీవ్ర గాయలు

**హైదరాబాద్ :** హైదరాబాద్లో మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సైదాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంపాపేట గ్రీన్ పార్క్ కాలనీ కామన్ వద్ద ఓ కారు ఓవర్ స్పీడ్తో బీభత్సం సృష్టించింది. సంక్రాంతి పండుగ సందర్భంగా స్నేహితులను కలిసిన అనంతరం అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వెళ్తున్న సునీల్ కుమార్ (28) పై వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ఢీకొట్టిన వెంటనే ఆగకుండా సుమారు 50 నుంచి 100 మీటర్ల వరకు యువకుడిని ఈడ్చుకెళ్లినట్లు స్థానికులు చెబుతున్నారు. ద్విచక్ర వాహనాన్ని ఈడ్చుకెళ్తున్న కారు దృశ్యాలు సీసీ కెమెరాలో స్పష్టంగా నమోదయ్యాయి. ఈ ఫుటేజ్ ఇప్పుడు పోలీసుల దర్యాప్తుకు కీలకంగా మారింది. ఈ ప్రమాదంలో సునీల్ కుమార్కు తీవ్ర గాయాలు కావడం జరిగింది. స్థానికులు వెంటనే స్పందించి ఆయనను సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తున్న వైద్యులు బాధితుడి పరిస్థితి విషమంగా ఉందని వెల్లడించారు. సమాచారం అందుకున్న సైదాబాద్ పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని కేసు నమోదు చేశారు.

## జగ్గారెడ్డిగా నేను మాట ఇస్తున్నా...

**సంగారెడ్డి లో ఇల్లు లేని ప్రతీ పేదవాడికి 80 గజాల స్థలం ఇస్తా**


**సంగారెడ్డి మున్సిపాలిటీ లో ఇంటి స్థలం లేనివారితో ముఖా ముఖి సమావేశం**

**సంగారెడ్డి :** జగ్గారెడ్డి గా నేను మాట ఇస్తున్నా... సంగారెడ్డి లో ఇల్లు లేని ప్రతీ పేదవాడికి 80 గజాల స్థలం ఇస్తాననిలో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. సంగారెడ్డి మున్సిపాలిటీ లో 2012-2013 లో ఇళ్ల పట్టా పొందిన వారితో పాటు ఇంటి స్థలం లేనివారితో సంగారెడ్డి గంజ్ మైదాన్ లో టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మల ముఖా ముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గ రెడ్డి మాట్లాడుతూ కిరాయి ఇళ్లలో ఉండేవాళ్ల కష్టాలు నాకే ఎక్కువగా తెలుసు- 22 సంవత్సరాలు కిరాయి ఇంటిలోనే ఉన్న.. అందుకే మీకు సొంత ఇంటి జాగ ఉండాలని ప్రయత్నం చేస్తున్న - ఉమ్మడి రాష్ట్రంలో 2013 సంవత్సరంలోనే అప్పటి సీఎం కిరణ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి సంగారెడ్డిలోని 5500 పేద ప్రజలకు 80 గజాల చొప్పున ఇంటి స్థలాలు ఇప్పించాను- ఆ రోజు మీకు అలియాబాద్, తోగర్ పల్లిలో నేను ఇప్పించిన స్థలాలను బి.ఆర్.ఎస్ పదేళ్ల పాలనలో వేరే పనులకు తీసుకున్నారు- మీలో ఒక్కరైనా మీకు ఇచ్చిన స్థలాల గురించి పదేళ్లలో ఎందుకు ప్రశ్నించలేదు- అందుకే మళ్ళీ మీకు 80 గజాల స్థలం ఇవ్వడానికి సంగారెడ్డి, కంది మండలాల్లో 200 ఎకరాల స్థల సేకరణ చేయడానికి కలెక్టర్ తో కూడా మాట్లాడాను- ఈ జనవరి నెల నుండే ప్రాసెస్ స్టార్ట్ చేస్తున్న.. వచ్చే నవంబర్ వరకు ఒక కొలిక్కి తీసుకొస్తాను.. భూసేకరణ కాగానే మళ్ళీ మీతో మీటింగ్ పెడతా-సర్టిఫికెట్లు లేనోల్లు సైతం మున్సిపల్ కమిషనర్ కు దరఖాస్తు చేసుకొండి?- వెయ్యి నోటు కోసం.. క్వార్టర్ సీసా కోసం మీ జీవితాలను ఆగం చేసుకున్నారు.. మళ్ళీ ఆగం కాకండి - ప్రతీ నెల 5 వేల రూపాయలు ఇంటి కిరాయి చెల్లిస్తే.. ఏడాదికి 60 వేలు.. పదేళ్లకు 6 లక్షలు నష్టపోయారు .. - ఆరోజే మీరు ఆలోచించి నిర్ణయం తీసుకుంటే ఈ 6 లక్షల రూపాయలు మీకు మిగిలేవి కదా- నన్ను ఒడగొట్టారని నేను ఏనాడు బాధపడలేదు.. ఒక రకంగా మంచి పనే చేశారు..- నేను ఓడిపోవడం వల్ల నా భార్య నిర్మల కార్పొరేషన్ చైర్మన్ అయ్యింది- నాలుగున్నరేళ్లు నేను పైసలు పంచుతా.. నా దగ్గర డబ్బులు ఉంటాయి..- కానీ ఎన్నికలప్పుడే పైసలు ఉండవు.. నాకు అదే శాపం- వాళ్ళ లాగా నేను కూడా ఓటుకు వెయ్యి ఇయ్యామంటే ఇస్తా.. కానీ నాది అలా ఆలోచించే స్వభావం కాదు....పదేళ్లు అధికారం లేదు. ఇప్పుడు అధికారం లో ఉన్నా, నా మాట చెల్లుతది, సీఎం రేవంత్ రెడ్డి నేను చెబితే వింటడు.... జగ్గారెడ్డి గా నేను మాట ఇస్తున్నా... సంగారెడ్డి లో ఇల్లు లేని ప్రతీ పేదవాడికి 80 గజాల స్థలం ఇస్తానన్నారు.

## మంత్రి వివేక్ ఒంటెద్దు పోకడలను నిరసిస్తూ కాంగ్రెస్‌కు జడ్పీ మాజీ వైస్ చైర్మన్ రాజీనామా

**మంచిర్యాల :** మున్సిపల్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగిలింది. ఆ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు ఉమ్మడి జిల్లా జడ్పీ మాజీ వైస్ చైర్మన్ మూల రాజిరెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. మంత్రి వివేక్ వెంకటస్వామి పార్టీలో ఒంటెద్దు పోకడలు, ఏకపక్ష నిర్ణయాలు, నియంత పరిపాలన తీవ్రంగా కలిచి వేసిందని పేర్కొంటూ కాంగ్రెస్‌కు రాజీనామా చేస్తున్నానని ప్రకటించారు. త్వరలో తాను అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరనున్నట్లు రాజిరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా రాజీనామాకు గల కారణాలను లేఖ ద్వారా వివరించారు.

# బట్టల్లో యూరిన్ పడిపోతుందా!



మూత్ర ఆపుకొనలేని స్థితి అనేది చాలా మందిని వేధించే సమస్య. ఓవర్‌యాక్టివ్ బ్లాడర్, స్ట్రెస్ యూరినరీ ఇంకంటినెన్స్, ఓవర్‌ఫ్లో ఇంకంటినెన్స్ వంటి వివిధ రకాలు ఉన్నాయి. డయాబెటిస్, మెనోపాజ్, బలహీనమైన కండరాలు వంటివి ప్రధాన కారణాలు. సరైన నిర్ధారణ, చికిత్సల ద్వారా ఈ సమస్యను నియంత్రించవచ్చు. మూత్ర ఆపుకొనలేని స్థితి (యూరినరీ ఇంకంటినెన్స్) అనేది చాలా మంది వృద్ధులను, ముఖ్యంగా మహిళలను, వేధించే ఒక సాధారణ ఆరోగ్య సమస్య. దీని వల్ల వ్యక్తిగత జీవితంపై తీవ్ర ప్రభావం పడుతుంది, సామాజిక కార్యకలాపాలకు దూరం కావాల్సి రావచ్చు. యూరిన్ లీకేజ్, దుర్వాసన, మూత్రం రంగులో మార్పు వంటి లక్షణాలతో బాధపడుతున్న ఒక 50 ఏళ్ల వ్యక్తి ప్రశ్నకు సమాధానంగా, వైద్యులు ఈ సమస్య గురించి కారణాలు, చికిత్సా పద్ధతులను వివరించారు.

మూత్రం ఆపుకొనలేని స్థితి ప్రధాన రకాలు: 1. ఓవర్‌యాక్టివ్ బ్లాడర్: ఈ స్థితిలో బ్లాడర్ పరిమాణం చిన్నదై, తరచుగా మూత్ర విసర్జన చేయాలనే బలమైన కోరిక కలుగుతుంది. బ్లాడర్‌కు వెళ్లే లోపల కూడా మూత్రం లీక్ కావచ్చు. దీర్ఘకాలిక మధుమేహం (5-6 సంవత్సరాలకు పైగా) ఉన్నవారిలో బ్లాడర్ కండరాలు ప్రభావితమై ఈ సమస్య రావొచ్చు. అలాగే, పోస్ట్ మెనోపాజల్ తర్వాత హార్మోన్ల మార్పుల వల్ల బ్లాడర్ కండరాలు బలహీనపడి, ఇరిటబిలిటీ పెరిగి, బ్లాడర్ సామర్థ్యం తగ్గిపోవడం కూడా ఒక కారణం. దీనివల్ల తరచుగా, హఠాత్తుగా మూత్ర విసర్జన చేయాల్సి వస్తుంది.

2. స్ట్రెస్ యూరినరీ ఇంకంటినెన్స్: దగ్గినా, తుమ్మినా, నవ్వినా, లేదా ఏదైనా శారీరక శ్రమ చేసినా మూత్రం లీక్ అవ్వడం దీని లక్షణం. హార్మోన్ల క్షీణత, వయసు పెరగడం, లేదా ప్రసవాల కారణంగా గర్భసంచి చుట్టూ ఉన్న పెల్విక్ కండరాలు (పెల్విక్ ఫ్లోర్ మజిల్స్) బలహీనపడటం వల్ల ఇది సంభవిస్తుంది. కడుపుపై ఒత్తిడి పెరిగినప్పుడు ఈ బలహీన కండరాలు మూత్రాశయాన్ని సరిగా నిలువరించలేవు.

3. మిశ్రమ ఇంకంటినెన్స్: ఇది ఓవర్‌యాక్టివ్ బ్లాడర్, స్ట్రెస్ యూరినరీ ఇంకంటినెన్స్ లక్షణాల కలయిక. అంటే, దగ్గినా, తుమ్మినా మూత్రం లీక్ అవ్వడం, అలాగే మూత్రం వచ్చినప్పుడు ఆపుకోలేకపోవడం వంటి రెండు సమస్యలు ఒకేసారి ఉండవచ్చు.


4. ఓవర్‌ఫ్లో ఇంకంటినెన్స్: ఈ రకంలో, బ్లాడర్ సరిగ్గా ఖాళీ అవ్వదు. దీనివల్ల మూత్రాశయం నిండిపోయి, మూత్రం నిరంతరం చుక్కలు చుక్కలుగా లీక్ అవుతుంది. దీర్ఘకాలిక మధుమేహం ఉన్నవారిలో బ్లాడర్ పంపింగ్ సామర్థ్యం తగ్గిపోవడం, మూత్రం మిగిలిపోవడం వల్ల బ్లాడర్ పూర్తి అయ్యే సంవేదన తెలియక, అది నిండిపోయి ఓవర్‌ఫ్లో అవుతుంది.ఓవర్‌యాక్టివ్ బ్లాడర్ నిర్ధారణ: యూరోడైనమిక్ స్టడీ అనే పరీక్ష ద్వారా బ్లాడర్ ప్రెషర్‌లను, లీకేజ్ ఎప్పుడు జరుగుతుందో అంచనా వేస్తారు. దీనిలో బ్లాడర్‌లోకి చిన్న ట్యూబ్ ద్వారా నీటిని పంపి పరిశీలిస్తారు. ఓవర్‌ఫ్లో ఇంకంటినెన్స్ చికిత్స: కొన్ని రోజులు యూరిన్ పైపు (కేథటర్) అమర్చడం, ఆపై సిఐసి (క్లీన్ ఇంటర్‌మిటెంట్ కేథెటరైజేషన్) అంటే ప్రతి నాలుగు గంటలకు ఒకసారి పైపును స్వయంగా పెట్టుకుని తీయడం వంటి శిక్షణ ఇస్తారు. బ్లాడర్ పంపింగ్‌ను మెరుగుపరచడానికి మందులు కూడా ఇస్తారు. ఈ పద్ధతుల ద్వారా లీకేజ్‌ను గణనీయంగా తగ్గించవచ్చు. స్ట్రెస్ ఇంకంటినెన్స్ చికిత్స: కీగెల్ ఎక్సర్‌సైజులు (పెల్విక్ ఫ్లోర్ ఎక్సర్‌సైజులు) కండరాలను బలోపేతం చేయడానికి సహాయపడతాయి. అయితే, కొన్నిసార్లు ఈ వ్యాయామాలు సరిగా స్పందించకపోవచ్చు లేదా లీకేజ్ ఎక్కువగా ఉన్నప్పుడు "స్లింగ్ సర్జరీలు" అనే శస్త్రచికిత్సలు అవసరం కావచ్చు. ఈ ఆపరేషన్ల ద్వారా మూత్రం లీకేజ్‌ను పూర్తిగా నివారించవచ్చు. ఈ సమస్యతో బాధపడేవారు తక్షణమే వైద్య నిపుణులను సంప్రదించి, సరైన నిర్ధారణ, చికిత్స పొందడం ద్వారా సాధారణ జీవితాన్ని గడపవచ్చు.

# అరటి పండ్లు ఈ టైంలో తింటే ఎన్నో లాభాలు



ఏడాది పొడవునా లభించే పండ్లలో అరటిపండు ఒకటి. అరటిపండ్లను పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఇష్టంగా తింటారు. అయితే అరటిపండ్లను ఎల్లప్పుడు సరైన పద్ధతిలోనే తినాలి. తద్వారా వీటిల్లోని పోషకాలను పూర్తిగా పొందొచ్చు.ఏడాది పొడవునా లభించే పండ్లలో అరటిపండు ఒకటి. అరటిపండ్లను పిల్లల నుంచి పెద్దల వరకు అందరూ ఇష్టంగా తింటారు. అయితే అరటిపండ్లను ఎల్లప్పుడు సరైన పద్ధతిలోనే తినాలి. తద్వారా వీటిల్లోని పోషకాలను పూర్తిగా పొందొచ్చు. ఉదయం నిద్రలేచిన తర్వాత అరటిపండ్లు తినడం వల్ల శరీరానికి తక్షణ శక్తి లభిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ బి6, పొటాషియం రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. మలబద్ధకంతో బాధపడేవారికి ఉదయం అరటిపండ్లు తినడం చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. జిమ్‌కు వెళ్లే ముందు లేదా వ్యాయామం చేసే ముందు 1 లేదా 2 అరటిపండ్లు తినడం మంచిది. అరటిపండ్లలోని కార్బోహైడ్రేట్లు వ్యాయామానికి అవసరమైన శక్తిని అందిస్తాయి. అలాగే పొటాషియం కండరాల తిమ్మిరిని నివారిస్తుంది. ఇది కండరాలను కూడా బలపరుస్తుంది. భోజనం తర్వాత అరటిపండ్లు తినడం వల్ల జీర్ణక్రియ వేగవంతం అవుతుంది. అరటిపండ్లలోని ఫైబర్ ఆహారం జీర్ణం కావడానికి దోహదపడుతుంది. ఇది పేగు ఆరోగ్యాన్ని కూడా మెరుగుపరుస్తుంది. శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడంలో కూడా సహాయపడుతుంది. సాయంత్రం 4 నుంచి 6 గంటల మధ్య ఆకలిగా అనిపించినప్పుడు జంక్ ఫుడ్ కు బదులుగా అరటిపండ్లు తినడం ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఇది స్నాక్స్ తినే అలవాటును వదిలించుకోవడానికి సహాయపడుతుంది. ఇది శరీరానికి అవసరమైన పోషణను కూడా అందిస్తుంది.

# స్టెంట్ వేసిన తర్వాత కూడా గుండెపోటు వస్తుందా?



నేటి ప్రపంచంలో, గుండె జబ్బులు, దాని చికిత్స గురించి ఇంటర్నెట్‌లో చాలా సమాచారం అందుబాటులో ఉంది. దీంతో రోగులు, వారి కుటుంబాలు తరచుగా గందరగోళానికి గురవుతారు. ముఖ్యంగా కార్డియాక్ స్టెంట్లకు సంబంధించి, ప్రశ్న పదేపదే తలెత్తుతుంది. స్టెంట్ వేసిన తర్వాత కూడా గుండెపోటు వస్తుందా? స్టెంట్ వేసిన తర్వాత కూడా గుండెపోటు వచ్చే అవకాశం పూర్తిగా తొలగించినట్లు కాదని వైద్యులు స్పష్టంగా చెబుతున్నారు. నేటి ప్రపంచంలో, గుండె జబ్బులు, దాని చికిత్స గురించి ఇంటర్నెట్‌లో చాలా సమాచారం అందుబాటులో ఉంది. దీంతో రోగులు, వారి కుటుంబాలు తరచుగా గందరగోళానికి గురవుతారు. ముఖ్యంగా కార్డియాక్ స్టెంట్లకు సంబంధించి, ప్రశ్న పదేపదే తలెత్తుతుంది. స్టెంట్ వేసిన తర్వాత కూడా గుండెపోటు వస్తుందా? స్టెంట్ వేసిన తర్వాత కూడా గుండెపోటు వచ్చే అవకాశం పూర్తిగా తొలగించినట్లు కాదని వైద్యులు స్పష్టంగా చెబుతున్నారు. గుండెకు రక్తాన్ని తీసుకువెళ్ళే ధమనులలో కొలెస్ట్రాల్ నిక్షేపాలు దారిని ఇరుకుగా చేసినప్పుడు స్టెంట్ అమరుస్తారు. ఇది సాధారణ రక్త ప్రవాహాన్ని పునరుద్ధరించడానికి, మూసుకుపోయిన సిరలోకి చొప్పించబడే లోహపు మెష్. గుండెపోటు తర్వాత లేదా తీవ్రమైన అడ్డంకులు ఉన్న సందర్భాల్లో సిరను తెరిచి ఉంచడానికి సహాయపడుతుంది. గుండెకు తగినంత రక్త ప్రసరణను నిర్ధారించడానికి సాధారణంగా స్టెంట్ అమరుస్తారు. స్టెంట్ ఒక నిర్దిష్ట సిరను తెరుస్తుంది. కానీ అది గుండెలోని అన్ని ధమనులను రక్షించదు. రోగి అనారోగ్యకరమైన జీవనశైలిని కొనసాగిస్తే, వేయించిన, అధిక కొవ్వు పదార్థాలు తింటే, ధూమపానం చేస్తే లేదా శారీరకంగా క్రియారహితంగా ఉంటే, ఇతర గుండె ధమనులలో అడ్డంకులు ఏర్పడవచ్చు. అందుకే స్టెంట్ వేసినప్పటికీ మళ్ళీ గుండెపోటు రావచ్చు. స్టెంట్ సహజ సిరకు ప్రత్యామ్నాయం కాదు. ఆ సమయంలో ప్రాణాలను కాపాడటానికి సహాయపడే తాత్కాలిక మద్దతు మాత్రమే. శరీరంలోకి పదేపదే స్టెంట్లను చొప్పించడం సురక్షితమైనదిగా.. శాశ్వత పరిష్కారంగా పరిగణించదంటున్నారు వైద్య నిపుణులు. మళ్ళీ గుండెపోటు వస్తే, రోగి పరిస్థితి మరింత తీవ్రంగా మారవచ్చుంటున్నారు. చికిత్స కూడా కష్టతరం కావచ్చు అని కార్డియాలజిస్ట్ వైద్య నిపుణులు వివరిస్తున్నారు. స్టెంట్ అమర్చిన తర్వాత, రోగి మునుపటి కంటే ఎక్కువగా దుర్బలంగా ఉంటాడు. రెండవ గుండెపోటుతో ప్రమాద తీవ్ర పెరుగుతుంది. చాలా సందర్భాలలో, యాంజియోప్లాస్టీ , స్టెంట్ చొప్పించడం అవసరం రావచ్చు. కొన్ని సందర్భాల్లో, శరీరం స్టెంట్‌ను అంగీకరించకపోతే, ప్రక్రియ సమయంలో ఏదైనా సమస్య ఉంటే, పరిస్థితి ప్రాణాంతకం కూడా కావచ్చు. అందుకే స్టెంట్ అమర్చిన తర్వాత నిర్లక్ష్యంగా ఉండకూడదని వైద్యులు పదేపదే హెచ్చరిస్తున్నారు. సమతుల్య ఆహారం, క్రమం

# రాత్రి భోజనం ఆలస్యంగా తీసుకుంటే.. డయాబెటిస్ వస్తుందా?



చాలా మంది రాత్రి వేళ ఆలస్యంగా భోజనం తీసుకోవడాన్ని సాధారణ అలవాటుగా భావిస్తారు. కానీ ప్రభావం వెంటనే గుర్తించబడకపోయినా అది క్రమంగా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా రాత్రి ఆలస్యంగా తినడం వల్ల శరీర సమతుల్యత దెబ్బతింటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. నేటి ఒత్తిడితో కూడిన జీవనశైలి ఆరోగ్యంలో అనేక మార్పులకు దారితీసింది. పని, మొబైల్ ఫోన్ల అధిక వినియోగం,మారుతున్న జీవనశైలి కారణంగా ఆహారపు అలవాట్లు చెదిరిపోతున్నాయి. అందువల్ల చాలామంది ఆలస్యంగా తినడం అలవాటు చేసుకున్నారు. దానిని సాధారణ అలవాటుగా భావిస్తారు. కానీ ప్రభావం వెంటనే గుర్తించబడకపోయినా అది క్రమంగా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా రాత్రి ఆలస్యంగా తినడం వల్ల శరీర సమతుల్యత దెబ్బతింటుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరుగుతాయి. కాబట్టి రాత్రి ఆలస్యంగా తినడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయా? రాత్రిపూట ఆలస్యంగా తినడం, రక్తంలో చక్కెర స్థాయిలు పెరగడం మధ్య బలమైన సంబంధం ఉందని నిపుణులు చెబుతారు. భోజన సమయం చక్కెర స్థాయిలను ప్రభావితం చేస్తుందని అనేక అధ్యయనాలు సైతం నిరూపించాయి. అందుకే ఈ అలవాటు విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆర్ఎంఎల్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగం డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ సుభాష్ గిరి ప్రకారం.. ఒక వ్యక్తి ఆలస్యంగా భోజనం చేసినప్పుడు, శరీరం దానిని ప్రాసెస్ చేయడం కష్టమవుతుంది. పగటిపూట కంటే రాత్రిపూట శరీరం నెమ్మదిగా పనిచేస్తుంది. అలాంటి సందర్భంలో తినే ఆహారం వెంటనే శక్తిగా మారదు. అందువల్ల, రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరగవచ్చు. ముఖ్యంగా తీపిగా ఉండే భోజనం తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయి వేగంగా పెరుగుతుంది. అధిక చక్కెర స్థాయిలు కేవలం మధుమేహ వ్యాధిగ్రస్తులకు మాత్రమే సమస్య కాదు. ఆరోగ్యకరమైన వ్యక్తికి కూడా, రాత్రి ఆలస్యంగా తినే అలవాటు భవిష్యత్తులో సమస్యలకు దారితీస్తుంది. ఎక్కువ రోజులు ఈ అలవాటు కొనసాగించడం వల్ల శరీర చక్కెర నియంత్రణ వ్యవస్థ బలహీనపడుతుంది. క్రమంగా, ఇది ఇన్సులిన్‌ను ప్రభావితం చేస్తుంది. రక్తంలో చక్కెర స్థాయి సాధారణం కంటే ఎక్కువగా పెరగడం ప్రారంభమవుతుంది. ఈ అలవాటు మధుమేహం క్రమంగా ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ సకాలంలో సమతుల్య ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు.

## బిజినెస్

### డిఫెన్స్ కంపెనీల్లో విదేశీ పెట్టుబడులకు నిబంధనలు సడలించే యోచనలో కేంద్రం



దేశీయ డిఫెన్స్ కంపెనీల్లో విదేశీ సంస్థ పెట్టుబడులకు సంబంధించి నిబంధనలను మరింత సులభతరం చేయాలని కేంద్రం భావిస్తోంది. గతేడాది పాకిస్తాన్‌తో జరిగిన ఘర్షణ నేపథ్యంలో దేశీయ తయారీని ప్రోత్సహించే చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఇందుకు సానుకూలంగా ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ప్రభుత్వ అనుమతి అవసరం లేని ఆటోమేటిక్ రూట్ కింద ఇప్పటికే లైసెన్సులు ఉన్న రక్షణ సంస్థలలో విదేశీ కంపెనీలు 49 శాతం వరకు పెట్టుబడి పెట్టడానికి అవకాశాలు ఉన్నాయి. దీన్ని 74 శాతానికి పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల విదేశీ కంపెనీలు సులభంగా మన రక్షణ రంగ సంస్థల్లో మెజారిటీ వాటాను సొంతం చేసుకోవచ్చు. ప్రస్తుతం, కొత్త రక్షణ లైసెన్సుల కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు మాత్రమే విదేశీ కంపెనీలు స్వయంగా 74 శాతం వరకు స్వంతం చేసుకోవడానికి అనుమతి ఉంది. కొత్త నిబంధన ఇప్పటికే లైసెన్సులు ఉన్న కంపెనీలకు వర్తిస్తుంది. ఈ మార్పు ద్వారా స్నేహపూర్వక దేశాల నుంచి రక్షణ కంపెనీలను భారత్‌లో మరింత భారీగా పెట్టుబడి పెట్టడానికి ఆకర్షించే లక్ష్యంతో చేస్తోంది. రాబోయే కొన్ని నెలల్లో కొత్త నిబంధనలు అమలులోకి రావచ్చు. కాగా, గత 25 ఏళ్లలో భారత రక్షణ రంగంలోకి మొత్తం విదేశీ పెట్టుబడుల వాటా 26.5 మిలియన్ డాలర్లు(మన కరెన్సీలో రూ. 240 కోట్ల) వరకు మాత్రమే ఉన్నాయి.

### అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ నుంచి పోటీ.. డెలివరీ ఫీజు తొలగించిన బ్లింకిట్




క్విక్ కామర్స్ రంగంలో రోజురోజుకూ పోటీ తీవ్రమవుతోంది. ముఖ్యంగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ వంటి సంస్థల నుంచి స్టార్టప్ సంస్థలకు గట్టి పోటీ ఎదురవుతోంది. ఈ రెండు దిగ్గజ సంస్థలు మార్కెట్‌లోకి వేగంగా దూసుకొస్తుండటంతో ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న కంపెనీలు అప్రమత్తమవుతున్నాయి. ఈ క్రమంలోనే క్విక్ కామర్స్‌లో మార్కెట్‌లీడర్‌గా ఉన్న బ్లింకిట్ గురుగ్రామ్, బెంగళూరు, ముంబయి వంటి ఎంపిక చేసిన మార్కెట్లలో డెలివరీ ఫీజును తొలగించింది. బలంగా వేళ్లూనుకున్న మార్కెట్లలో కొత్తగా వచ్చే ప్లేయర్లకు సవాల్ విసిరేందుకు ఈ మార్గాన్ని ఎంచుకున్నట్లు తెలుస్తోంది. క్విక్ కామర్స్ విభాగంలో జెప్టో, స్విగ్గీ ఇప్పటికే కనీస కార్ట్‌వాల్యూతో పాటు, వివిధ రకాల ఫీజులను తొలగించాయి. హ్యాండ్లింగ్ ఫీజు, సర్‌ఛార్జ్ వంటి ఫీజులను జెప్టో గతేడాది తొలగించింది. కనీస ఆర్డర్ విలువను కూడా రూ.99గా నిర్ణయించింది. ఆ మొత్తం దాటితే ఫ్రీ డెలివరీ అందిస్తోంది. స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ సైతం ఇదేబాటలో పయనిస్తోంది. బ్లింకిట్ మాత్రం ఈ ఛార్జీల విషయంలో వెనక్కి తగ్గలేదు. ఫ్లిప్‌కార్ట్ మినిట్స్, అమెజాన్ నౌ పేరిట.. ఫ్లిప్‌కార్ట్, అమెజాన్ సంస్థలు ఈ రేసులోకి ఎంట్రీ ఇవ్వడంతో బ్లింకిట్ అప్రమత్తమైంది. వాటినుంచి పోటీ తట్టుకోవడానికి డెలివరీ ఫీజు తొలగించి ఖాతాదారులను నిలుపుకొనే ప్రయత్నాలను మొదలుపెట్టింది. సగటున రెండు డార్క్ స్టోర్ల ఏర్పాటే లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు అమెజాన్ ప్రకటించింది. ఫ్లిప్‌కార్ట్ కూడా దూకుడుగా ముందుకెళుతోంది.

# పీఎఫ్ డబ్బులు తీసుకునే కష్టాలకు చెక్..
# యూపీఐ పిన్ ఎంటర్ చేస్తే డబ్బులు




దేశవ్యాప్తంగా ఉన్న సుమారు 8 కోట్ల మంది ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఇఖఈూ) సభ్యులకు కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పేందుకు రెడీ అయింది. పీఎఫ్ ఖాతాల నుంచి డబ్బులు ఉపసంహరించుకునే ప్రక్రియను మరింత వేగవంతం, సులభతరం చేయాలనే లక్ష్యంతో యూపీఐ ఆధారిత విత్‌డ్రా విధానాన్ని ప్రవేశప కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ వర్గాల సమాచారం ప్రకారం.. ఈ కొత్త విధానం 2026 ఏప్రిల్ నాటికి అమల్లోకి రానుంది. ప్రస్తుతం ఈపీఎఫ్ ఖాతా నుంచి డబ్బులు తీసుకోవాలంటే క్లెయిమ్ ఫారమ్‌లు సమర్పించడం, ఆధార్–బ్యాంకు లింకింగ్, ధృవీకరణ వంటి అనేక దశలను పూర్తి చేయాల్సి వస్తోంది. ఈ ప్రక్రియకు సాధారణంగా కొన్ని రోజులు, కొన్ని సందర్భాల్లో వారాలు కూడా పడుతోంది. అయితే యూపీఐ ఆధారిత వ్యవస్థ అమల్లోకి వస్తే ఈ మొత్తం ప్రక్రియ చాలా సులభంగా మారనుంది. సభ్యులు తమ పీఎఫ్ ఖాతాకు అనుసంధానమైన బ్యాంకు ఖాతాకు యూపీఐ పిన్ ఉపయోగించి నేరుగా డబ్బులు బదిలీ చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ కొత్త విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి ఈపీఎఫ్‌వో ప్రస్తుతం తన ఐటీ మౌలిక సదుపాయాల్లో కీలక మార్పులు చేస్తోంది. అవసరమైన సాఫ్ట్‌వేర్ అప్‌డేట్స్, భద్రతా ప్రమాణాల అమలు, బ్యాంకులు–యూపీఐ నెట్‌వర్క్‌తో సమన్వయం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. దీని వల్ల పీఎఫ్ క్లెయిమ్‌ల ప్రాసెసింగ్ సమయం గణనీయంగా తగ్గే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఈపీఎఫ్‌వో ఆటో–సెటిల్‌మెంట్ విధానాన్ని ప్రవేశపెట్టి సభ్యులకు మరింత సౌలభ్యం కల్పిస్తోంది. అనారోగ్యం, విద్య, వివాహం, గృహ నిర్మాణం వంటి అవసరాల కోసం చేసే పాక్షిక ఉపసంహరణ క్లెయిమ్‌లను మూడురోజుల్లోనే పరిష్కరిస్తున్నారు. ఈ విధానంలో గరిష్ట పరిమితిని గతంలో ఉన్న రూ.1 లక్ష నుంచి రూ.5 లక్షలకు పెంచడం ద్వారా సభ్యులకు మరింత ఆర్థిక స్వేచ్ఛను కల్పించారు. అలాగే.. పీఎఫ్ పాక్షిక ఉపసంహరణ నిబంధనలను కూడా ఈపీఎఫ్‌వో సరళీకరించింది. గతంలో ఉన్న 13 సంక్లిష్ట నియమాలను తొలగించి, వాటిని మూడు సులభమైన కేటగిరీలుగా విభజించింది. దీని వల్ల సభ్యులు తాము అర్హత కలిగిన మొత్తాన్ని సులభంగా అర్థం చేసుకుని విత్‌డ్రా చేసుకునే అవకాశం ఏర్పడింది. కొత్త నిబంధనల ప్రకారం.. సభ్యులు తమ ఇఖఈూ ఖాతాలో ఉన్న అర్హత బ్యాలెన్స్‌లో 100 శాతం వరకు ఉపసంహరించుకునే అవకాశం ఉంటుంది. అయితే, దీర్ఘకాలిక ఆర్థిక భద్రత దృష్ట్యా కనీసం 25 శాతం మొత్తాన్ని ఖాతాలో కొనసాగించడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే పీఎఫ్ ఖాతాపై ప్రస్తుతం 8.25 శాతం వడ్డీ రేటు వర్తిస్తుండటంతో పాటు చక్రవడ్డీ ప్రయోజనాలు కూడా అందుతాయి. యూపీఐ ఆధారిత సేవలు అందుబాటులోకి వస్తే ఈపీఎఫ్‌వో సేవలు బ్యాంకింగ్ స్థాయికి చేరుకుంటాయని అధికారులు భావిస్తున్నారు. ప్రతి సంవత్సరం వచ్చే 5 కోట్లకు పైగా పీఎఫ్ క్లెయిమ్‌ల ప్రాసెసింగ్ భారం కూడా గణనీయంగా తగ్గుతుందని అంచనా వేస్తున్నారు.

## మరింత వేగంగా ఫిర్యాదుల పరిష్కారం: ఆర్‌బిఐ




బ్యాంకింగ్ సేవల్లో ఎదురయ్యే సమస్యలు, ఫిర్యాదుల పరిష్కార ప్రక్రియను మరింత సమర్థంగా, వేగంగా మార్చేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. బ్యాంకులతో పాటు, ఇతర నియంత్రిత సంస్థల ఖాతాదారుల ప్రయోజనాలు కాపాడటమే లక్ష్యంగా 'రిజర్వ్ బ్యాంక్–సమగ్ర అంబుడ్స్‌మన్ పథకం –2026'ను తీసుకురానుంది. ఇందు కోసం 'రిజర్వ్ బ్యాంక్– అంబుడ్స్‌మన్ స్కీం 2025'కు కొన్ని సవరణలతో ముసాయిదాను శుక్రవారం విడుదల చేసి, ప్రజల అభిప్రాయాలు కోరింది. ఇవి కూడా వచ్చాక, క్రోడీకరించి, నిబంధనలు ఖరారు చేస్తుంది. కొత్త పథకం 2026 జులై 1 నుంచి అమల్లోకి రానుంది. ఫిర్యాదిదారులకు తక్కువ ఖర్చుతో, వేగవంతమైన పరిష్కారాన్ని అందించడమే దీని ప్రధాన లక్ష్యమని ఆర్‌బీఐ పేర్కొంది. విచారణలు క్లుప్తంగా ఉంటాయని, ఇవి సాధారణ సాక్ష్యాధారాల నిబంధనలకు లోబడి ఉండవని స్పష్టం చేసింది. ఈ బాధ్యతలను నిర్వహించేందుకు ఆర్‌బీఐ తన అధికారుల నుంచి ఒకరు లేదా అంతకంటే ఎక్కువమందిని ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్, ఆర్‌బీఐ డిప్యూటీ అంబుడ్స్‌మన్‌లుగా నియమిస్తుంది. సాధారణంగా వీరి నియామక కాలపరిమితి ఒకేసారి మూడేళ్ల వరకు ఉంటుంది. ఫిర్యాదుల స్వీకరణ, పరిశీలన కోసం ఆర్‌బీఐ ఒకటి లేదా పలు చోట్ల సీఆర్‌పీసీ (సెంట్రలైజ్డ్ రిసీప్ట్ అండ్ ప్రాసెసింగ్ సెంటర్)లు ఏర్పాటు చేయనుంది. వినియోగదారులు తమ ఫిర్యాదులను ఆన్‌లైన్ ద్వారా సులభంగా సమర్పించే వీలుంటుంది. నూతన విధానంలో వివాదానికి సంబంధించిన మొత్తంపై గరిష్ఠ పరిమితి విధించలేదు. అంబుడ్స్‌మన్ లేదా డిప్యూటీ అంబుడ్స్‌మన్ ఆ వివాదాలపై రాజీ కుదర్చడం లేదా తగిన తీర్పు (అవార్డు) ఇవ్వడం ద్వారా సమస్యను పరిష్కరిస్తారు. ఖాతాదారులకు కలిగిన నష్టానికి సంబంధించి, గరిష్ఠంగా రూ.30 లక్షల వరకు పరిహారం చెల్లించాలని ఆదేశించే అధికారం అంబుడ్స్‌మన్‌కు ఉంటుంది. దీనికి అదనంగా మరో రూ.3 లక్షల వరకు పరిహారం అందించే వీలుందని ఆర్‌బీఐ వెల్లడించింది.

# లానింగ్, లిచ్‌ఫీల్డ్ మెరుపులు..
# ముంబై ముందు భారీ టార్గెట్




మహిళల ప్రీమియర్ లీగ్ –2026లో భాగంగా నవీ ముంబై వేదికగా ముంబై ఇండియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో యూపీవారియర్స్ బ్యాటర్లు మెరిశారు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన యూపీ వారియర్స్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 187 పరుగులు చేసింది. ముఖ్యంగా యూపీ కెప్టెన్ మెగ్ లానింగ్ విధ్వంసం సృష్టించింది. ఈ ఆసీస్ లెజెండ్ ముంబై బౌలర్లను ఉతికారేసింది. కేవలం 45 బంతులు మాత్రమే ఎదుర్కొన్న లానింగ్ 11 ఫోర్లు, 2 సిక్స్‌లతో 70 పరుగులు చేసింది. ఆమెతో పాటు ఫీబీ లిచ్‌ఫీల్డ్ మెరుపులు మెరిపించింది. 37 బంతుల్లో7 ఫోర్లు, 3 సిక్స్‌లతో 61 పరుగులు చేసింది. ఆఖరిలో హర్లీన్ డియోల్(25), ట్రయాన్(21) రాణించారు. ముంబై బౌలర్లలో అమీలియా కేర్ మూడు వికెట్లు పడగొట్టగా.. ట్ స్కివర్ బ్రంట్ రెండు, హీలీ మాథ్యూస్, అమన్‌జ్యోత్ కౌర్ తలా వికెట్ సాధించారు.

**తుది జట్లు**

యుపీ వారియర్జ్: కిరణ్ నవ్‌గిరే, మెగ్ లానింగ్ (కెప్టెన్), ఫోబ్ లిచ్‌ఫీల్డ్, హర్లీన్ డియోల్, శ్వేతా సెహ్రావత్ (వికెట్ కీపర్), క్లో ట్రయాన్, దీప్తి శర్మ, సోఫీ ఎక్లెస్టోన్, ఆశా శోభనా జాయ్, శిఖా పాండే, క్రాంతి గౌడ్

ముంబై ఇండియన్స్: హేలీ మాథ్యూస్, గుణాలన్ కమలిని(వికెట్ కీపర్), అమేలియా కెర్, నాట్ స్కివర్–బ్రంట్, హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), అమంజోత్ కౌర్, నికోలా కారీ, సజీవన్ సజన, సంస్కృతి గుప్తా, నల్లా క్రాంతి రెడ్డి, త్రివేణి వశిష్ఠ

## యూపీతో మ్యాచ్.. ముంబై తరపున తెలుగు అమ్మాయి అరంగేట్రం




మహిళల ప్రీమియర్ లీగ్–2026లో హైవోల్టేజ్ మ్యాచ్‌కు రంగం సిద్ధమైంది. ఈ టోర్నీలో భాగంగా నవీ ముంబై వేదికగా ముంబై ఇండియన్స్, యూపీ వారియర్స్ జట్లు తలపడుతున్నాయి. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ముంబై కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. ఈ మ్యాచ్‌లో హైదరాబాద్ అమ్మాయి నల్లా క్రాంతి రెడ్డి ముంబై ఇండియన్స్ తరపున అరంగేట్రం చేసింది. అదేవిధంగా స్టార్ పేసర్ ఇస్మాయిల్‌కు ముంబై విశ్రాంతి ఇచ్చింది. ఆమె స్థానంలో హేలీ మాథ్యూస్ తుది జట్టులోకి వచ్చింది. యూపీ మాత్రం ఎటువంటి మార్పులు చేయలేదు. కాగా యూపీ వారియర్స్ తమ చివరి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్‌ను 7 వికెట్ల తేడాతో చిత్తు చేసింది. ఇప్పుడు అదే జోరును ఈ మ్యాచ్‌లో కూడా కొనసాగించాలని లానింగ్ సేన ఉవ్విళ్లూరుతోంది.

**తుది జట్లు**

యుపీ వారియర్జ్: కిరణ్ నవ్‌గిరే, మెగ్ లానింగ్ (కెప్టెన్), ఫోబ్ లిచ్‌ఫీల్డ్, హర్లీన్ డియోల్, శ్వేతా సెహ్రావత్ (వికెట్ కీపర్), క్లో ట్రయాన్, దీప్తి శర్మ, సోఫీ ఎక్లెస్టోన్, ఆశా శోభనా జాయ్, శిఖా పాండే, క్రాంతి గౌడ్

ముంబై ఇండియన్స్: హేలీ మాథ్యూస్, గుణాలన్ కమలిని(వికెట్ కీపర్), అమేలియా కెర్, నాట్ స్కివర్–బ్రంట్, హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), అమంజోత్ కౌర్, నికోలా కారీ, సజీవన్ సజన, సంస్కృతి గుప్తా, నల్లా క్రాంతి రెడ్డి, త్రివేణి వశిష్ఠ

## స్పోర్ట్స్

### కివీస్‌తో మ్యాచ్ వరల్డ్ ఫైనల్ వంటిది: మహ్మద్ సిరాజ్




న్యూజిలాండ్‌తో ఆదివారం ఇండోర్ వేదికగా సిరీస్ డిసైడర్ మూడో వన్డేలో తాడో పేడో తెల్చుకోవడానికి భారత్ సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకోవాలని టీమిండియా భావిస్తుంటే.. మరోవైపు కివీస్ కూడా భారత గడ్డపై మరోసారి చరిత్ర సృష్టించాలని పట్టుదలతో ఉంది. ఈ నేపథ్యంలో టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్ కీలక వ్యాఖ్యలు చేశాడు. ఈ సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌ను వరల్డ్‌కప్ ఫైనల్‌లా భావిస్తున్నామని సిరాజ్ చెప్పుకొచ్చాడు. కాగా ఈ సిరీస్‌లో రెండు జట్లు సమవుజ్జీలుగా ఉన్నాయి. గత పర్యటన మాదిరిగానే భారత జట్టుకు కివీస్ గట్టీ పోటీ ఇస్తుంది. అందుకే సిరాజ్ ఆఖరి వన్డేను ప్రపంచకప్ ఫైనల్‌తో పోల్చాడు. భారత్‌లో మాకు ఇటువంటి పరిస్థితులు చాలా అరుదుగా ఎదురవుతుంటాయి. మొన్న సౌతాఫ్రికా, నేడు న్యూజిలాండ్. చివరి మ్యాచ్‌లో గెలిచి సిరీస్‌ను సొంతం చేసుకునేందుకు ప్రయత్నిస్తాము. ఈ మ్యాచ్ మాకు దాదాపు ప్రపంచ కప్ ఫైనల్ లాంటిది. జట్టులోని సీనియర్లు యువ ఆటగాళ్లకు చాలా మద్దతుగా ఉన్నారు. వారు నుంచి మాకు సలహాలు, సూచనలు అందుతున్నాయి. దీంతో డ్రెసింగ్ రూమ్ వాతావరణం చాలా బాగుంది. మేము మొదటి మ్యాచ్ గెలిచాం. దురదృష్టవశాత్తూ రెండో వన్డేలో ఓడిపోయాం. కాబట్టి ఇప్పుడు మాపై కాస్త ఒత్తిడి ఉంది. రాజ్‌కోట్ వన్డేలో డారిల్ మిచెల్ అవుట్ చేసేందుకు అన్ని విధాలంగా ప్రయాత్నించాము. కానీ ఒక క్యాచ్ డ్రాప్ కావడం వల్ల మ్యాచ్ పరిస్థితి మారిపోయింది. అతడు స్పిన్‌ను ఎదుర్కొనే తీరు, సింగిల్స్ తీస్తూ బౌలర్లపై ఒత్తిడి పెంచే విధానం నిజంగా అద్భుతం. మా బౌలింగ్ గురుంచి ఎలాంటి ఆందోళన లేదు. జట్టులో ప్రతీ ఒక్కరు పాజిటివ్ మైండ్‌తో ఉన్నారు. సిరీస్ డిసైడర్‌లో తప్పక గెలుస్తాము" అని సిరాజ్ ప్రీ మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పేర్కొన్నాడు. కాగా రెండో వన్డేలో 7 వికెట్ల తేడాతో భారత్ ఓటమి పాలైన సంగతి తెలిసిందే.



# ప్రేమలో 'రుక్మిణి వసంత్'.. అతను ఎవరో తెలుసా? ట్రెండింగ్‌లో ఫోటో

కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ ప్రేమలో ఉన్నట్లు సోషల్‌మీడియాలో వైరల్ అవుతుంది. ఈమేరకు పలు వెబ్‌సైట్లు కూడా నిజమేనంటూ పలు ఫోటోలను షేర్ చేస్తున్నాయి. అయితే, ఇందులో ఎంతమాత్రం నిజమనేది తెలియాలంటే ఈ బ్యూటీ వివరణ ఇస్తే తేలుతుంది. నెట్టింట ఇలాంటి వార్తలు సహజంగానే కనిపిస్తూ ఉంటాయి. అయితే, ఫైనల్‌గా వాటిలో కొన్ని నిజం అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే రుక్మిణి వసంత్ లవ్ ట్రాక్ గురించి ట్రెండ్ అవుతుంది. కాంతార సినిమాతో పాన్ ఇండియా రేంజ్‌కు రుక్మిణి చేరుకుంది. దీంతో యశ్ భారీ బడ్జెట్ మూవీ టాక్సిక్‌లో కూడా ఆమె భాగమైంది. ఆపై ఎన్టీఆర్– ప్రశాంత్ నీల్ మూవీతో పాటు పలు ప్రాజెక్టులు లైన్‌లో ఉన్నాయి. ఇలాంటి సమయంలో రుక్మిణి తన ప్రాణ స్నేహితుడు సిద్ధాంత్‌తో డేటింగ్ చేస్తోందని సోషల్‌మీడియాలో వైరల్ అవుతుంది. అతనొక పాపులర్ ఫోటోగ్రాఫర్ అని కూడా ప్రచారంలో ఉంది. వారిద్దరి ఫోటోలు ఇంటర్నెట్‌లో వైరల్ అవుతున్నాయి. కానీ, ఈ అంశం గురించి వారిలో ఎవరూ స్పందించలేదు. సోషల్ మీడియాలో ధృవీకరించని ఇలాంటి పుకార్లు వైరల్ అవుతూనే ఉంటాయి. చాలా సార్లు, అవి నిజమవుతున్నాయి. కొన్నిసార్లు, అవి అబద్ధాలుగా మిగిలిపోవచ్చు కూడా.. ప్రస్తుతానికి, కొనసాగుతున్న ఈ రూమర్ నిజమో కాదో స్పష్టత లేదు.

# ఓటీటీలో 'సుదీప్' యాక్షన్ సినిమా.. తెలుగులో స్ట్రీమింగ్



కన్నడ స్టార్ హీరో 'కిచ్చా' సుదీప్ హీరోగా నటించిన యాక్షన్ థ్రిల్లర్ ఫిల్మ్ 'మార్క్'. గతేడాదిలో క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న ఈ మూవీ విడుదలైంది. అయితే, తాజాగా ఓటీటీ విడులపై అధికారికంగా ప్రకటించారు. ఇందులో ముఖ్య పాత్రల్లో నటుడు నవీన్ చంద్ర, యోగిబాబు, గురు సోమసుందరం, విక్రాంత్ తదితరులు నటించారు. క్రిస్మస్ సమయంలో తెలుగు సినిమాలు భారీ సంఖ్యలు విడుదలయ్యాయి. దీంతో ఈ మూవీకి తెలుగులో థియేటర్స్ కొరత ఏర్పడింది. దర్శకుడు విజయ్ కార్తికేయ తెరకెక్కించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మెప్పించింది. మార్క్ సినిమా జనవరి 23న జియోహాట్‌స్టార్ లో విడుదల కానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. తెలుగుతో పాటు కన్నడ, తమిళ్, మలయాళం, హిందీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ మూవీలో సుదీప్ స్క్రీన్ ప్రెజెన్స్, స్టైల్, యాక్షన్ సీక్వెన్స్‌లలో తన నటన హైలైట్ అని రివ్యూలు వచ్చాయి. యాక్షన్ సన్నివేశాలు స్టైలిష్‌గా, ఎనర్జిటిక్‌గా ఉన్నాయన్నారు. కథ చాలా బలహీనంగా ఉండటం.. ఆపై ఊహించదగిన ట్విస్టులతో కాస్త నిరాశపరిచిందని విమర్శలు వచ్చాయి. యాక్షన్ సినిమాలు ఇష్టపడేవారిని మాత్రం మ్యాక్స్ ఆకట్టుకుంటాడని చెప్పొచ్చు.


# కామెడీ స్క్రిప్టులు రావడం లేదట.. నిరాశలో శివకార్తికేయన్

తెలుగు, తమిళంతోపాటు పాన్ ఇండియా స్థాయిలో మంచి గుర్తింపు పొందిన యాక్టర్లలో టాప్‌లో ఉంటాడు కోలీవుడ్ స్టార్ యాక్టర్ శివకార్తికేయన్. ఈ టాలెంటెడ్ యాక్టర్ ఇటీవలే పరాశక్తి సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు . సుధా కొంగర డైరెక్ట్ చేసిన ఈ మూవీ ఊహించని విధంగా ఫ్లాప్ టాక్ మూటగట్టుకుంది. సినిమాలో వినోదం మిస్సయిందని ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. శివకార్తికేయన్ ఓ విషయంలో చాలా నిరాశ చెందుతున్నట్టు చెప్పాడు. ఓ ఇంటర్వ్యూలో శివకార్తికేయన్ మాట్లాడుతూ.. ఒక్క డైరెక్టర్ కూడా కామెడీ స్క్రిప్టులతో తన దగ్గరకు రావడం లేదన్నాడు. ఈ రోజుల్లో నా దగ్గరకు కామెడీ స్క్రిప్టులు రావడం లేదు. ప్రతీ ఒక్కరూ నన్ను కామెడీ సినిమాలు ఎందుకు చేయడం లేదని అడుగుతున్నారు. కానీ ఒక్క డైరెక్టర్ కూడా సరైన కామెడీ స్క్రిప్ట్‌ను తన వద్దకు తీసుకురావడం లేదని అన్నాడు. దీనికి బడ్జెట్‌తోపాటు చాలా కారణాలు ఉంటాయి. కానీ నెక్ట్స్ సినిమా మాత్రం పక్కా ఎంటర్‌టైనర్‌గా వినోదాన్ని అందిస్తుందన్నాడు శివకార్తికేయన్. పరాశక్తి, అమరన్ నాలోని విభిన్న కోణాలను చూపించాయి. అయినప్పటికీ కామెడీ ఎంటర్‌టైనర్లను చేయడాన్ని మిస్ అవుతున్నా. దురదృష్టవశాత్తు ఎవరూ కూడా నాకు పూర్తిస్థాయి కామెడీ స్క్రిప్ట్‌ను వినిపించలేదని చెప్పుకొచ్చాడు శివకార్తికేయన్. ఓ వైపు కామెడీ కథలు రావడం లేదని చెబుతూనే.. మరోవైపు తాను అభిమానులకు కావాల్సిన వినోదాన్ని అందించేందుకు రెడీగా ఉన్నానని చెప్పకనే చెబుతున్నాడు. ఇప్పుడీ కామెంట్స్ అభిమానులు, మూవీ లవర్స్‌ను ఖుషీ చేస్తున్నాయి.



# ఓటీటీలోకి ధనుష్ 'తేరే ఇష్క్ మే'.. స్ట్రీమింగ్ ఎక్కడంటే?

కోలీవుడ్ స్టార్ ధనుష్, బాలీవుడ్ బ్యూటీ కృతి సనన్ జంటగా నటించిన మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా 'తేరే ఇష్క్ మే' ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్‌కు సిద్ధమైంది. గత ఏడాది నవంబర్ 28న థియేటర్లలో విడుదలైన ఈ హిందీ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లను సాధించింది. అయితే ఇప్పుడు ఓటీటీ ప్రియులను అలరించేందుకు వచ్చేస్తోంది. ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ ఈ సినిమా డిజిటల్ హక్కులను భారీ ధరకు సొంతం చేసుకుంది. ఈ చిత్రం ఈ నెల 23 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో హిందీతో పాటు తమిళం, తెలుగు భాషల్లో అందుబాటులోకి రాబోతుంది. గతంలో ధనుష్‌తో 'రాంఝనా', 'అత్రంగి రే' వంటి సూపర్ హిట్ చిత్రాలను తెరకెక్కించిన స్టార్ డైరెక్టర్ ఆనంద్ ఎల్. రాయ్ ఈ సినిమాకు దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో ధనుష్ ఎయిర్‌ఫోర్స్ అధికారిగా నటించగా, ఒక సైకాలజీ స్టూడెంట్‌గా కృతి సనన్ మెప్పించారు. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ ఈ చిత్రానికి అందించిన అద్భుతమైన సంగీతం మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. సుమారు 95 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద 150 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి ధనుష్ క్రేజ్‌ను మరోసారి చాటిచెప్పింది.




# వెటకారంతో కూడిన బెస్ట్ ఫ్రెండ్ సునీల్: రవితేజ



సునీల్ కామెడీ అంటే నాకు చాలా ఇష్టం. కానీ ఈ మధ్య కామెడీ వదిలే వేరే జోనర్‌లో వెళ్లాడు. మళ్లీ భర్త మహాశయులు సినిమాతో కామెడీ వైపు వచ్చాడు. సినిమా చూసినవాళ్లు అంతా సునీల్ కామెడీ గురించి మాట్లాడుతున్నారు. దుబాయ్ శ్రీను తర్వాత బాగా ఎంజాయ్ చేసిన సినిమా ఇది. అప్పుడప్పుడైనా సునీల్ కామెడీ సినిమాలు చేయాలని కోరుకుంటున్నా' అని అన్నారు మాస్ మహారాజా రవితేజ. ఆయన హీరోగా నటించిన తాజా చిత్రం భర్త మహాశయులకు విజ్ఞప్తి. ఈ నెల 13న విడుదలైన ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి టాక్ లభించింది. శనివారం హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ హోటల్‌లో సినిమా సక్సెస్ మీట్‌ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సునీల్‌తో తనకున్న అనుబంధాన్ని రవితేజ పంచుకున్నాడు. 'సునీల్, నేను మంచి స్నేహితులం. ఓ రకంగా చెప్పాలంటే.. వెతకారంతో కూడిన బెస్ట్ ఫ్రెండ్ నాకు. మా అమ్మ, వాళ్ల అమ్మ మంచి స్నేహితులు. వాళ్ల నుంచే మాకు వెతకారం వచ్చింది(నవ్వుతూ..) ' అన్నారు. ఇక సునీల్ కూడా రవితేజ గురించి మాట్లాడుతూ.. 'షూటింగ్ లేకున్నా సరే నేను కలిసే ఏకైక హీరో రవితేజ. చాలా మంచి వ్యక్తి. ఆయన ఎనర్జీ నెక్ట్ లెవల్' అన్నారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Villae, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI Registration No. APTEL/26/A0119,